అద్దాల మేడలో ఉన్నవాడు
అబద్ధం చెప్పినా నిజమే అనుకుంటారు.
కానీ... పూరి గుడిసెలో ఉన్నవాడు
నిజం చెప్పినా అబద్ధం అంటారు
ఈ జనం.
ఈ సమాజం మనిషిని నమ్మదు,
వారి వెనుక ఉన్న ఆస్తినే నమ్ముతుంది


నిజాలు నిర్భయంగా చెప్పే

# చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155



తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 05 సోమవారం, జనవరి 05, 2026 , పేజీలు - 12 వెల : 2/-


### సుప్రీంలో వాదనలు ముంబైలో న్యాయవాదితో

# సీఎం రేవంత్ భేటీ



**హైదరాబాద్ జనవరి 4:** తెలంగాణ ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ నిర్మిస్తున్న పోలవరం, నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తోంది. ఈ క్రమంలో (జనవరి 5, 2026న) సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. దీనికి ముందుగా, తెలంగాణ సీఎం ఏ. రేవంత్ రెడ్డి, నీటిపారు దల మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ముంబైలో సుప్రీంకోర్టు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తెలంగాణ తరపున బలమైన వాదనలు వినిపించేందుకు చర్చలు జరిగాయి. దీనికి సంబంధించి కాంగ్రెస్ ఫర్ తెలంగాణ సోషల్ మీడియా మాధ్యమం :ఎక్స్: పోస్ట్‌లో ఈ వివరాలు పంచుకున్నారు. తెలంగాణ పిటిషన్‌లో ప్రధాన ఆరోపణలు:సెంట్రల్ వాటర్ కమిషన్ (జఔజ) అనుమతులు లేకుండా సన్నాహాలు, గోదావరి ట్రిబ్యునల్ అవార్డు, ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ ఉల్లంఘనలు, తెలంగాణలో ముంపు ప్రమాదం. ఈ ప్రాజెక్టు పోలవరం డ్యామ్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి నల్లమల్ల సాగర్‌కు తరలించేలా రూపొందించారని



తెలంగాణ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ ప్రాజెక్టులు తెలంగాణకు హానికర మని, న్యాయస్థానంలో తగిన ఆధారాలతో పోరాడుతామని తెలంగాణ ప్రభుత్వం స్పష్టం చేసింది.

### రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై

# మంత్రి క్లారిటీ



**ఖమ్మం జిల్లా, జనవరి4:** ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దతండాలో రూ. 14 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వ్యాఖ్యానించారు. (ఆదివారం) ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ టెంపుల్ సిటీ చిన్నతండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. పేదవారికి భద్రత కల్పించాలని అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని భోజనం పెట్టిందని ఆరోపణలు చేశారు. తమ ఇందిరమ్మ ప్రభుత్వంలో మెస్ చార్జీలతో పాటు కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షమం రెండు కళ్లలా చేసుకుంటూ పోతున్నామని చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా బొమ్మలు చూపించమని చెప్పుకొచ్చారు. ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

# 'ఒలింపిక్స్-2036' క్రీడల


## నిర్వహణకు సన్నద్ధమవుతున్నాం :



**న్యూ ఢిల్లీ :**ఒలింపిక్స్-2036 క్రీడల నిర్వహణకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందని చెప్పారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారుగత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని ప్రధాని గుర్తుచేశారు. అండర్-17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ లాంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారుభారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ క్రీడతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరితో సాధ్యం కాదనే విషయాన్ని ఈ వాలీబాల్ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామని చెప్పారు.కాగా జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యి మందికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు చెబుతున్నారు.

### దట్టమైన పొగమంచు

### ఓరుగల్లును కమ్మేసింది



**వరంగల్ :** ఎటు చూసినా మంచు దుప్పటి కప్పేయ డంతో ఊటీలో ఉన్నామా..! ఓరుగల్లులో ఉన్నామా. అనే సందేహం కలిగేలా మంచు పొరలు జనాన్ని ఆహ్లాద పరుస్తున్నాయి. వాహ నదారులకు మాత్రం వెన్నులో వణుకు పుట్టిసు_న్నాయి. జాతీయ రహదారులు మొత్తం మంచు దుప్పటి కప్పేయడంతో వాహనదా రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారక సైతం హెడ్ లైట్స్ వేసుకొని వెళ్తున్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తెల్లవారుజాము నుండే పొగ మంచు కమ్మేసింది. జాతీయ రహదారులతో సహా ప్రధాన రహదారులు మొత్తం పొగమంచు కమ్మేయడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు వాహనదారులు వారి వాహనాలు రోడ్డు పక్కన నిలుపుకుని పార్కింగ్ లైట్స్ వేసుకుని వేచి చూస్తుంటే, మరికొంతమంది లైట్స్ వేసుకుని ముందుకు సాగుతున్నారు.

# మళ్లీ తెలంగాణ సెంటిమెంట్

## రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు



**హైదరాబాద్, జనవరి 04:** ఆంధ్రప్రదేశ్ నీళ్ల దోపిడి చేస్తుందంటూ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తూర్పు జగ్గారెడ్డి మాట్లాడుతూ నీళ్ల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాతే తెలంగాణకు నీళ్లు వచ్చినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారంటూ వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం వల్లే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారని ప్రచారం చేశారని బీఆర్ఎస్ అగ్రనేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పాలనలో అసలు ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. కృష్ణా జలాలపై సీఎం రేవంత్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ హయాంలో నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు నిర్మాణం జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఇక సింగూరు, మంజీరా డ్యామ్‌లు సైతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని వివరించారు. హైదరాబాద్ మహానగర ప్రజలకు సింగూరు, మంజీరా డ్యామ్‌ల ద్వారా తాగునీరు అందుతుందని జగ్గారెడ్డి తెలిపారు. సింగూరు, మంజీరా డ్యామ్ నీళ్లు తాగలేదని చెప్పగలరా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. 2014లో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులు పూర్తి చేయాలని.. నాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కోరితే వారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. కృష్ణానదిపై పెండింగ్ ప్రాజెక్టులు నిర్మించాలని ఈ పదేళ్లలో మీకు గుర్తు రాలేదా? అంటూ బీఆర్ఎస్ అగ్రనేతల్లో ఒకరైన హరీశ్ రావును టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి బల్ల గుద్ది మరి ప్రశ్నించారు.

# కాంగ్రెస్ నేతలను ఎన్నిసార్లు

## ఉరితీయాలో తెలవదు



**హైదరాబాద్, జనవరి 4:** కాంగ్రెస్ నేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన కామెంట్స్ చేశారు. శనివారం నాడు తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. కాంగ్రెస్ నేతలను ఎన్నిసార్లు ఉరితీయాలో తెలియదన్నారు. ఉరిశిక్షల గురించి మాట్లాడుతున్న రేవంత్‌ను, రాహుల్ గాంధీని ముందుగా ఉరి తీయాలంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అశోక్ నగర్ అడ్డా మీద 2లక్షల ఉద్యోగాలిస్తామని మాట తప్పినందుకు రాహుల్ గాంధీని ఉరితీయాలని వ్యాఖ్యానించారు. రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి మాట తప్పినందుకు రాహుల్ గాంధీని ఉరితీయాలన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ అని చెప్పి మాట తప్పినందుకు రాహుల్ గాంధీని, రేవంత్ రెడ్డిని కామారెడ్డిలో ఉరితీయాలన్నారు. సర్వభ్రష్ట ప్రభుత్వానికి అధినేత రేవంత్ ముఖ్యమంత్రి అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డికి ఒక్క భాషే వచ్చని.. తమకు మూడు నాలుగు భాషల్లో తిట్టుడు వచ్చంటూ వార్నింగ్ ఇచ్చారు కేటీఆర్.సీఎం రేవంత్ రెడ్డికి కి మధ్య తేడా తెలియదని ఎద్దేవా చేవారు. బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు తేడా తెలవదని విమర్శించారాయన. రేవంత్ రెడ్డి ఒక అజ్ఞాని అని.. ఆయనను ఉష్ట్రపక్ష అని అభివర్ణించారు. నదీ జలాల్లో తెలంగాణకు కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందని కేటీఆర్ ఆరోపించారు. 65 ఏళ్ల కాంగ్రెస్, 17ఏళ్ల రేవంత్ పాత బాస్ చంద్రబాబు నాయకత్వంలో రేవంత్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారని అన్నారు. తెలంగాణకు జరిగిన ద్రోహానికి కాంగ్రెస్ ప్రధాన కారణంగా పేర్కొన్నారు కేటీఆర్.

# అసెంబ్లీ సాక్షిగా అన్నీ అబద్ధాలే



**హైదరాబాద్, జనవరి 4:** సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా అన్నీ అబద్ధాలే చెబుతున్నారని ఆరోపించారు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు. కృష్ణా జలాల అంశంపై ఆదివారం నాడు తెలంగాణ భవన్‌లో పీపీటీ ఇచ్చారాయన. ఈ సందర్భంగా మాట్లాడిన హరీష్ రావు.. కాంగ్రెస్ చేసిన ద్రోహాలను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా అన్నీ అబద్ధాలే చెబుతున్నారన్నారు. ఉత్తమ్ కట్టుకథలు, రేవంత్ పిట్ట కథలు చెప్పారంటూ విమర్శించారు. రాజకీయాల కోసం తాము పీపీటీ ఇవ్వడం లేదన్నారు. ఫజల్ అలీ కమిషన్ చెప్పినా వినకుండా ఆంధ్రాలో కలిపి.. తెలంగాణకు ద్రోహం చేశారంటూ కాంగ్రెస్ నాయకుల తీరును తులనాడారు హరీష్ రావు. పాలమూరు వలసలకు కారణమే కాంగ్రెస్ పార్టీ అని హరీష్ విమర్శించారు. నల్లగొండ జిల్లాకు మరణశాసనం రాసింది కూడా కాంగ్రెస్సే అని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనూ కాంగ్రెస్ అన్యాయం చేసిందన్నారు. 11వ షెడ్యూల్‌లో పాలమూరు-రంగారెడ్డి పెట్టలేదని చెప్పారాయన. రూ. 200 కోట్లు ఖర్చు చేస్తే కాళేశ్వరం కింద 5లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని హరీష్ రావు వివరించారు. సొంత ప్రాంతానికే రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీలో తాము పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే.. వాళ్ల బండారం బయటపడుతుందనే తమకు అవకాశం ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అయినా తాము ఊరుకునేది లేదని, కృష్ణా జలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని చెప్పారు. అసలు కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎంతనో కూడా అవగాహన లేని వీళ్ల తెలంగాణ నీటి హక్కులను కాపాడుతరా..? అని ఎద్దేవా చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి అబద్ధాలను సాక్ష్యలతో సహా ఎండగట్టారు. ఎస్ఎల్‌బీసీపై ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఉద్దెర మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు.

## హరీష్ రావుపై మరోసారి

# రెచ్చిపోయిన కవిత



**సూర్యాపేట, జనవరి 4:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత మరోసారి హరీష్ రావుపై హాట్ కామెంట్స్ చేశారు. వ్యక్తిగతంగా హరీష్ రావును ఒక్క మాట అంటే సభని బైకాట్ చేస్తారా అంటూ ప్రశ్నించారు. ఆ అంశంపై వాకౌట్ చేస్తే.. తరువాత సభకు రావొచ్చు కదా? అని అన్నా రు. ఆదివారం నాడు సూర్యాపేటలో మీడియాతో మాట్లాడిన కవిత.. అసెంబ్లీ జరిగిన తీరుపైనా.. హరీష్ రావుపైనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీలో బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా? అని ప్రశ్నించారామె. సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీష్ రావుదేనా? అని ప్రశ్నించారు కవిత. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు ఒక గుంపును తయారు చేస్తున్నారని అన్నారు. అసెంబ్లీ బయట సభలు పెట్టడం కంటే.. చట్ట సభల్లో మాట్లాడటం మంచిదని.. ఈ అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదని కవిత అభిప్రాయపడ్డారు. గుంటనక్క హరీష్ రావు వ్యవహారం.. తోక కుక్కను ఊపినట్లుగా ఉందంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు కవిత. కృష్ణా పంపకాలల్లో హక్కులు తగ్గించి హరీష్ సంతకం ఎందుకు పెట్టాడో చెప్పి.. పీపీటీ చేయాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్ రావు ధన దాహం కోసమే జూరాలా నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని ఆరోపించారు. హరీష్ రావు నిర్ణయాలతోనే సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. ఇదే సమయంలో అసెంబ్లీలో ప్రభుత్వ తీరుపైనా కవిత మండిపడ్డారు. అసెంబ్లీలో కేసీఆర్ తప్పులు చేశాడనే తప్ప.. కృష్ణా నది నీటి వాటాపై చర్చే పెట్టడం లేదన్నారు. ఆల్మట్టి ఎత్తు పెంచుకుంటే ఉత్తరం రాసి వదిలేశారని విమర్శించారామె. కృష్ణా నీటిపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదని ప్రశ్నించారు. తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్నాటకతో పేచీ ఉంటే.. రెండు రాష్ట్రాల్లోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉన్నా ఎందుకు పరిష్కరించడం లేదన్నారు.

# జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు 2026 లో




చర్చ :-బ్యూరో కరీంనగర్ :4 వ రోజు కార్యక్రమం లో భాగం గా జిల్లా రవాణాశాఖ కరీం నగర్,ఆవరణలో,ఆధ్వర్యం లో 200 మంది డ్రైవర్ల కు సి.పి.ఆర్ శిక్షణ తో పాటు ఉచిత కంటి పరీక్షల తో పాటు జనరల్ చెకప్ పరీక్షల శిబిరాన్ని నిర్వహించడం జరిగింది.నేడు సమాజం లో డ్రైవర్ల తో పాటు అనేకమంది ప్రజలు అకస్మాత్తు గా గుండె ఆగిపోయి మరణిస్తున్న నేపథ్యం లో సి.పి.ఆర్ ద్వార వారి ప్రాణాల ను కాపాడవచ్చని ,ఆ ప్రక్రియ కు సంబంధించిన విధి విధానాల ను తిమ్మాపూర్ పి.హెచ్.సి డాక్టర్ ప్రణవ్ సోదాహరణం గా డ్రైవర్ల కు వివరించారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి కరీం నగర్ రవాణాశాఖ డిప్యూటి ట్రాన్స్ పోర్ట్ కమిషనర్పి.పురుషోత్తం మాట్లాడుతూ ఆరోగ్య వంతమైన , ఎలాంటి దృష్టి లోపం లేని డ్రైవర్ల తోనే భద్రత తో కూడిన రహదారి ప్రయాణం సాధ్యమౌతుందని చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ గారి ఆదేశాల మేరకు డాక్టర్ పుల్లారావు ,డాక్టర్ ఉపేందర్, యమ్.యల్.హెచ్. పి కుమార్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ సురేష్ లతో పాటు ఏ.యన్.యమ్ లు,ఆయాల తోడ్పాటు తో ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం లో డి.టి.ఓ శ్రీకాంత్ చక్ర వర్తి, యమ్.వి.ఐ. లు రవి కుమార్, నాగలక్ష్మి, కవిత,ఏ.యమ్. వి.ఐ. లు స్రవంతి, హరిత సురేష్ , రవాణాశాఖ సిబ్బంది,ఆర్.అండ్. డి.ఇ కిరణ్ , రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆర్డి నేటర్ డాక్టర్ నీలం సంపత్ పాల్గొన్నారు.

# సుంకే ప్రెస్ మీట్ మేడిపల్లి సత్యం ఎప్పుడు రాజకీయాల నుండి తప్పుకుంటావు




చర్చ:- బ్యూరో కరీంనగర్ :బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి ఇదిగో...కొండగట్టుకు పవన్ కళ్యాణ్ నిధుల మంజూరు ను స్వాగతిస్తున్నాం చొప్పదండి ఎమ్మెల్యే సత్యం పై ఫైర్ ఐన సుంకే పేరుకే సత్యం కానీ పలికేది మాత్రం అసత్యం నీ సవాలును స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గా రాజీనామా చేసి కొండగట్టు వై జంక్షన్ వద్ద చర్చకు రాగలవు. డేటు సమయం చెప్పు.. మా నాయకులతో కలసి వస్తా.

నేడు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఒక హోటల్ లో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

కొండగట్టు ఆంజనేయ స్వామి దేవాలయానికి ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేయడం శుభ పరిణామమని అన్నారు.పవన్ కళ్యాణ్ కుటుంబానికి ఆంజనేయ స్వామి..కుటుంబ దైవమని, అటువంటి పవిత్ర దేవాలయానికి నిధులు మంజూరు చేయడం భక్తులందరికీ ఆనందాన్ని కలిగించే అంశమని పేర్కొన్నారు. ఈ నిధుల మంజూరుతో తెలంగాణ ప్రభుత్వంలో కూడా చలనం వచ్చిందని వ్యాఖ్యానించారు.కొండగట్టు అభివృద్ధి విషయంలో అబద్ధాలతో ప్రజలను మభ్యపెడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొండగట్టు దేవాలయానికి ఒక్క రూపాయి నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని చేసిన వ్యాఖ్యకు మేడిపల్లి సత్యం కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు.శాసనమండలి సాక్షిగా గత ప్రభుత్వం 100 కోట్లు నిధులు కేటాయించిందని మంత్రి కొండా సురేఖ చెప్పింది. మీ ప్రభుత్వ మంత్రి చెప్పింది నిజమా... అబద్ధమా...దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి ప్రజల ముందుకు రావాలని సవాలు విసిరారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని తన ఖాతాలో వేసుకుంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అనవసరమైన,అర్థంలేని మాటలు మానేసి ప్రజల అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు సూచించారు.బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా తను ఉన్న సమయంలో ఎంత అభివృద్ధి చేశారో ఎన్నో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి.. కొండగట్టుకు చేసిన అభివృద్ధిని.. గణాంకాలతో పాటు అభివృద్ధి చేసిన చిత్రపటాలతో సహా మీడియా ద్వారా ప్రజలకు వివరించారు. 1.25 కోట్ల రూపాయలు వెచ్చించి కొత్త కోనేరు నిర్మాణం. రెండున్నర కోట్ల రూపాయలతో మెట్ల దారి సుందరీకరణ. యాభై లక్షల రూపాయలతో రామస్తుపనిర్మానం.. రెండున్నర కోట్ల రూపాయలతో ..దీక్ష విరమణ మండపం..50 లక్షల రూపాయలతో కళ్యాణ కట్ట ముందు సిసి ఫ్లోరింగ్..30 లక్షల తో గుడి ముందు భాగంలో చదును..కొత్తగా ఈవో కార్యాలయ నిర్మాణం..రూ.2.55 కోట్లు.దేవాలయం పక్కన భక్తులకు షెడ్డు నిర్మాణం..50 లక్షల రూపాయలు..శాశ్వత మంచినీటి పరిష్కారం కై ఎస్ వి సి పరిధిలోని రామప్ప నుండి ప్రత్యేక పైప్ లైన్ గుట్ట కింద సంపు నుండి పైకి పైప్ లైన్ మరియు రెండు ఓవర్ హెడ్ ట్యాంకులు..రూ.7 కోట్ల రూపాయలు గుట్ట కింద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం..రూ. కోటి..బేతాళ ఆలయం వద్ద ఫ్లోరింగ్ రూ..20 లక్షలు..రూపాయలు. 15 లక్షలతో భక్తుల క్యూ లైన్...వరద కాలువ నుండి సంతలోళ్లలో దిగి పంపు హౌస్ ఏర్పాటు మరియు నీటి పంపింగ్..రూ.13.50 కోట్ల ఇలావందల కోట్ల రూపాయలు వెచ్చించి కొండగట్టు అభివృద్ధిచేశామని .. ఇవన్నీ కళ్ళకు కనపడటం లేదా అంటూ మండిపడ్డారు. మీ నాయకులతో కలసి వెళ్ళి చూడు అని హితవు పలికారు. మా ప్రభుత్వ హయాంలోనే 680 ఎకరాల వందల కోట్ల విలువైన భూమిని కొండగట్టు దేవాలయానికి కేటాయించిన విషయం గుర్తు చేశారు. ఒక ఎమ్మెల్యే గా మాట్లడటం లేదని ఒక రౌడీ లాగా ప్రవర్తిస్తున్నావనిమండి పడ్డారు. అదేవిధంగా ఇటవల అటవీ శాఖ అధికారులు దేవాలయానికి సంబంధించిన భూమి మాది అని గుర్తింపు లు వేసి వెళ్ళారని ఆలయానికి సంబంధించి ఒక ఇంచు భూమి కూడా ఎవరు లాక్కోవడానికి ప్రయత్నించిన ఊరుకునేది లేదని ..ఎంత దూరం ఐనా వెళ్తామని.. భక్తులతో కలసి అడ్డుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో పాటు...గంట్ల వెంకటరెడ్డి ,సాగి మహిపాల్ రావు, ఆకుల మధుసూదన్, చీకట్ల రాజశేఖర్, పూడూరు మల్లేశం, విజయేందర్ రెడ్డి, ఉప్పల గంగన్న, నాగ శేఖర్, ఫైండ్ల శ్రీనివాస్, రామిడి సురేందర్, మామిడి తిరుపతి, తోట మురళి, శనిగరపు అనిల్, జగన్, గుడిసె తిరుపతి,

చిరుత అంజయ్య, మిల్కుల తిరుపతి, మహేందర్, జనగం శ్రీనివాస్, తిరుపతిరెడ్డి ప్రవీణ్,

తదితరులు పాల్గొన్నారు.

# జాగృతిలోకి గంగాధర మండల బిజెపి నాయకుడి చేరిక



చర్చ:- కరీంనగర్ :ఈరోజు కరీంనగర్ లో జాగృతి జిల్లా కార్యలయంలో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో గంగాధర మండల ఇంచార్జ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల రమేష్ ఆధ్వర్యంలో గంగాధర మండలానికి చెందిన బిజెపి యువమోర్చ నాయకులు అలిశెట్టి అజయ్, గాజుల శివకృష్ణ కవితక్క నాయకత్వం పట్ల విశ్వాసంతో జాగృతి చేరడం జరిగింది.

చేరిన వారికి జాగృతి జిల్లా అధ్యక్షలు గుంజపడుగు హరిప్రసాద్ కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ కవితక్క రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న కృషిని చూసిన తరువాత కవితక్క నాయకత్వం పట్ల నమ్మకంతో యువకులు పెద్దఎత్తున జాగృతిలోకి చేరుతున్నారని వారు అన్నారు. కవితక్క ఈ రాష్ట్రంలో ఏ సమస్యను లేవనెత్తిన దానికి ప్రజలనుండి సంపూర్ణ మద్దతు వస్తుందని కవితక్క ప్రస్తావన చేసిన అంశాల మీదనే ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీలో చర్చ జరుగుతుందని ఈ రాష్ట్రంలో జాగృతి ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ రాష్ట్రంలో ప్రతిపక్షం మరియు పలకపక్షం ఒకటైన సంగతి తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. కృష్ణ జలాల మీద అసెంబ్లీలో జరుగుతున్న చర్చలలో ప్రధాన ప్రతిపక్షం పాలుపంచు కోకాపోవడంతో ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కమీషన్స్ కోసమే అరాట పడుతున్నట్లు ప్రజలు మాట్లాడు కుంటున్నారని. కానీ కవితక్క జనం బాటలో భాగంగా గత రెండు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాకు రెండు రోజుల చొప్పున తిరుగుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ విభాగం జిల్లా అధ్యక్షరాలు అక్కం శివరాణి, ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షడు కుతాడి శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బసవేణి రాజేందర్, యువజన నాయకుడు హుస్నాబాద్ రాజ్ కుమార్, బండ రమేష్, గుంజపడుగు పవన్ కుమార్, జంగా అపర్ణ సాగర్, పోతన రూప తదితరులు పాల్గొన్నారు

# అందులకు అక్షర ప్రదాతకు ఘన నివాళి



చర్చ :- కరీంనగర్ :లూయిస్ బ్రెయిలీ ఆశయాలకు అండగా ఉంటాం ఉ ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డిలిలి వికలాంగుల కాలనీలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ 217వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, టీఎన్జీవోల జిల్లా అధ్యక్షలు దారం శ్రీనివాస్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అందులకు అక్షర ప్రదాత, అందుల ఆరాధ్య దైవం లూయిస్ బ్రెయిలీ బ్రెయిలీ లిపి ద్వారా వేలాది మందికి విద్య, ఉపాధి అవకాశాలు కల్పించి, అనేక మంది అందుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడని కొనియాడారు.లూయిస్ బ్రెయిలీ జీవితం మనకు ఇచ్చిన సందేశం వికలాంగత అడ్డంకి కాదు ఉ నిర్లక్ష్యమే అడ్డంకి అని పేర్కొంటూ, ఆయన ఆశయాలను కొనసాగించే విధంగా ఉద్యోగ సంఘాలు ఎల్లప్పుడూ ముందుండి కృషి చేస్తాయని స్పష్టం చేశారు. అంద ఉద్యోగులకు ట్రాన్స్ఫర్లలో మినహాయింపులు ఇచ్చిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అలాగే పదోన్నతులు, డిపార్ట్మెంటల్ టెస్టుల్లో మినహాయింపులు కల్పించే దిశగా నిరంతరం పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఎన్జీవో సంఘం అంద ఉద్యోగులకు రెండు కనుల్లా నిలిచి, ఏ అవసరం వచ్చినా తోడుఉనీడగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ సమాఖ్య సలహాదారు శ్రీ కె. నర్సయ్య గారి మార్గదర్శకత్వంలో, విజువల్లి చాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గురు ప్రసాద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ అర్విందర్ సింగ్, సర్వే ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, నేషనల్ బ్లైండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్ సురేష్ తదితరులు పాల్గొని లూయిస్ బ్రెయిలీ ఆశయాలను కొనసాగించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.

# మహిళ ప్రాణాలు కాపాడిన108 సిబ్బంది



చర్చ, సత్తుపల్లి: సత్తుపల్లి బస్టాండ్ లో మూర్ఛ తో ( ఫిట్స్) అపస్మారక స్థితిలో ఉన్న మహిళ ప్రాణాలు కాపాడిన సత్తుపల్లి 108 సిబ్బంది.శనివారం తిరువూరు నుంచి రాజమండ్రి కి ప్రయాణమైన మందపల్లి. సౌమ్య సత్తుపల్లి బస్టాండ్ చేరుకునే సమయానికి మూర్ఛ వచ్చి బస్టాండ్లో పడిపోయింది. గమనించిన ప్రయాణకులు సత్తుపల్లి 108 సిబ్బందికి సమాచారం అందించి గా. సమాచారం అందుకున్న సత్తుపల్లి 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్లమందల. కృష్ణ పైలట్ రాధాకృష్ణ హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని అంబులెన్స్ లో మెరుగైన వైద్యం అందిస్తూ సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రిలో తరలించారు. సకాలంలో స్పందించిన సత్తుపల్లి 108 సిబ్బందిని బస్టాండ్ సెక్యూరిటీ సిబ్బంది,ప్రయాణికులు, ఖమ్మం జిల్లా 108 సర్వీస్ జిల్లా మేనేజర్ అవులూరి. దుర్గాప్రసాద్ ,3 జిల్లాలను నిరంతరం పర్యవేక్షణ చేస్తున్న ప్రోగ్రాం మేనేజర్ షేక్. నజీరుద్దీన్ అభినందించారు...

## పదవి లేకున్నా ప్రజాసేవే లక్ష్యం బస్టాండ్ల అభివృద్ధికి ముందుకొచ్చిన ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ పటేల్




చర్చ :-బ్యూరో కరీంనగర్ :ప్రజల విజ్ఞప్తి మేరకు ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ తన స్వంత ఖర్చులతో పలు కాలనీల బస్టాండ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. తన మాతృమూర్తి (అమ్మమ్మ) స్వర్గీయ బిళ్ళకంటి ఆండాలు గారి జ్ఞాపకార్థం, ప్రయాణికుల సౌకర్యార్థం 15 బస్సు టైమింగ్ బోర్డులు, 15 సిమెంట్ కుర్చీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు మందమూళ్ళ పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా రామ్ రెడ్డి నగర్, కామాక్షపురం, సత్య నగర్, శ్రీనగర్ కాలనీ మరియు సాయి కృష్ణ నగర్ కాలనీల్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా అరుణ్ పటేల్ మాట్లాడుతూ, పదవి ఉన్నా లేకపోయినా సామాన్య పౌరుడిగా ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. తన స్వంత డబ్బుతో ఏర్పాటు చేసిన ఈ సౌకర్యాలు ప్రయాణికులకు ఉపయోగపడటం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో ప్రజాసేవలో ముందుకు సాగేందుకు ఈ కార్యక్రమం తనకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు కాంగ్రెస్ కుటుంబ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వైరా మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



చర్చ:వైరా :వైరా మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శంకుస్థాపనలు. 15 కోట్ల రూపాయల తో అంతర్గత రోడ్లు,లింక్ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపనలు. నవతెలంగాణ. వైరా . రాష్ట్ర ప్రభుత్వం వైరా మున్సిపాలిటీకి 15 కోట్ల రూపాయల ను మంజూరు చేసింది.ఈ నిధులతో లింక్ రోడ్లు, మున్సిపాలిటీ 20 వార్డులలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణానికి ఆదివారం వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ శంకుస్థాపనలు చేసారు. ఉదయం నుండి ఆదివారం రాత్రి వరకు శంకుస్థాపనలు చేసారు. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు మంజూరు కావటం ఇదే ప్రథమం . వాటిని 20 వార్డులలో ప్రాధాన్యతా క్రమంలో శాశ్వత నిర్మాణాలకు, లింక్ రోడ్లు,అంతర్గత సి సి రోడ్ల నిర్మాణానికి వెచ్చిస్తున్నారు . కార్యక్రమం లో వైరా ఏ ఎం సి చైర్మన్ బోళ్ళ గంగారావు,రాష్ట్ర మార్కఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, వైరా మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు. కట్లా రంగారావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి,వైరా నియోజక కాంగ్రెస్ నాయకులు ఫణితి సైదులు,ఫణితి శ్రీను పంచాయతీ రాజ్ డి ఈ కె వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ నంబూరి కనక దుర్గ, మాజీ కౌన్సిలర్ బత్తుల గీత ,మిట్టపల్లి నాగి,నారపనేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి, దార్న శేఖర్, తదితరులు పాల్గొన్నారు

# బొమ్మకల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన.. పెద్ద ఎత్తున తరలివచ్చిన డివిజన్ ప్రజలు



చర్చ :- కరీంనగర్ :భారతీయ జనతా యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో హంస హస్పిటల్స్ , గుడ్ లైఫ్ హస్పిటల్స్ కరీంనగర్ వారి సహకారంతో ఆదివారం రోజున బొమ్మ కల్ లోని కృష్ణానగర్ జెండా గడ్డ వద్ద చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఇట్టి వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున స్థానిక డివిజన్ ప్రజలు తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ముఖ్యంగా వైద్య శిబిరంలో కంటి, దంత,రక్తపరీక్షలు, బీపీ,షుగర్ పరీక్షలను ఉచితంగా చేపట్టి, అవసరమైన మందులను అందించారు. . ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్,

ఈస్ట్ జోన్ అధ్యక్షులు అవుదుర్తి శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎలగందుల నందకుమార్ రైల్వే బోర్డు సభ్యులు పాశం తిరుపతి, మాసం గణేశ్గాలిపల్లి నారాయణ పెద్ది లక్ష్మణ్, శ్రీరాముల శ్రీకాంత్,అరుణ్ శివాలయం, చింతల సతీష్,గంగారపు వంశీ తోడేంగల హరీష్, కాంపెల్లి నందు, గెల్లు అనిల్, జగజీవన్, శివాజీ మరియు 34 వ ,6వ డివిజన్ నాయకులు ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్



చర్చ:- కోహెడ :-కోహెడ మండలం, వెంకటేశ్వర్లపల్లి గ్రామంఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థి గా గెలుపొందిన పందుగ శ్రీకాంత్ ఈరోజు మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ



కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారుఅదేవిదంగా గెలిసినవార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నుండి గౌరబోయిన కొమురవెల్లి, గుజ్జ సంపత్ రెడ్డి, దానబోయిన రాజు, పర్శరాములు, వెంకటయ్య లు సర్పంచ్ వార్డు సభ్యులను అభినంధించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు శ్రీ వొడితల సతీష్ కుమార్ గారు.ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా రావాల్సిన నిధులను రాబట్టుకోవ డంతోపాటు గ్రామస్తుల సమస్యల పరిష్కారం పై దృష్టి పెట్టాలని సూచించారు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు అభ్యర్థులను బెదిరింపులకు గురిచేసి కాంగ్రెస్ పార్టీ లోకి చేర్చుకుంటున్నారని ఆరోపించారుకాంగ్రెస్ పార్టీ నాయకుల బెదిరింపులకు భయపడొద్దని, బీఆర్ఎస్ పార్టీ తో పాటు పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారుఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ, గ్రామ స్థాయి నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్ ను కలిసిన జిఎల్ఎస్ జేఏసీ చైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్



చర్చ, వైరా :గిరిజన లంబాడి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటి(జిఎల్ఎస్ – జేఏసీ) ఆధ్వర్యంలో 12-01-2026 నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం లోని కొత్తగూడెం క్లబ్ వేదికగా నూతనంగా ఎన్నికైన గిరిజన లంబాడి సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లకు సన్మాన మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ ను ఆహ్వానించిన ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, జిఎల్ఎస్ జేఏసీ చైర్మన్ మరియు బృందం.ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జిఎల్ఎస్ –జేఏసీచైర్మన్ ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్, న్యాయవాది, జిఎల్ఎస్ –జేఏసీ సెక్రెటరి జనరల్బానోత్ రమేష్ నాయక్ వైస్ చైర్మన్ లావుడ్య ప్రసాద్ నాయక్,టీజీ టీటీఎఫ్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాళోత్ బిచ్చ నాయక్, టీజీ టీటీఎఫ్ గౌరవ అధ్యక్షలు వాంకుడోత్ రమేష్ బాబు, గూగులోత్ కృష్ణ, రామ నాయక్ లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన: తల్లాడ ఎస్సై




చర్చ: వైరా :రోడ్డు భద్రతపై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ అన్నారు,రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా తల్లాడ పోలీసుల ఆధ్వర్యంలో తల్లాడలో రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించాలనే ఉద్దేశంతో జనవరి 1 నుంచి 31 వరకు ప్రభుత్వం రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కార్యక్రమంలో భాగంగా వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ వాడకం, త్రిపుల్ రైడింగ్ వంటివి ప్రమాదాలకు కారణాలని హెచ్చరిస్తూ, హెల్మెట్, సీట్ బెల్ట్, సిగ్నల్స్, వేగ పరిమితి, సరైన డాక్యుమెంట్లు తప్పనిసరి అని, ప్రతి పౌరుడు నియమాలు పాటించడమే కాకుండా, రోడ్డుపై ఇతరుల పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.

## వెనిజులా పై అమెరికా సామ్రాజ్యవాద దుర్మార్గపు దాడిని ఖండించండి

- చమురుకోసమే వెనిజులాపై అమెరికా దాడులు చేస్తోంది.
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :ఆయిల్ నిక్షపాల కోసమే వెనిజులపై అమెరికా సామ్రాజ్యవాద దాడికి పాల్పడుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మంచికంటి భవన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెనిజులాపై బాంబుదాడులు అమెరికా సాగించిన సామ్రాజ్యవాద ఉగ్రవాద దాడి అని అన్నారు. వెనిజులా అధ్యక్షుడు మధురో అతని భార్యను కిడ్నాప్ చేసామని ట్రంప్ స్వయంగా ప్రకటించాడని ఇలా చేయడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడమేనని అన్నారు.అమెరికా సైనిక ఉన్మాదపు చర్యను ప్రపంచానికి చూపెట్టిందని అన్నారు. వెనిజులా ప్రపంచంలోనే నాణ్యమైన చమురు నిలువలు కలిగి ఉందని ఆ చమురు నిల్వలను కాజేయడానికి అమెరికా కన్ను దీనిపై పడిందని అన్నారు.ఇరవై సంవత్సరాల క్రితమే మాజీ అధ్యక్షుడు హ్యూగో చావేజ్ చమురు పరిశ్రమలను జాతీయం చేశారని దీని ద్వారా వచ్చిన ఆదాయాలను కొన్ని దశాబ్దాలుగా విద్య వైద్యం గృహ నిర్మాణం వంటి సామాజిక కార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారని తెలియజేశారు. గతంలో కూడా అమెరికా ఇలాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడిందని సద్దాం హుస్సేన్ కూడా ఇలాగే నిర్బంధించి చంపారని తెలిపారు. ప్రపంచ దేశాలు అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వెనిజులాకు మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు కాళంగి హరికృష్ణ నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవంటే మమ అనిపించడం కాదు

- ఆర్యవైశ్య నిరుపేదలను ఆదుకోవాలి
- ప్రతి ఆర్యవైశ్య విద్యార్థులను ఆదుకుంటాం
- గ్రంధి ప్రవీణ్ కుమార్ జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జ్







చర్చ: వైరా : సేవ చేయడమంటే మమ అనిపించడం కాదని ఫోటోలు దిగటం కాదని నిరుపేద ఆర్యవైశ్యులు ఆదుకోవడం లో కృషి చేయాలని ఆయన సూచించారు ప్రతి ఆర్యవైశ్య నిరుపేద కుటుంబంలో చదువుకు దూరమైన విద్యార్థులను ఆర్యవైశ్య కార్పొరేషన్ ఆదుకుంటుందని ప్రవీణ్ కుమార్ తెలిపారు. వాసవి క్లబ్ వైభవం ప్రమాణ స్వీకార మహోత్సవంలో ప్రవీణ్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ను పక్కన పడేసిన నాయకులు ఈరోజు మరలా పునర్దించటం మంచిదేనని కానీ చిత్తశుద్ధి లేని నాయకులు ఉండటం దురదృష్టకరమని అన్నారు. ప్రతి ఆర్యవైశ్య కుటుంబాలకు కార్పొరేషన్ తరపున కార్డుతో రాయితీతో కూడిన వైద్యం అదేవిధంగా ఆర్యవైశ్య కుటుంబంలో నిరుపేద కుటుంబానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు పేద ఆర్యవైశ్య కుటుంబాలకు అంత్యక్రియలకు ఎనిమిది వేల రూపాయలు కార్పొరేషన్ ద్వారా అందిస్తామని గ్రంధి ప్రవీణ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. గత సంవత్సరం జనవరి నుండి వాసవి క్లబ్ వైభవం ఏర్పాటు చేసి అనేకమందికీ సేవా కార్యక్రమాలు పాల్గొని సేవలందించామని ఏది ఏమైనా ఆర్యవైశ్య కుటుంబం ఆదుకోటమే మా కార్పొరేషన్ లక్ష్యమని అని అన్నారు. మేము అన్ని సహించి ఉంటున్నామని పెద్ద తరహా మనుషులు పెద్ద తరహా ఉండటమే మంచిది అని అన్నారు. చెప్పుడు సలహాలతో తప్పుడు సూచనలతో ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల మనోభావాలను దెబ్బతీయొద్దని సూచించారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా ఆర్యవైశ్య నాయకులు ఖచ్చితంగా పోటీ చేస్తామని వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఆర్యవైశ్యులకు ఇవ్వాలనిఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ వైభవం నూతన ప్రమాణ స్వీకారం సభ్యులు జిల్లా గవర్నర్ మరియు భద్రాద్రి బ్యాంకు చైర్మన్ తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూమ్ సమస్యలు పట్టించుకోవాలి బిజెపి నాయకుల డిమాండ్





చర్చ:- హుస్నాబాద్: ఆదివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని శివారులో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ లబ్దిదారులతో కలిసి బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం సహాకారంతో 480 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించగా, దాంట్లో 90 పైగా లబ్దిదారులకు ఇండ్లు పూర్తి కాకముందే హడవిడిగా ఇండ్ల పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుని లబ్దిదారులకు నిరాశను మిగిల్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారుహుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గారి దృష్టికి, ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి అనేక సార్లు లబ్దిదారులు, బీజేపీ నాయకులు వినతి పత్రాలు ద్వారా సమస్యలను పరిష్కరించాలని కోరిన ఈ ప్రభుత్వం, పొన్నం ప్రభాకర్ చలనం లేకుండా, నిర్లక్ష్యం చేశారని తెలిపారు హుస్నాబాద్ నియోజకవర్గం బయట హుస్నాబాద్ ప్రాంతాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దాతనని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రగాలభాలు పలికి, హుస్నాబాద్ ప్రాంత ప్రజల సమస్యల్ని పేడచేవిన పెట్టి, ఇక్కడి ప్రజల పట్ల తీవ్రమైన అక్కుసు, కక్షసాధింపునకు పాల్పడుతున్నట్లు, చవితి తల్లి ప్రేమ ఓలకబోస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని అన్నారు. లబ్దిదారుల కార్యాలయాల చుట్టూ, మంత్రి గారి చుట్టూ తిరిగిన ఎందుకు డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయడం లేదో ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందన్నారు. గత శాసనసభ్యులు నిర్లక్ష్యం మూలంగా హుస్నాబాద్ ప్రాంతం 20 ఏండ్ల వెనుకబడగా, మంత్రిగా మీ నేతృత్వంలో సామాన్య ప్రజల సమస్యల్ని, గోడును మీరు పరిష్కరించే దిశగా మీ ఆలోచనలు లేకపోవడం మరో దురదృష్టం, హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు వలసవాదుల పాలన పట్ల విరక్తి కలుగుతుందని తెలిపారు ఈ ప్రాంత ప్రజలు మిమ్మల్ని అక్కున్న చేర్చుకుని ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజల పట్ల మీరు నిర్లక్ష్యం వహించడం తగదని అన్నారు

వెంటనే అఅబశ్రీశ్రీసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ, గౌరవెల్లి నిర్వాసితులను డబుల్ బెడ్ రూం ఇండ్ల లబ్దిదారుల ఇండ్లలో ఉంచగా, ఇప్పుడు వారు మేము ఖాళీ చేయమని తెగేసి చెబుతున్నారని, ఇండ్లు వచ్చిన వారు కిరాయి ఇండ్లల్లో జీవిస్తున్నారని, వారిని ఖాళీ చేయించి, లబ్దిదారులకు అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాముమౌళిక సదుపాయాలు లేక డబుల్ బెడ్ రూం కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారువెంటనే మౌళిక సదుపాయాల కల్పనకు, అసంపూర్తిగా ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి యుద్ధప్రాతి పదికన చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ను డిమాండ్ చేస్తున్నాంలేకపోతే లబ్దిదారులతో కలిసి, మంత్రి కార్యాలయానికి పాదయాత్ర చేసి, కార్యాలయాన్ని ముట్టడిని ్తామని హెచ్చరిస్తున్నాముఈ కార్యక్రమంలో బీజేపీ హుస్నాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శి ఆకోజు అరుణ్ కుమార్,శక్తి కేంద్ర ఇంచార్జీ నారోజు నరేష్, బీజేపీ సీనియర్ నాయకులు తోట సమ్మయ్య, పోలోజు రవీందర్, కాదాసు నర్సయ్య, మహిళా మోర్చా నాయకురాలు లకవత్ శారద, నాయకులు అబ్బిడి లింగారెడ్డి, పోగుల శేఖర్, న్యాలం సందీప్, కాలనీవాసులు శారద, జ్యోతి, స్వరూప, సారవ్వ, వెంకవ్వ, సారయ్య, రాజయ్య, ప్రజలు పాల్గొన్నారు.

# సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు





చర్చ:- హుస్నాబాద్:హుస్నాబాద్ పట్టణంలో సంక్రాంతి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు ముగ్గుల పోటీలు నిర్వహించారుపట్టణంలోని 20వార్డుల్లో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రత్యేక బహుమతులు కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జీలు అందజేశారు. ప్రతి వార్డుల్లో ఐదుగురిని ఎంపిక చేసి జనవరి 6న హుస్నాబాద్ పట్టణ స్థాయి ముగ్గుల పోటీలు ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మున్సిపల్ కమిషనర్ టి.మల్లికార్జున్ గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చిత్తారి పద్మ రవీందర్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నాయిని రజిత, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి చిత్తారి రవీందర్, హుస్నాబాద్ జేఏసీ కో కన్వీనర్ మేకల వీరన్న యాదవ్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్యా నాయక్,మాజీ కౌన్సిలర్లు వల్లపు రాజు, భూక్య సరోజన, పున్న లావణ్య సది, కోమటి స్వర్ణలత సత్యనారాయణ, మేదరవేని శ్రీనివాస్, దండి లక్ష్మ, కాంగ్రెస్ పార్టీ వార్డు ఇన్చార్జులు బోనగిరి రజిత, బూరుగు లతా కిష్ట స్వామి, పిల్లి తిరుపతి, కాశ వేణి సాంబరాజు, పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్, పచ్చిమట్ల శ్రీకాంత్, మైదం శెట్టి వీరన్న, వైద్యం కిరణ్ కుమార్, అలవోజు రవీందర్, బోయిని కమలమ్మ, సావుల రాజయ్య, బత్తుల రవీందర్, గుర్రాల సంజీవరెడ్డి కాంగ్రెస్ నాయ ుకులు వి.వి. రమణ, ఎండి హసన్,
మార్క అనిల్ కుమా ర్ గౌడ్ ,మెప్మా ఆర్పీలు, పట్టణ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సబ్ జూనియర్స్ జిల్లా స్థాయి ఖో ఖో ఎంపిక పోటీలు



చర్చ,పెద్దపల్లి:జిల్లాలో క్రీడా ప్రతిభను వెలికి తీయాలనే లక్ష్యంతో నిర్వహించిన సబ్ జూనియర్స్ జిల్లా స్థాయి ఖో ఖో ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో,పల్లవి పాఠశాల కరస్పాండెంట్ శోభారాణి సహకారంతో జిల్లా స్థాయి ఖో ఖో ఎంపిక పోటీలను పెద్దపల్లి మండలం నిమ్మనపల్లిలోని పల్లవి పాఠశాల ప్రాంగణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ కృష్ణయ్య, జిల్లా ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి వేల్పుల కుమార్, పేట అధ్యక్షులు వేల్పుల సురేందర్, ప్రిన్సిపాల్ జరీనా ఖాన్ హాజరై క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి, ఒలంపిక్ పథకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే క్రీడల్లో శిక్షణ పొందడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం, క్రమశిక్షణ అలవడుతాయని అన్నారు.

ఖో ఖో వంటి సంప్రదాయ భారతీయ క్రీడలు విద్యార్థుల్లో వేగం, చురుకుదనం, సమన్వయాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మంచి ప్రదర్శనతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు.

జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి 250 మంది సబ్ జూనియర్ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులకు పాఠశాల యజమాన్యం భోజన వసతి కల్పించారు.పోటీలను న్యాయనిర్ణేతలు పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించడంతో క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నారు.క్రీడా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను వీక్షంచి క్రీడాకారులను ప్రోత్సహించారు. జిల్లా స్థాయిలో ఇలాంటి క్రీడా పోటీల నిర్వహణ విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని మరింత పెంపొందిస్తుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖో ఖో ఇండియా ప్లేయర్ గెల్లు మధుకర్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, సంధ్య, భాస్కర్, ు
పాఠశాల ఇంచార్జ్ శ్వేత, సరిత, ఉమాదేవి, అనిల్, శ్రీనివాస్, ఇమ్రాన్, అశోక్, తిరుపతి, సీనియర్ క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్యం కోసం లక్ష సైన్యం అంటున్న రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ (ఆర్ ఎల్ డి)




చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్ డి) పార్టీ కొత్తగూడెం పట్టణంలో ఆదివారం ఉదయం 11:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీ బస్ స్టాండ్ నుంచి ప్రారంభమై గణేష్ బస్తీ, ఆర్టీసీ బస్ డిపో, విశ్వరూప థియేటర్, ఫారెస్ట్ కాంప్లెక్స్ మీదుగా సాగి పోస్ట్ ఆఫీస్ వద్ద ముగిసింది.ర్యాలీ అనంతరం పోస్ట్ ఆఫీస్ సమీపంలోని పీఆర్ పంక్షన్ హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో కపిలవాయి దిలీప్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ మరియు టీఆర్ఎల్డీ ఆధ్యకులు శ్రీ వంగోని, బీసి జెఏసి తెలంగాణ చైర్మన్, శ్రీ ప్రసాద్, బీసీ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం శ్రీ కట్టా సతీష్, కొత్తగూడెం ఆర్ఎల్ డి అధ్యకులు శ్రీ బీరప్ప, యాదాద్రి భువనగిరి ఆర్ఎల్డీ అధ్యక్షులు శ్రీ జానీ, ఖమ్మం ఆర్ఎల్ డి ఆధ్యకులు శ్రీ డి.వై. గిరి, మహబూబాబాద్ ఆర్ఎల్డీ అధ్యకులు, అలాగే టీఆర్ఎల్డీ ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్, నరసింహారావు, జి. వెంకటేశ్వర్లు, జి. వెంకటస్వామి, సుధాకర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.విలేకరులతో మాట్లాడిన శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగే జెడ్పీటీసీ మరియు ఎంపీటీసి ఎన్నికల్లో రాష్ట్రీయ లోక్ దళ్ పోటీ చేస్తుందని ప్రకటించారు. అదేవిధంగా, cలక్ష్యం కోసం లక్ష సైన్యంc అని ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని తెలంగాణలో తక్షణమే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం కింద ఒక లక్ష మంది యువతను నియమించి, రిటైర్డ్ ఆర్మీ అధికారుల పర్యవేక్షణలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ ద్వారా క్రమశిక్షణ, నిజాయితీ, శారీరక దృఢత్వం పెంపొందించడమే కాకుండా, సమాజంలో అవినీతిని నిర్మూలించడం, యువతకు ఉపాధి కల్పించడం, యువ సాధికారత, నైపుణ్య మంత్రిత్వ శాఖ సమన్వయంతో నైపుణ్య శిక్షణ అందించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యలుగా పేర్కొన్నారు.cలక్ష్యం కోసం లక్ష సైన్యంc కార్యక్రమానికి శ్రీ నరగోనిను కమాండర్-ఇన్-చీఫ్ గా నియమించినట్లు శ్రీ దిలీప కుమార్ ప్రకటించారు.

ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ నరగోని, వెనుకబడిన తరగతులకు (బీసీలకు) చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను, ముఖ్యంగా రైతుల సంక్షమానికి సంబంధించిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోగా రైతులు మరియు వెనుకబడిన వర్గాలకు ఇచ్చిన హామీలు అమలు కాకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మరియు నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం

**- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు**






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో గల వివిధ డివిజన్ లలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశములలో ముఖ్య అతిథిగా డిసిసి అధ్యక్షులు తోటా దేవి ప్రసన్నతో పాటు టిపిసిసి జనరల్ సెక్రెటరీ నాగాసీతారాములు పాల్గొన్నారు . ఈ సందర్భంగా నాగాసీతారాములు మాట్లా డుతూ త్వరలో జరగనున్న కార్పొ రేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కార్యకర్తలకు సూచిస్తూ , కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని,అందరం కలిసి సమిష్టిగా పనిచేసి కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలో కష్టపడి పని చేసిన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన భరోసా కల్పించారు. . ఈ కార్యక్రమంలో సంవిధాన్ బచావ్ మెంబర్స్ జేబీ బాలశౌరి , ఏనుగుల అర్జున్ రావు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనా య కులు నాయకులు తుళ్ళూరి.బ్రహ్మయ్య, ఆళ్ళ.మురళి, ఊకంటి.గోపాలరావు,నాగేంద్ర త్రివేది, రజాక్ ,కనకరాజు, శ్రీనివాసరెడ్డికాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# సమన్వయంతో పని చేస్తే అద్భుత ఫలితాలు: కలెక్టర్ జితేష్ వి పటేల






చర్చ, భద్రాద్రి కొత్తగూడెం : ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తే జిల్లాలో అద్భుత ఫలితాలు సాధించవచ్చు అని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. టీఎన్జీవో, టీజీవో, ట్రస్మా ఆధ్వర్యంలో పాల్వంచ లోని ఓ గార్డెన్ లో ఆదివారం నిర్వహించిన ఃప్రగతి టుగెదర్ః కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సాధించిన ప్రగతికి సంబంధించిన అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. జిల్లా అభివృద్ధికి కావలసిన వనరులు పుష్కలంగా ఉన్నాయని.. వాటిని ఉపయోగించుకోవడంలో వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మునగ, అజోల్ల, సమీకృత వ్యవసాయం, కొర్రమీను, కంజు పిట్టల పెంపకం, బయోచార్, ఇటుకల తయారీ వంటి వాటిల్లో మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. వీటిపై మరింత దృష్టి సారిస్తే జిల్లా రైతాంగం ఆర్థికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లా డుతూ. .. గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరికి తెలిసేలా వినూత్న కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే గిరిజన విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించేందుకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగిస్తున్నామన్నారు. గిరిజన మ్యూజియాన్ని ఆధునికరించి సందర్శకుల సంఖ్యను పెంచినట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డిఓ మధు, జిల్లా పరిషత్ సీఈవో నాగలక్ష్మ వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షల కుట్రతోనే ఓటర్ల జాబితా తారుమారు

- బిఆర్ఎస్, బిజెపి మాజీ కార్పొరేటర్ల ప్రోద్భలంతో ఓటర్ల తారుమారు
- ఓటర్ల తారుమారులో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలనడం సరైనది కాదు
- దొంతి గోపి, మారుతి నగర్ 36వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు



చర్చ, కరీంనగర్ ప్రతినిధి:- గడిచిన పదేళ్లలో కరీంనగర్ కార్పొరేషన్లో కొంతమంది బిజెపి, బిఆర్ఎస్ పాలకవర్గ సభ్యుల ప్రోద్భలంతోనే నగరంలోని కార్పొరేషన్ పరిధిలో ఓటర్ల తారుమారు జరిగిందని మారుతి నగర్ 36వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతి గోపి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన తర్వాత మొదటి సారి కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న ఈ ఎన్నికలలో అవకతవకలు జరగకుండా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, ఓటమి భయంతో కొంతమంది బిజెపి, బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు గ్రామీణ ప్రాంతాలలో తమకు అనుకూలంగా ఉన్నవారిని ఇక్కడ ఓటర్లుగా చూపించడం జరుగుతుందన్నారు. వారికి బలమైన ప్రత్యర్థులు ఉన్నచోట కాంగ్రెస్ ఓట్లను తొలగించే కుట్ర చేస్తున్నారని, ఈ వ్యవహారానికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ని బాధ్యులను చేస్తూ బిఆర్ఎస్ నేతలు ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి జరిగిన ప్రతి ఎన్నికల్లో పూర్తి పారదర్శకంగా ఎన్నికలు జరిపిన విషయాన్ని బిజెపి, బిఆర్ఎస్ నేతలు గుర్తించాలన్నారు.

# జిల్లాలో మొదటి రోజు టెట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

చర్చ, భద్రాద్రి కొత్తగూడెం :జిల్లాలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) మొదటి రోజు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంతంగా ముగిశాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ కీలక పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందుగానే అన్ని ఏర్పాట్లు చేసిందని ఆయన తెలిపారు.

జిల్లాలో టెట్ పరీక్షల నిర్వహణ కోసం మొత్తం రెండు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ నందు ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 44 మంది, రెండవ సెషన్‌కు 38 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు.అలాగే అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజికల్ సైన్సెస్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో రెండు సెషన్లకు కలిపి 200 మంది అభ్యర్థులు హాజరు కావాల్సి ఉండగా, మొదటి సెషన్‌కు 60 మంది, రెండవ సెషన్‌కు 74 మంది అభ్యర్థులు పరీక్షలు రాశారని జిల్లా కలెక్టర్ వివరించారు.ఈ విధంగా మొదటి రోజు టెట్ పరీక్షలకు జిల్లాలో మొత్తం 400 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, అందులో 216 మంది అభ్యర్థులు మాత్రమే పరీక్షలకు హాజరై, 184 మంది అభ్యర్థులు గైహాజరు అయినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టినట్లు తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ సెక్షన్ అమలు చేస్తూ ప్రశాంత వాతావరణాన్ని కల్పించినట్లు ఆయన తెలిపారు.టెట్ పరీక్షల నిర్వహణలో పాల్గొన్న విద్యాశాఖ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పర్యవేక్షకులు, సిబ్బంది,

పోలీసు శాఖ అధికారుల సమన్వయంతో పరీక్షలు సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మిగిలిన పరీక్షలు కూడా ఇదే విధంగా ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.




# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

- కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి,సంక్షమం నిరంతర ప్రక్రియ
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



చర్చ :- బ్యూరో కరీంనగర్ :పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రేకుర్తి డివిజన్ లో అంబేద్కర్ చౌరస్తా నుండి సమ్మక్క కు వెళ్లే రోడ్డు 15 లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు. అనంతరం హుస్సేనీ పురా లో 33 వ డివిజన్ మరియు 32 డివిజన్ కొంత భాగం మెయిన్ రోడ్డు వరకు 15 లక్షలతో 200 మీటర్ల మేర సిసి రోడ్డు నిర్మాణం కొరకు మరో 5 లక్షలతో ఇరువైపుల మురుగు కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షమం నిరంతర ప్రక్రియ అని గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అంతర్గత రోడ్లను అభివృద్ధి చేయకుండా గాలికి వదిలేశారని స్థానిక నాయకుల ప్రజల కోరిక మేరకు సుడా నిధులు మరియు ఇతర నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమాలలో డిఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్,అజ్మల్ కాంగ్రెస్ నాయకులు రహ్మత్ హుస్సేన్,ఎండి తాజ్ ఆయా డివిజన్ల స్థానిక నాయకులు జక్కుల నాగరాణి మల్లేశ గౌడ్,ఎండి చాంద్,

అస్తాపురం రమేష్,అస్థాపురం తిరుమల,షబానా మహమ్మద్,లయక్,సయ్యద్ ఖలీల్,ప్రభాకర్ రెడ్డి,రాజిరెడ్డి,చంద్రయ్య,ప్రవీణ్, గణేష్ ప్రసాద్ రెడ్డి,మహమ్మద్ భారీ, బషీర్,మాసూమ్ ఖాన్,ముల్కల కవిత,షెహన్షా,జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపన చేశారు అభివృద్ధి పనులు మరిచారు



చర్చ:- హుస్నాబాద్: హుస్నాబాద్ పట్టణం లో అభివృద్ధి పనుల కోసం వార్డులలో సి సి రోడ్ మురికి కాలువల కోసంమంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేసిన శిలా పలకలను 7,11,14 వార్డుల లో బి ఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలిశీచడం జరిగింది శంకుస్థాపన చేసిన పనులను ఎప్పుడు పూర్తి చేస్తారు సంవత్సరం గడిచిన పనులు ప్రారంభం కాలేదు మంత్రి పొన్నం ప్రభాకర్ అభివృద్ధి పనుల పై పట్టింపు లేదు బి ఆర్ యస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి

హుస్నాబాద్ పట్టణం లో అభివృద్ధి కార్యక్రమాల పేరిట 20 వార్డుల్లో సి సి రోడ్ల మురికి కాలువల నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ వార్డుల్లో పనుల కోసం అట్టాసంగా శంకుస్థాపనలు చేసినారు కానీ సంవత్సరం గడిచిన కొన్ని వార్డు ల్లో పనులు పూర్తి కాలేదు మరి కొన్ని వార్డుల్లో ఇంకా పనులు కుడా కనీసం ప్రారంబించ లేదు మంత్రి హుస్నాబాద్ పర్యటనకు వచ్చినప్పుడు ప్రజల దృష్టి మళ్ళిం చడం కోసం అట్టా సలు అర్భాటలు చేయడం తప్ప అభివృద్ధి పనులు చేయించడంలో చూపించడం లేదు పెండింగ్ పనులు పూర్తి చేయాలి అనే పట్టింపు లేనట్లు కనబడు తుంది హుస్నాబాద్ పట్టణం లో బి ఆర్ యస్ పార్టీ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి ఏమి లేదు మంత్రి మాట్లాడుతే హుస్నాబాద్ ప్రాంతానికి అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వం నుశీడి వందల కొద్దీ నిధులు తీసుక వస్తున్నాం అని ప్రచారాలు చేసుకోవడం తప్ప ఆచారణ లో చూపించిశీది ఏమి లేదు హుస్నాబాద్ పట్టణం దీనదినశీగా విస్తరిస్తుంది జనాభా పెరుగుతుంది దాని తగ్గట్టుగా అభివృద్ధి పనులు చేపట్టాలని కోరుతున్నాము కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రెండు సంవత్సరాలకు గడిచింది హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి ఎన్ని నిధులు తీసుకొచ్చిందో చెప్పాలి కనీసం పట్టణం లో జరుగుతున్న ఎన్ హెచ్ పనులను గౌరవ మంత్రి గారు పూర్తి చేయించలేకపోతున్నారు అభివృద్ధి పనులు పేరిట వేసిన శంకుస్థాపన చేసిన పనులను వెంటనే ప్రారంభించాలని కోరుతున్నాం లేకుంటే బి ఆర్ యస్ పార్టీ ప్రజల పక్షన పోరాడు తుంది అని తెలుపుతున్నాం ఈ కార్యక్రమం లో బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ పార్టీ సీనియర్ నాయకులు మల్కి రెడ్డి మోహన్ రెడ్డి యాస శ్రీనివాస్ మేకల వికాస్ యాదవ్ పూదరి సంపత్ తదితరులు పాలుగోన్నారు.

# మట్టా దయానంద్ జన్మదిన సందర్భంగా గుల్బర్గా దర్గాలో చాదర్ సమర్పించిన అభిమాన బృందం



చర్చ, సత్తుపల్లి:కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గాలో శనివారం రోజు పవిత్రమైన బంద నవాజ్ దర్గాలో జనవరి 2 వ డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ జన్మదిన సందర్భంగా చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు కాంగ్రెస్ పార్టీ కార్య కర్త,డాక్యుమెంట్ రైటర్ షేక్ జియావుల్ హక్ మరియు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభిమానుల బృందం. డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తామంతా పవిత్రమైన బంద నవాజ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తామని మొక్కుకున్నామని, డాక్టర్ మట్టా దంపతులు ఆయురారోగ్యాలతో ప్రజాసేవ చేస్తూ సత్తుపల్లి నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజల తరపున ప్రార్థనలు నిర్వహించాలనుకున్నాం అని అందులో భాగంగా శని వారం రోజు కర్నాటక రాష్ట్రంలో గుర్బర్గాలో ఉన్న పవిత్రమైన బంద నవాజ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించాం అని మీడియా కు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణానికి చెందిన పలువురు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అభిమానులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీలో చేరిన చుంచుపల్లి వాసి మూడు వీరన్న

**- కొత్తగూడెం నియోజకవర్గ ఆర్ఎల్డీ పార్టీ అధ్యక్షుడిగా నియామకం**

**- కొత్తగూడెంలో ఆర్ఎల్డీ పార్టీ భారీ బైక్ ర్యాలీ**






చర్చ, చుంచుపల్లి :చుంచుపల్లి మండలానికి చెందిన మూడు వీరన్న రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ఎల్డీ) పార్టీలో అధికారికంగా చేరారు. ఈ సందర్భంగా ఆయనను కొత్తగూడెం నియోజకవర్గ ఆర్ఎల్డీ పార్టీ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించింది.

ఈ సందర్భంగా కొత్తగూడెంలో ఆర్ఎల్డీ పార్టీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. బైక్ ర్యాలీతో కొత్తగూడెం ప్రాంతంలో రాజకీయ ఉత్సాహం నెలకొంది.పార్టీలో చేరిన మూడు వీరన్నకు పార్టీ సీనియర్ నాయకులు కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తాను నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసే వ్యక్తినని తెలిపారు. అవినీతికి తావు లేకుండా ప్రజాసేవ చేయడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీని చుంచుపల్లి మండలం నుంచి కొత్తగూడెం నియోజకవర్గం వరకు మరింత బలోపేతం చేస్తూ, ప్రజల విశ్వాసాన్ని పొందేలా పనిచేస్తానని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని ముందుకు నడిపించే బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని ఈ సందర్భంగా వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో కపిలవాయి దిలీప్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ మరియు టీఆర్ఎల్డీ అధ్యక్షులు వంగోని, బీసీ జేఏసీ తెలంగాణ చైర్మన్ ప్రసాద్, బీసీ చైర్మన్ భద్రాద్రి కొత్తగూడెం కట్టా సతీష్, కొత్తగూడెం ఆర్ఎల్డీ అధ్యక్షులు వీరన్న, యాదాద్రి భువనగిరి ఆర్ఎల్డీ అధ్యక్షులు శ్రీ జానీ, ఖమ్మం ఆర్ఎల్డీ అధ్యక్షులు డి.వై. గర్, మహబూబాబాద్ ఆర్ఎల్డీ అధ్యక్షులుతో పాటు టీఆర్ఎల్డీ ప్రధాన కార్యదర్శులు మడకం ప్రసాద్, నరసింహారావు, జి. వెంకటేశ్వర్లు, జి. వెంకటస్వామి, సుధాకర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక బస్సుకోసం మంత్రికి వినతి

- ఉజ్వల పార్క్, పాలిటెక్నిక్ కాలేజీ, శాతవాహన ఫార్మసీ కాలేజీ వరకు ప్రత్యేక ఆర్టీసీ బస్సు కోసం రవాణా శాఖ మంత్రిని కోరిన ఆర్టిఏ మెంబర్




**చర్చ, కరీంనగర్ :** కరీంనగర్ బస్ స్టాండ్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా మీదగా శాతవాహన ఫార్మసీ కళాశాల వరకు స్పెషల్ బస్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్ర రీజనల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్ నగరంలోని కరీంనగర్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షమ శాఖ మంత్రి క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ లోయర్ మానేర్ డ్యాం ఉజ్వల పార్క్ సమీపంలో గల పూర్వపు శాతవాహన కళాశాల మరియు ప్రస్తుత శాతవాహన ఫార్మసీ కళాశాల, ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాల, క్రీడా పాఠశాల, ప్రభుత్వ సంక్షమ పాఠశాలలు, ఐటీ హబ్ లాంటి ప్రముఖ విద్యా సంస్థలు ఉన్నాయని, ఈ ప్రాంతంలో నిత్యం ప్రయాణించే విద్యార్థులు, ఆ సంస్థలపై ఆధారపడి ఉపాధి పొందుతున్న వారి సంఖ్య రోజుకి పెరుగుతుందని లేఖలో పేర్కొన్నారు. ఉజ్వల పార్క్, డీర్ పార్క్, మానేరుడ్యాం సందర్శనకు వచ్చే సందర్శకులకు సరైన రవాణా సౌకర్యం లేక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని రవాణా శాఖ మంత్రి ప్రత్యేక చొరవ చూపి కరీంనగర్ బస్ స్టాండ్ నుండి ఎన్టీఆర్ చౌరస్తా, శాతవాహన ఫార్మసీ కళాశాల వరకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయలని పడాల రాహుల్ వినతిపత్రంలో తెలిపారు. ఈ విషయమై సానుకూలంగా స్పందించిన పొన్నం ప్రభాకర్ ఈ రూట్లో ఆర్టీసీ ప్రత్యేక బస్సు ఎగ్జామిన్ చేసి నడుపుటకు ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కి ఆదేశాలు జారీ చేశారని పడాల రాహుల్ హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆయుర్వేద మూలికా వైద్య సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు



**చర్చ,భద్రాద్రి కొత్తగూడెం:** హైదరాబాద్ అజీజ్నగర్ లోని, తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు కేంద్రంలో ఆదివారం సాయంత్రం , ప్రముఖ ప్రకృతి వైద్యులు హీలర్. జి.సుగుణారావుకు ఆయుర్వేద పరంపర మూలికా వైద్య సర్టిఫికెట్ ను అందచేశారు.తెలంగాణా మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు, తెలంగాణా బయోడైవర్సిటీ బోర్డు, ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం, తెలంగాణ చాప్టర్ ఆయుష్ యునాని మెడికల్ ఆఫీసర్స్ వింగ్, ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్ డే లైవ్ డిమాన్స్ట్రేషన్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ అండ్ ఇంటరాక్షన్ లో పాల్గొన్నందుకు ఆయనకు ఈ సర్టిఫికెట్ ను అందించారు.ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం అధ్యక్షులు సింహాచలం లక్ష్మణస్వామి, ప్రధాన కార్యదర్శి ఆచార్య పసుల హరీష్ దైవజ్ఞ, సలహాదారులు మొక్కల వెంకటయ్య, రవితేజ, జె.ఎం. రాజు ల చేతుల మీదుగా అందుకున్నారు. కాగా ప్రముఖ ప్రకృతి వైద్యులు డా. రామచంద్ర, డా. పద్మ లు అతిథులుగా పాల్గొన్నారు

# రూ. 2000 నోట్లు ఇంట్లో ఉంచుకోవడం చట్టవిరుద్ధమా ఏమంటోంది




చెలామణీ నుంచి రద్దు చేసిన రూ. 2000 వేల నోట్లు మీ ఇంట్లో ఇప్పటికీ ఉన్నాయా అయితే, వీటిని ఇంట్లో ఉంచుకోవడం చట్టరిత్యా నేరమా లేక, వీటిని క్యాష్ చేసుకోవచ్చా.. ఈ మార్పిడికి సంబంధించి ఆర్బీఐ ఏమంటోంది

ఆంధ్రజ్యోతి, జనవరి 4: కేంద్రం నిషేధించిన రూ.2000 నోట్లు ఇంట్లో ఉంచుకున్నవారు భయపడాల్సిన అవసరం లేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దీనికి సంబంధించి స్పష్టంగా చెబుతోంది. రూ.2000 నోట్లు ఇప్పటికీ చట్ట బద్ధమైన డబ్బు (లీగల్ టెండర్)గానే ఉన్నాయి. 2023 మేలో సర్కులేషన్ నుంచి విత్డ్రా చేసినప్పటికీ, ఇవి డీమానిటైజేషన్ కాదు. కావున హోల్డింగ్పై ఎలాంటి శిక్ష లేదు. 2026 జనవరి ప్రకారం, 98.41 శాతం రూ.2000 నోట్లు బ్యాంకింగ్ వ్యవస్థకు తిరిగి వచ్చాయి. మిగిలినవి (సుమారు రూ.5,669 కోట్లు) ఇప్పటికీ ప్రజల వద్ద ఉన్నాయి. ఈ నోట్లను నగదుగా మార్చుకోవచ్చు.

ఎక్స్ఛేంజ్ ఎలా చేయాలిసాధారణ బ్యాంకుల్లో 2023 అక్టోబర్ 7 తర్వాత సౌకర్యం మూసి వేశారు. ఇప్పుడు చెందిన 19 ఇష్యూ ఆఫీసుల్లో డిపాజిట్ లేదా ఎక్స్ఛేంజ్ చేయవచ్చు.. వీటి గుర్తింపు తర్వాత బ్యాంక్ అకౌంట్లో అంతే మొత్తం క్రెడిట్ చేస్తారు. ఇండియా పోస్ట్ ద్వారా ఏ పోస్టాఫీసు నుంచైనా ఆఫీసుకు పంపినా సరే అదే మొత్తం మీ అకౌంట్ కి క్రెడిట్ చేస్తారు. ఈ చర్యను ꞉కరెన్సీ మేనేజ్మెంట్꞉ కింద తీసుకుంది. భవిష్యత్తులో ఏ మార్పూ లేకపోతే, ఈ నోట్లు చట్టబద్ధంగానే ఉంటాయి. అప్పటి వరకూ వీటిని సొమ్ము చేసుకునే సౌకర్యం కూడా ఉంటుంది!

# 45వ డివిజన్ లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను ప్రధానం చేసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**చర్చ, కరీంనగర్ ప్రతినిధి:-** సంక్రాంతి పండుగను ముగ్గుల పండుగగా పిలుస్తారని, సాంప్రదాయక కళారూపాలను ముగ్గులుగా అభివర్ణిస్తారని, తద్వారా ఇంటికి సంపదను - శ్రేయస్సును తెస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఒ విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి అన్నారు. నగరంలోని 45 డివిజన్లో ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటిల ముగింపు కార్యక్రమానికి హాజరైన ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి పండుగ శ్రేయస్సును తెస్తుందని, దుష్టశక్తులను నివారిస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. అద్భుతమైన ముగ్గులు వేసిన మహిళ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సమాజ హితమైన కార్యక్రమాలు చేస్తున్న అజీమ్ ని అభినందిస్తూ భవిష్య త్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షంచారు

ముగ్గులు సంక్రాంతి పండుగకు గొప్ప సూచికని, ముగ్గుల ద్వారా పండుగ శోభ వెల్లివిరుస్తుందని విశిష్ట అతిథిగా హాజరైన ప్రముఖ విద్యావేత్త సింగమరాజు అన్నారు. ముగ్గులతో గృహాలకు శోభ వస్తుందని, మహిళలకు ప్రత్యేకమైన పండగ సంక్రాంతి పండు గని గుర్తు చేసారు. ప్రతి ఒక్కరు సంస్కృతి సంప్రదా యాలను పరిరక్షస్తూ, సమాజ హిత కార్యక్రమాలకు చేయూతనివ్వాలని సూచించారు. తెలంగాణ విద్యా రంగంలో సంచలనాత్మక విజయాలను సాధిస్తూ మార్గదర్శకంగా నిలుస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

పల్లె సంస్కృతికి అద్దం పట్టేలా సంక్రాంతి పండుగను నిర్వ హించుకోవాలని, ప్రేమ ఆప్యాయతలతో కుటుంభం తో సమ యాన్ని గడిపి పండుగల వైభవాన్ని పెంపొందించాలని కరీం నగర్ సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత రెడ్డి కోరారు.

# అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బొకే వెంకటేశ్వరావు కు ఘన నివాళి

- బొకే వెంకటేశ్వరావు అందరివాడు



**చర్చ: ప్రతినిధి కుకునూరు :** పోస్ట పోస్ట్ మెను బొకే వెంకటే శ్వరావు మరణం తీరని లోటు ఆయనకు శ్రద్ధాంజలి ఘటిస్తూ.. బొకే వెంకటేశ్వరావు స్వగ్రాము రావులపాలెం దగ్గర పల్లెపాలెం గ్రామం ఆదివారం తెల్లవారుజామున బొకే వెంకటేశ్వరావు తుది శ్వాస విడిచారు, కుకునూరు మండలంలో అంబేద్కర్ ఇస్టులు బలహీన వర్గాలకు అన్ని వర్గాల ప్రజలకు విషాద ఛాయా లు అలుముకున్నాయి,అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత బొకే వెంకటేశ్వరావు 40c సంవత్సరాల క్రితం రాజమండ్రి సమీప రావులపాలెం దగ్గర పల్లెపాలెం గ్రామం నుంచి కుకునూరు ప్రాంతం వచ్చి ఆయన పోస్ట్ మెన్ గా ప్రజలకు ఉత్తరాల పంచి సేవలందించారు. ఆయన సేవలు అభినందనీయం, కాగా కుక్కునూరు మండలంలో వేలేరుపాడు మండలంలో పరిసర గ్రామాల్లో అంబేద్కర్ ఆశయాలు అంబేద్కర్ స్ఫూర్తి బోధించారు. ప్రాముఖ్యంగా కుకునూరు గ్రామంలో అంబేద్కర్ భావ జలాలతో యువకులను చైతన్యవంతం చేసి గ్రంథాలయంలో ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు, కుక్కునూరు సమీప కివ్వక గ్రామంలో యువకులను అంబేద్కర్ భావజాలాలతో చైతన్యవంతం చేసి కివాక గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు, అంబేద్కర్ అవార్డు గ్రహీత బొకే వెంకటేశ్వరరావు ఆయన సేవలు అభినందనీయం, చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఆయనంటే ఎనలేని ప్రేమ ఆప్యాయత అందరి హృదయాలలో ఒక చెరగని ప్రేమ ఆప్యాయత ముద్ర వేసుకున్నాడు,కుక్కునూరు మండలంలో ప్రజలందరి హృదయ ంములో చిరస్మరణీయంగా నిలిచిపోయారు, అంబేద్కర్ గ్రహీత పోస్ట్ వెంకటేశ్వరరావు మరణ వార్త కుకునూరు మండల ప్రజల కు ముఖ్యంగాఅంబేద్కర్ వారసులకు తీరని లోటు, ఆదివారం తెల్లవారుజామున ఆయన తుది శ్వాస విడిచారని కుకునూరు మండలంలో తెలియగా మండల ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు, కుకునూరు మండల కేంద్రంలో అంబేద్కర్ లిస్టులు సమతా సైనిక్ దళ్ యువజన నాయకులు కుకునూరు మండల కేంద్రంలో గ్రంథాలయం ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బొకే వెంకటేశ్వరావు చిత్రపటానికి పూల మాలతో నివాళు లర్పించి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి అనంతరం కుకునూరు మండల కేంద్రం రింగ్రోడ్లో ఆయన ఆదర్శ కార్యక్రమాలు జ్ఞాపకం చేసుకుంటూ కుకునూరు మండల ప్రజలకు ఆయన ఎన్నో సేవలు అందించారని ముఖ్యంగా అంబేద్కర్ భావజాలాలు బోధించారని ప్రముఖులు ఆయనను అభినందించారు, ఆయనకు ఘన నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ యువజన నాయకులు గంజి వెంకటరావు, నాచుపల్లి నాగరాజు, బుడుగుల రవి, ముఖ్య నాయకులు రాయి రవి, కుకునూరు టిడిపి ఉప సర్పంచ్ పిచ్చుక రాజు, అంబేద్కర్ అంబేద్కర్ ఇస్టు ఎల్ కుమారస్వామి , సిపిఎం జిల్లా నాయకులు వై నాగేంద్రరావు, లక్ష్మణ్, సంతోష్, అంబేద్కర్ లిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్వహణ భారంగా మారుతున్న సిఎసి సెంటర్లు

- టార్గెట్లకు నిలియంగా మారిన సిఎస్సి సెంటర్లు
- సర్వీసులు కావాలని గగ్గోలు పెడుతున్న సిఎస్సి నిర్వాహకులు
- తెలంగాణ ప్రభుత్వ సర్వీస్ లు ఏవి లేకపోవడం ఇందుకు నిదర్శనం
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఎస్సి సొసైటీ జాయింట్ సెక్రెటరీ ధరావత్ సాయి కృష్ణ



**చర్చ, టేకులపల్లి :** కేంద్ర ప్రభుత్వ పరిధిలో నిర్వహిస్తూ ఉన్న సిఎస్సి సెంటర్లు కాలం చెల్లె స్థాయికి రానున్నాయి రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మరియు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సిఎస్సి మీసేవ సెంటర్లను నిర్వహిస్తూ ఉన్నాయి. కానీ వీటి మధ్య సమన్వయ లోపం వలన రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఉన్న మీసేవ సెంటర్లకే అన్ని రకములైన సేవలను కేటాయిస్తూ ఉండటం వలన సిఎస్సి సెంటర్ నిర్వాహకులు నష్టాల బారిన పడుతున్నారు అలాగే మీసేవ సెంటర్లు మండల స్థాయిలలో ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటాయి కానీ సిఎస్సి సెంటర్లు ప్రతి గ్రామస్థాయిలలో ప్రాతినిధ్యం వహిస్తూ ఉంటాయి అలాగే నిత్యం ప్రజల్లో మమేకంగా సి ఎస్ సి సెంటర్ నిర్వాహకులు ఉంటారు కానీ కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నటువంటి ఆధార్ కార్డు పాన్ కార్డు ఓటర్ కార్డ్ రైతు గుర్తింపు కార్డు లాంటి ప్రతి వాటిని మీసేవ సెంటర్లకు కేటాయించడం జరిగేను తద్వారా సిఎస్సి సెంటర్ల నిర్వహణ అనేది సిఎస్సి సెంటర్ నిర్వాహకులకు భారంగా మారెను సిఎస్సి విభాగం నందు ఉన్నటువంటి జిల్లా స్థాయి యంత్రాంగం కేవలం టార్గెట్లను మాత్రమే చూపిస్తూ ఉండటము ఏ రకమైన కొత్త సర్వీస్ లో తీసుకుని రాకపోవడం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి ఇన్ని రోజులు అవుతున్న నేటికి సిఎస్సి సెంటర్ విభాగంలో తెలంగాణ ప్రభుత్వం యొక్క సర్వీసులు లేకపోవడం గమనార్హం పేర్కొనవచ్చును అదేవిధంగా పక్కనే ఉన్న మిగిలిన రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వం యొక్క సర్వీసులు సిఎస్సి విభాగాలలో ఉండడం ప్రశ్నలకు తావు ఇస్తూ ఉన్నది ఒక సిఎస్సి సెంటర్ నిర్వహణ కొరకు కనీసం రెండు లక్షల రూపాయల వ్యయంతో కూడుకున్న పరిస్థితి కలదు తెలంగాణ రాష్ట్ర పరిధిలో రిజిస్ట్రేషన్ జరిగి ఉన్నటువంటి సి ఎస్ సి సెంటర్లు కనీసం పదివేల పైచిలుకు కలవు పరోక్షంగా యువత ఉపాధికి సి ఎస్ సి సెంటర్లు కూడా నిలయంగా ఉన్నాయి కానీ ప్రస్తుతం జరుగుతున్న సర్వీసుల ప్రక్రియల మూలంగా సి ఎస్ సి సెంటర్ల నిర్వహణ భారంగా మారనుంది అనేది కొంతమంది సిఎస్సి సెంటర్ల నిర్వహిస్తున్నటువంటి వి ఎల్ ఈ ఆవేదన జిల్లా స్థాయి యంత్రాంగం ఈ విషయం మీద ఆలోచన చేయని పక్షంలో గ్రామస్థాయిలలో ప్రభుత్వ సంక్షమం అనేది నిర్వీర్యంగా మారే అవకాశం కలదు.

# అతిగా ఆహారం.. ఆరోగ్యానికి చేటు



అతిగా ఆహారం.. ఆరోగ్యానికి చేటు అని వైద్యులు సూచిస్తున్నారు. ఆహారం ఎక్కువగా తీసుకుంటే జీర్ణకోశానికి సంబంధించిన గ్యాస్ట్రో ఎంటరైటీస్, నాన్ గ్యాస్ట్రోఎంటరైటిస్ ఇబ్బందులు ఎక్కువగా వస్తాయని తెలుపుతున్నారు.కాస్త సమయం దొరికితే చాలు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని అనుకుంటాం. ఏదైనా మంచి హొటల్కు వెళ్లి స్పైసీ ఫుడ్, నాన్ వెజ్ బిర్యానీ ఆరగిద్దామని ప్లాన్ చేసుకుంటాం. అంతేనా.. దాంతో పాటు కేక్లు, స్వీట్లు, కూల్ డ్రింక్లు ఇలా పలు రకాల ఆహార పదార్థాలను లాగించేస్తాం. అయితే ఆహారం అతిగా తీసుకుంటే ప్రమాదమేనని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అర్ధరాత్రి దాటిన తర్వాత తీసుకునే ఆహారం ఆరోగ్యానికి చేటు చేస్తుందని హెచ్చరిస్తున్నారు.జబ్బులు ఇలా..ఆహారం ఎక్కువగా తీసుకుంటే జీర్ణకోశానికి సంబం ధించిన గ్యాస్ట్రో ఎంటరైటీస్, నాన్ గ్యాస్ట్రోఎంటరైటిస్ ఇబ్బ ందులు ఎక్కువగా వస్తాయి. ఆహారం కలుషితమైతే అక్యూట్ గ్యాస్ట్రో ఎంటరైటిస్ కు దారితీస్తుంది. దీని వల్ల వాంతులు, విరోచనాలు రావడమే కాక కాలేయం పనితీరు దెబ్బతింటుంది. దీంతో హైపటైటిస్-ఎ, హైపటైటిస్-సి, వైరల్ ఫీవర్ వంటివి దరిచేరుతాయి. అలాగే దీర్ఘకాలిక సమస్యలు వేధిస్తాయి. అంతేకాక ఫ్యాటీ లివర్, అధిక బరువు సమస్యలు దీర్ఘకాలికంగా ఇబ్బంది పెడుతాయి.తీసుకున్న ఆహారం ఖర్చు కావాలిమనం ఎన్ని కేలరీల ఆహారం తీసుకున్నప్పటికీ ఆ మొత్తం ఖర్చు కావాలి. అప్పుడే బరువు పెరగకుండా ఉంటుంది. చాలామంది వ్యాయామం చేయకపోవ డం వల్ల తీసుకున్న ఆహారం కేలరీల రూపంలో ఖర్చు కావడం లేదు. ఒక వ్యక్తికి సాధారణంగా రోజుకు 2వేల నుంచి 2,500 కేలరీల ఆహారం తీసుకుంటే సరిపోతుందని వైద్యులు సూచిస్తున్నారు.మిత ఆహారంతోనే మేలుమిత ఆహారమే మనిషిని ఆరోగ్యంగా ఉంచుతుంది. కొత్త సంవత్సరం కదా.. అని ఎక్కువగా ఆహారం, అల్కాహాల్ తీసుకోవద్దు. ఆయిల్ తక్కువ ఉన్న ఆహారమే తీసుకోవాలి.

# రేవంత్ పాలనలో పాలమూరు ప్రజలకు నిరాశే మిగిలింది



సంగారెడ్డి, జనవరి 04: రెండేళ్ల తర్వాత తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మెదక్ లోక్‌సభ సభ్యుడు ఎం. రఘునందన్ రావు జోస్యం చెప్పారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాత్రమే పాలమూరు ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. అసెంబ్లీలో చర్చలను వ్యక్తిగత దూషణలకు తావు లేకుండా సబ్జెక్టు మీదనే జరపాలంటూ అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఆయన సూచించారు. ఆదివారం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు ఐబీ గెస్ట్ హౌస్‌లో బీజేపీ నియోజకవర్గం ముఖ్య నేతల సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డితోపాటు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. శాసనసభలో పాలమూరు, కృష్ణా జలాలపై మాట్లాడకుండా ఒకరిపై ఒకరు తిట్టుకోవడానికే సరిపోతుందంటూ అధికార, విపక్ష పార్టీలపై మండిపడ్డారు. అసెంబ్లీలో బీఆర్ఎస్.. కాంగ్రెస్‌ను తిట్టడం, కాంగ్రెస్‌ను బీఆర్ఎస్ తిట్టడమే తప్పా.. చిత్తశుద్ధితో చర్చ జరగడం లేదన్నారు. వలసల జిల్లాగా ఉన్న పాలమూరుకు పదేళ్ల పాలనలో బీఆర్ఎస్, రెండేళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమి లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలమూరు బిడ్డగా సీఎం రేవంత్ రెడ్డి ఏదో చేస్తాడని నమ్మిన ప్రజలకు నిరాశే మిగిలిందని వ్యంగ్యంగా అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో రెండు పార్టీలు.. నష్టం చేస్తూనే ఉన్నాయన్నారు. ఈ రెండు పార్టీలకు విజన్ లేదని చెప్పారు. ప్రతి చేనుకు నీరు.. ప్రతి చేతికి పని లక్ష్యంతో బీజేపీ నదుల అనుసంధానం పేరిట దేశవ్యాప్తంగా కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం నువ్వెంత తిన్నవు, నేనెంత తినాలే అనే ధ్యాసలోనే ఉన్నారన్నారు. శాసన సభలో ఓ మంత్రి పవర్ ప్రజంటేషన్ ఇస్తే ప్రతిపక్ష నేత మరో ప్రజంటేషన్ ఇస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రజలను మభ్య పెట్టడమే తప్ప కృష్ణా జలాల పంపిణీ, పాలమూరు విషయంలో నాటి బీఆర్ఎస్‌కు నేటి కాంగ్రెస్‌కు తేడా లేదని వివరించారు. ఈ రెండు పార్టీల సీఎంలు పాలమూరు ప్రజలను వంచించి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశా రు. అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా 20 మంది ఎమ్మె ల్యేలు లేకపోవడం విడ్డూరమని ఎంపీ రఘునందన్ పేర్కొన్నారు.

# లొంగిపోతున్న మావోయిస్టులు కుటుంబాల్లో వెల్లివిరుస్తున్న ఆనందాలు



కరీంనగర్ జిల్లా : తండ్రి చనిపోయినా పోలీసుల నిఘా వలన ఆఖరి చూపునకు కూడా నోచుకోలేకపోయాడు. కనీసం తను పోయేముందైనా చిన్న కుమారుడిని ఃఒక్కసారైనా చూస్తానాః అని బాధ పడిన ఆ తల్లి హృదయం ఇప్పటికి కుదుటపడింది. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కంకణాల రాజిరెడ్డి డీజీపీ ఎదుట లొంగిపోయిన సమాచారం తెలియడంతో కిష్టంపేటలోని ఆయన కుటుంబ సభ్యుల్లో ఆనందం నెలకొంది. కరీంనగర్ జిల్లా లోని కాల్వశ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన కంకణాల బాల్‌రెడ్డి, వీరమ్మ దంపతుల చివరి సంతానం రాజిరెడ్డికి ముగ్గురు అన్నలు, ఇద్దరు అక్కలున్నారు. వీరిలో పెద్దన్న మల్లారెడ్డి చనిపోగా, మరో ఇద్దరు సోదరులు గ్రామంలో వ్యవసాయం చేసుకొని జీవిస్తున్నారు. తల్లి వీరమ్మ ప్రస్తుతం కుమారులు, కూతుళ్ల వద్ద ఉంటుంది. కాల్వశ్రీరాంపూర్‌లోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రాజిరెడ్డి 1985లో పదో తరగతి పూర్తి చేశారు. పార్టీతో ప్రయాణం ఇలా :పీపుల్స్‌వార్ సిద్ధాంతాలు, జననాట్య మండలి పాటలకు ఆకర్షితుడైన రాజిరెడ్డి 1992 నుంచి 1994 వరకు మిలిటెంట్‌గా పని చేశారు. పోలీసుల నిర్బంధం పెరగడంతో 1995లో పూర్తి స్థాయిలో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 1996 నుంచి 2001 వరకు పెద్దపల్లి, జమ్మికుంట, కాల్వశ్రీరాంపూర్ ఏరియా కమిటీ సభ్యుడిగా పని చేశారు. 2002-03 వరకు పెద్దపల్లి ఏరియా కార్యదర్శిగా 2004-06 వరకు మంథని ఏరియా కార్యదర్శిగా పని చేశారు. 2006లో జిల్లా కమిటీ సభ్యుడిగా కొనసాగుతూనే ఏటూరునాగారం, మహదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా వ్యవహరించారు. 2021 నుంచి జేఎంఎండబ్ల్యూపీ (జయశంకర్, మహబూబాబాద్, ములుగు, వరంగల్, పెద్దపల్లి) ఏరియా కమిటీ కార్యదర్శిగా పని చేస్తున్నారు. విశాఖపట్నం జిల్లా అరిలోవా ప్రాంతానికి చెందిన అడ్లూరి ఈశ్వరి అలియాస్ రాంకోను వివాహం చేసుకున్నారు. cసాంకేతిక పరిజ్ఞానం వినియోగం భారీగా పెరిగిన ప్రస్తుత పరిస్థితుల్లో మావోయిస్టులు పోరాటం చేయడం అసాధ్యం. లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం మంచి పునరావాసం కల్పిస్తోంది. అనారోగ్యం కారణంగా నేను లొంగిపోయా. మిగతా వారూ లొంగిపోయి ఎవరి బతుకు వారు బతకాలిc - రాజిరెడ్డి, మావోయిస్ట్‌మిగిలింది ఒక్కరే : మావోయిస్టు పార్టీలో పేరొందిన నేతలు లొంగిపోవడం, మరికొందరు ఎన్‌కౌంటర్‌లలో మృత్యువాత పడటంతో ఇన్నాళ్లు పెద్దపల్లి జిల్లా నుంచి ఇద్దరే మిగిలారు. అందులో తాజాగా కంకణాల రాజిరెడ్డి లొంగుబాటుతో మంథని మండలం శాస్త్రులపల్లికి చెందిన కేంద్ర కమిటీ సభ్యుడు మల్ల రాజిరెడ్డి మాత్రమే ఉన్నారు. రాజిరెడ్డి తల్లి, వీరమ్మ మాట్లాడుతూ, cనేను వృద్ధాప్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నాను. ఇన్నాళ్లు బతికున్న నాకు చిన్న కుమారుడిని చూడనుండటం ఆనందంగా ఉంది.c అని అన్నారు. ఇకపై కుటుంబంతో హాయిగా : మావోయిస్ట్?లు అంతా ఇలా లొంగిపోవడంతో వారి కుటుంబ సభ్యులు ఎంతో సంతోషిస్తున్నారు. ఉద్యమ బాట పట్టిన తమ పిల్లలు ఇన్నాళ్లకు జనజీవన స్రవంతిలో కలిసినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఇప్పటి వరకు లొంగిపోయిన మావోయిస్టులకు కొత్త జీవితం ప్రారంభించేందుకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుంది. అంతేకాకుండా కొంత డబ్బు ఇచ్చి వారి మనుగడకు సాయపడుతుంది. అందుకే లొంగిపోతున్నారు : ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి పోలీసుల అమరవీరుల దినోత్సవం రోజున ఇచ్చిన పిలుపు మేరకు వీళ్లంతా వచ్చి లొంగిపోయారు. 2025 నుంచి ఇప్పటి వరకు 509 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోవడానికి ప్రధాన కారణం 2026 మార్చి 31 వరకు కొత్త ప్రాంతాలకు వెళ్లాలని మావోయిస్టు పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయి. తెలియని ప్రాంతాలకు వెళ్లడం, నిత్యావసర వస్తువులు సరైన సమయంలో అందకపోవడం, కీలక నాయకులే లొంగిపోతున్న నేపథ్యంలో కిందిస్థాయి మావోయిస్టులు లొంగిపోయేందుకు ముందుకు వచ్చారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో నవీన్ రావును ప్రశ్నిస్తున్న సిట్ అధికారులు



హైదరాబాద్, జనవరి 04: ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో దర్యాప్తు వేగాన్ని సిట్ అధికారులు పెంచారు. ఈ కేసులో ఎమ్మెల్సీ నవీన్ రావును ఆదివారం సిట్ అధికారులు విచారిస్తున్నారు. దాదాపు నాలుగు గంటలుగా ఆయన విచారణ కొనసాగుతోంది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రత్యేక పరికరాలు (డివైజ్‌లు)లు ఉపయోగించి.. అప్పటి ప్రతిపక్షనేతలు, వారి కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయించారంటూ నవీన్ రావు పై ఆరోపణలు వెల్లువెత్తాయి. అంతేకాకుండా బీఆర్ఎస్ పార్టీలోని పలువురి అగ్రనేతలతో నవీన్ రావుకు దగ్గర సంబంధాలు ఉన్నట్లు సమాచారం. ఈ ట్యాపింగ్ కేసులో గత ప్రభుత్వంలో ఎస్ఐబీ అధికారులను ఈ నవీన్ రావు ఎలా ఉపయోగించుకున్నారనే అంశంపై ఆయనను సిట్ అధికారుల బృందం ప్రశ్నిస్తోంది. ఎక్కడెక్కడ పరికరాలు ఏర్పాటు చేసి.. ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడ్డారనే అంశంపై ఆయన నుంచి సిట్ అధికారులు కూపీ లాగుతున్నారు. అలాగే ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుతోపాటు ఇదే కేసులో అరెస్టయిన మాజీ ఎస్ఐబీ అధికారులతో ఉన్న సంబంధాల గురించి నవీన్ రావు నుంచి సిట్ అధికారులు ఆధారాలు సేకరిస్తు?న్నారు. ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసుల బాధితులైన పలువురు రాజకీయ నేతల స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మొదటి సారి నవీన్ రావు స్టేట్‌మెంట్‌ను సిట్ అధికారులు రికార్డు చేస్తున్నారు. నవీన్ రావు స్టేట్‌మెంట్ ఆధారంగా మరికొందరు బీఆర్ఎస్ ముఖ్య నేతలను సిట్ అధికారులను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# కొత్తగూడెంలో కేటీఆర్ పర్యటనను విజయ వంతం చెయ్యాలి




భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 4 : ఈ నెల 7న భద్రాద్రి జిల్లా కొత్తగూడెంలో జరిగే కేటీఆర్ సభను విజయవంతం చేయాలని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమానికి హాజరవుతున్న కేటీఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో మనం అనుకున్న దానికంటే ఎక్కువ వస్తానని సర్పంచులుగా గెలుచుకున్నామని, అని అది జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ మాలో వర్గ పోరు వల్లే మాకు తక్కువ స్థానాలు వచ్చాయని ప్రచారం చేసుకుంటున్నారని అది ముమ్మాటికి అసత్యమన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రతి గ్రామంలో కార్యకర్తలు బలమైన కేడర్ ఉందని అన్నారు. అదే స్ఫూర్తితో వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలని అన్నారు. కొత్తగూడెం, ఇల్లందు, అశ్వరావుపేట మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్ అయినందున 60 డివిజన్లు మనమే సొంతం చేసుకోవాలని అన్నారు. ఈ సన్నాహాక సమావేశంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు మచ్చ నాగేశ్వరరావు హరిప్రియ, భద్రాచలం ఇంచార్జ్ మానే రామకృష్ణ. రావులపల్లి రాంప్రసాద్. మాజీ గ్రంథాలయ చైర్మన్ దిండిగల రాజేందర్. మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతామహాలక్ష్మ. బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు సింధు తపస్వి, మాజీ ఎంపీపీ శాంతి, అన్వర్ పాషా ఉద్యమకారులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ఊరెళ్తున్నారా అయితే ఈ పని చేయాల్సిందే, జూ సజ్జనార్ హెచ్చరికలు





హైదరాబాద్, జనవరి 04:తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి వచ్చేసింది. నగరాల్లోని ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు అంతా తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు ప్రయాణమవుతున్నారు. అయితే పండుగ పూట ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే వారిని లక్ష్యంగా చేసుకుని దొం గలు పంజా విసిరే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ నగరవాసులను అప్రమత్తం చేశారు. ప్రజల భద్రత కోసం ట్విట్టర్ ఎక్స్ వేదికగా పలు కీలక సూచనలు జారీ చేశారు. కుటుంబంతో కలిసి కొన్ని రోజుల పాటు ఇల్లు విడిచి వెళ్తున్నట్లయితే.. ఆ విషయాన్ని మీ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో గానీ, బీట్ ఆఫీసర్‌కు గానీ తెలియజేయాలని కమిషనర్ కోరారు. ఇలా చేయడం వల్ల పోలీసులు తమ రెగ్యులర్ పెట్రోలింగ్‌లో భాగంగా మీ ఇల్లు ఉన్న వీధిపై ప్రత్యేక నిఘా ఉంచుతారని ఆయన తెలిపారు. ఆధునిక పోలీసింగ్ అంటే కేవలం నేరం జరిగిన తర్వాత స్పందించడం మాత్రమే కాదని.. నేరం జరగకుండా ముందే నిరోధించడం కూడా అని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రయాణంలో ఉన్నప్పుడు ఇంట్లో భారీగా నగదును గానీ, బంగారు ఆభరణాలను గానీ ఉంచవద్దని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. ఃమీ విలువైన వస్తువులను బ్యాంక్ లాకర్లలో లేదా ఇతర సురక్షితమైన ప్రదేశాలలో భద్రపరుచుకోండి. చిన్నపాటి అజాగ్రత్త దొంగలకు అవకాశంగా మారుతుందిః అని ఆయన సూచించారు. తాళం వేసి ఉన్న ఇళ్లను గుర్తించేందుకు దొంగలు కిటికీలు, గుమ్మాల వద్ద నిఘా పెడతారని అందుకే విలువైన వస్తువులు ఇంట్లో లేకపోవడమే ఉత్తమమని ఆయన స్పష్టం చేశారు. నేటి కాలంలో సీసీటీవీ కెమెరాలు భద్రతలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. వీలైతే మీ ఇళ్లకు నిఘా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, స్మార్ట్‌ఫోన్ ద్వారా వాటిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. అలాగే, ఇంటి బయట లైట్లు రాత్రంతా వెలిగేలా చూసుకోవడం వల్ల కూడా దొంగతనాలను అరికట్టవచ్చునని చెబుతున్నారు. ఇరుగుపొరుగు వారితో మాట్లాడి, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం ఇచ్చేలా సమన్వయం చేసుకోవాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని కమిషనర్ పేర్కొన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనా లేదా మీ కాలనీలో అనుమానాస్పద కదలికలు గమనించినా వెంటనే ఃడయల్ 100ః కు కాల్ చేయాలని కోరారు. పండుగ ఆనందం ఆవిరి కాకుండా ఉండాలంటే ఈ చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని ఆయన గుర్తుచేశారు. పోలీసులు నిరంతరం మీ భద్రత కోసం శ్రమిస్తున్నారని, నిశ్చింతగా పండుగ జరుపుకోవాలని సీపీ సజ్జనార్ సూచించారు.

# హైదరాబాద్‌లో గాలి పీల్చితే ప్రమాదమే! - దారుణంగా పడిపోతున్న వాయు నాణ్యత



హైదరాబాద్ : గాలిలో నాణ్యత పడిపోవడంలో హైదరాబాద్ నగరం దేశ రాజధాని ఢిల్లీతో పోటీ పడుతోంది. కొత్త ఏడాది తొలి రోజున పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 వరకు చేరుకుంది. ఇది థర్డ్ పార్టీ, గూగుల్ యాప్‌లు, పరికరాల ద్వారా నమోదవుతున్న సూచీల ప్రకారం లెక్క. కానీ సీపీసీబీ ఏర్పాటు చేసిన సూచీలలో మాత్రం కొత్త ఏడాది గరిష్ఠంగా 170 వరకే నమోదు కావడం గమనార్హం. సీపీసీబీ సూచించే కొలతల్లో కచ్చితత్వం లేదని కొందరు విశ్రాంత ప్రొఫెసర్లు చెబుతున్నారు. హైదరాబాద్? నగరంలోని 14 ప్రాంతాల్లో కాలుష్య నియంత్రణ మండలి ఏక్యూఐ పరికరాలను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా పీసీబీ గరిష్ఠ, కనిష్ఠ సూచీలను వెల్లడిస్తోంది. ఏక్యూఐ 100 దాటితే ముప్పు పొంచి ఉన్నట్లే అని చెబుతోంది. డిసెంబరులో హైదరాబాద్‌లో గరిష్ఠంగా పీసీబీ లెక్కల ప్రకారం ఏక్యూఐ 132 మాత్రమే ఉంది. థర్డ్ పార్టీ యాప్‌లలో నమోదైన ఏక్యూఐ 270 వరకు ఉండటం గమనార్హం. ఇంత వ్యత్యాసం ఉండకూడదని ఒక పక్క శాస్త్రవేత్తలు చెబుతున్నారు. గాలి నాణ్యతను యురోపియన్ ప్రమాణాల మేరకు కొలిచే మెషిన్ల ధర ఒక్కొక్కటి దాదాపు రూ.30 లక్షల వరకు ఉంటుంది. పీసీబీ వాడుతున్న పరికరాలు ఆ స్థాయిలో పని చేయలేవని పరిశోధకులు చెబుతున్నారు. మూడు రకాల గాలి కాలుష్యం : గాలిలో కాలుష్యాన్ని బయో, ఫిజికల్, కెమికల్ రియాక్టివ్‌లని మూడు రకాలుగా పరిగణనలోకి తీసుకుని నాణ్యతను కొలుస్తారు. గాలిలో తేమ, బ్యాక్టీరియా, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వంటి వ్యర్థాల వాసనలన్నీ మొదటి రకంలోకే వస్తాయి. సూక్ష్మ ధూళి కణాలను రెండో రకంలోకి తీసుకుంటారు. రసాయన ప్రభావం కల్గించే కార్బన్ డయాక్సైడ్, సల్ఫర్, మిథనాల్, నైట్రోజన్ ఆక్సైడ్, బెంజిన్ తదితరాలను కెమికల్ రియాక్టివ్‌లో తీసుకుంటారు. ఇవన్నీ ప్రమాణాలను దాటితే ప్రజలకు ఊపిరితిత్తుల వ్యాధులు, క్యాన్సర్ వంటివి సోకే ప్రమాదం ఉంటుంది. నిత్యం రోడ్డెక్కుతున్న 50 లక్షల వాహనాలు! : హైదరాబాద్‌లో దాదాపు 80 లక్షల వాహనాలుంటే రోజూ సగటున 50 లక్షల వరకు రోడ్డు మీదకు వస్తున్నాయి. వీటి నుంచి వెలువడే పొగ గాలి నాణ్యతను తీవ్ర ప్రభావితం చేస్తోంది. వీటితో పాటు భవన నిర్మాణాలు, చెత్తాచెదారం, మురుగు, పరిశ్రమల నుంచి వెలువడే ఘాటు వాసనలు వాయు నాణ్యతను మరింత క్షణింపచేస్తున్నాయి.

# ఆక్రమణలపై సమాధానం ఇవ్వండి కోదాడలో నిరుపేదలకు నోటీసులు




కోదాడ : కోదాడ పెద్ద చెరువును ఆక్రమించుకున్నారని, వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని పట్టణ పరిధిలోని సాయిబాబా థియేటర్ సమీపంలోగల వీధులలో రేకుల ఇల్లు, గుడిసెల వాసులు 372 మందికి రెవెన్యూ అధికారులు ఇటీవల నోటీసులు జారీచేశారు. చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు ఈ నోటీసులు ఇచ్చారు. దాంతో బాధితులు కంటిమీద కునుకు లేకుండా భయంభయంగా ఉంటున్నారు. ఈ క్రమంలో సోమవారం బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆ ప్రాంతంలో పర్యటించారు. అధికారుల నుంచి నోటీసులు అందుకున్న బాధితులకు గుండె ధైర్యం చెప్పి ఓదార్చారు. నోటీసులు అందుకున్న 372 మందిలో 200 మంది కూలీనాలీ చేసుకుని బతికే నిరుపేదలు ఉండటం గమనార్హం. తాము 50 ఏళ్ల నుండి ఇక్కడే జీవిస్తున్నామని, 40 గజాల స్థలంలో ఇల్లు కట్టుకొని పొట్ట కూటి కోసం కూలీపనులు చేస్తూ బతుకుతుంటే ఈ మాయదారి నోటీసులు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని వారు తమ గోడును వెళ్లబోసుకున్నారు. వేల గజాల ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, మా మీద ఈ జులుం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మమ్మల్ని చంపిన తర్వాతే మా ఇల్లు కూలగొట్టాలని మాజీ ఎమ్మెల్యే ముందు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని, మీకు అండగా నేనుంటానని బాధితులకు భరోసా ఇచ్చారు. బాధితులు ఆక్రమణదారులైతే ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఎలా ఇచ్చారని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. ఇంటి పన్ను, నీటి పన్ను, కరెంటు బిల్లులు చెల్లిస్తున్నప్పుడు ఈ విషయం ఎందుకు గుర్తుకురాలేదని అసహనం వ్యక్తంచేశారు.

# ఎల్లుండి ఆదిలాబాద్ బంద్




ఆదిలాబాద్ : ఎల్లుండి ఆదిలాబాద్ బంద్‌కు పిలుపు ఇచ్చారు. ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో సోయా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాణ్యత లేదని చూపుతూ గోడౌన్ ఇన్‌ఛార్జ్‌లు ఇప్పటికే కొనుగోలు చేసిన సోయా పంటను తిరిగి పంపిస్తున్నారు. దీంతో రైతులు ఆర్థికంగా తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారు .ఆదిలాబాద్ మార్కెట్ యార్డులో ఇప్పటివరకు 2,700 సోయా బస్తాలను రిటర్న్ చేసినట్లు సమాచారం. అంతేకాకుండా మరో మూడు లారీల్లో తీసుకొచ్చిన సోయా పంటను కూడా అధికారులు రిజెక్ట్ చేశామని చెబుతున్నారు. ఈ నిర్ణయాలతో రైతులు అయోమయంలో పడిపోయారు. రైతుల సమస్యలపై స్పందించిన బీఆర్ఎస్ పార్టీ, రైతులతో కలిసి కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని ప్రకటించింది. నాణ్యత పేరుతో రైతులను వేధించడం తగదని, తక్షణమే సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తోంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో జిల్లా వ్యాప్తంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.


# తాగుబోతు ఆటో డ్రైవర్ వీరంగం



హైదరాబాద్ : హైదరాబాద్‌లోని చాంద్రాయణగుట్టలో ఓ తాగుబోతు ఆటోడ్రైవర్ వీరంగం సృష్టించాడు. మద్యం మత్తులో ఉన్న అతని ఆటోను పోలీసులు సీజ్ చేయడంతో రెచ్చిపోయాడు. ఆటోలో నుంచి పామును తీసుకొచ్చి పోలీసులపై బెదిరింపులకు దిగాడు. పాతబస్తీ పరిధిలోని చాంద్రాయణగుట్ట చౌరస్తా వద్ద శనివారం రాత్రి ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ ఆటో డ్రైవర్‌ను ఆపి పరీక్షించగా రీడింగ్ 150 వచ్చింది. దీంతో ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు ఆటోను సీజ్ చేశారు. అప్పుడు తన సామగ్రి ఉందంటూ ఆటో వద్దకు వెళ్లిన డ్రైవర్.. వెంటనే అందులో నుంచి ఒక పామును తీసుకొచ్చాడు. దాన్ని చేతికి చుట్టుకుని పోలీసులను బెదిరిస్తూ హల్‌చల్ చేశాడు. అప్రమత్తమైన పోలీసులు అదును చూసి అతన్ని పట్టుకునేలోపే.. పాముతో సహా అక్కడి నుంచి పరారయ్యాడు.

# భోగాపురం ఎయిర్ పోర్ట్‌లో కీలక మైలురాయి

**అమరావతి, జనవరి 04:** భోగాపురంలో తొలి విమానం ల్యాండ్ కావడం ఎయిర్‌పోర్ట్ చరిత్రలో కీలక మైలురాయి అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఆదివారం భోగాపురం ఎయిర్ పోర్ట్‌లో తొలి విమానం ల్యాండింగ్ కావడంపై సీఎం చంద్రబాబు నాయుడు.. తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఏపీ విమానయాన రంగంలో మరో చరిత్రాత్మక ఘట్టం నమోదైందన్నారు. వ్యాలిడేషన్ ఫ్లైట్‌ను విజయవంతంగా పూర్తి చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్త రాంధ్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపా రు.ప్రాంతీయ అనుసంధానం (కనెక్టివిటీ) బలోపేతం అవుతుం దని.. ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధికి భారీగా ఊతమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు మద్దతు అందించిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ప్రజల సేవలకు విమానాశ్రయం సిద్ధమవుతోందని చెప్పారు. ఈ ఏడాది జూన్ నుంచి ఈ ఎయిర్ పోర్ట్ ద్వారా వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ ఎయిర్ పోర్ట్‌తో ఉత్తరాంధ్ర



అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యం కంటే మందే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తికానుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

విజయనగరం జిల్లా భోగాపురంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మితమవుతుంది. ఆదివారం ఈ ఎయిర్‌పోర్ట్‌లో న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక విమానం ల్యాండింగ్ అయింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ చైర్మన్‌తోపాటు పలువురు ఉన్నతాధికా రులు భోగాపురం ఎయిర్ పోర్టుఅబశ్రీశ్రీకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వీరికి జిల్లా ఉన్నతాధికారులతోపాటు విమానయాన సంస్థ అధికారులు ఘన స్వాగతం పలికారు. అత్యాధునిక టెక్నాలజీతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 96 శాతం ఎయిర్ పోర్ట్ పూర్తయిందని జీఎంఆర్ సంస్థ తెలిపింది. జూన్ 26వ తేదీన ఈ ఎయిర్ పోర్ట్‌ను ప్రారంభించనున్నారు.

# విద్య తెలుగు సంస్కృతి అభివృద్ధికి సీఎం చంద్రబాబు ప్రత్యేక చర్యలు

**గుంటూరు, జనవరి4:**మారిషస్‌లో తెలుగు సాహిత్యం, భాషను ప్రోత్సహించడంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు విశేష కృషి చేశారని మారిషస్ దేశాధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ వ్యాఖ్యా నించారు. చంద్రబాబు మారిషస్ వచ్చినపుడు దేశంలో విద్య, తెలుగు సంస్కృతి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునా ్నరని పేర్కొన్నారు. తెలుగు భాషాభివృద్ధి కోసం కృషి చేస్తోన్న సీఎం చంద్రబాబుకు హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు ధరమ్ బీర్ గోకుల్.ఇంగ్లీష్ భాష ఎక్కువగా వినియోగించడంతో తెలుగు వంటి ప్రాచీన భాషపై ప్రతికూల ప్రభావం చూపుతోందని అన్నారు. ఈ శతాబ్దం చివరి నాటికి ప్రపంచంలో సగానికి పైగా భాషలు అంతరించిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పూర్వీకుల నుంచి వచ్చిన మాతృభాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి విధిగా తీసుకోవాలని సూచించారు. చారిత్రాత్మక, విశిష్టమైన మూడో ప్రపంచ తెలుగు మహాసభలు గుంటూరు జిల్లాలో జరపడం అభినందనీయమని తెలిపారు. ఈ మహాసభల్లో తనకు ప్రసంగించే అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. గుంటూరులో మూడో ప్రపంచ తెలుగు మహాసభలు వైభవంగా కొనసాగుతోన్నాయి. ఇవాళ(ఆదివారం) ఈ సభలో పాల్గొని ప్రసంగించారు ధరమ్ బీర్ గోకుల్.ఇది ప్రతి దేశం బాధ్యత..తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో ఉగాది పండుగను మారిషస్‌లో ఘనంగా నిర్వహించుకుంటామని చెప్పుకొచ్చారు. మారిషస్‌లో జాతీయ



సెలవు దినంగా ప్రకటించి ఉగాది పండుగను చేసుకుంటున్నా మని వెల్లడించారు. భాష, సంస్కృతి కాపాడటం ప్రతి దేశం బాధ్యత మాత్రమే కాదని.. అవసరం కూడా అని సూచించారు. అచెంచలమైన ప్రపంచానికి మార్గదర్శిగా తెలుగు భాషను అందించారని వివరించారు. దేశంలో అత్యధికంగా మాట్లాడే మూడో భాషగా తెలుగు గుర్తింపు పొందిందని తెలిపారు. 50 దేశాల్లో తెలుగును ఎక్కువగా మాట్లాడుతుండటం భాషకు ఉన్న గొప్పదనానికి నిదర్శనమని చెప్పుకొచ్చారు. తెలుగు తమ సంస్కృతిలో అంతర్భాగంగా ఉందని తెలిపారు. ఇండియా, మారిషస్‌లను కలిపే సాంస్కృతిక బంధాలుగా తెలుగు ఉందని వివరించారు. ఈ మహాసభలు తెలుగు ప్రవాసాంధ్రులు, ఖండాల మధ్య అనుబంధాన్ని పెంపొందింపజేస్తుందని వెల్లడించారు ధరమ్ బీర్ గోకుల్. జాతీయ ఐక్యత పెరిగింది..'మహాసభలను ఘనంగా నిర్వహిస్తూ తెలుగుపై చూపుతోన్న అంకిత భావానికి ఆంధ్ర సారస్వత పరిష త్‌ను అభినందిస్తున్నా. ఈ మహాసభల్లో జరిగిన చర్చలు, ఫలితాలు ప్రపంచంలో తెలుగు గుర్తింపును బలపరుస్తాయి. భారత్, మారిషస్ దేశాలు పరస్పరం అసాధారణ నాగరికత అనుబంధం కలిగి ఉన్నాయి. భారత్, మారిషస్ దేశాలు సాంకేతిక అభివృద్ధిలో పరస్పరం సహకరించుకుంటు న్నాయి. ఇరుదేశాల మధ్య వైవిధ్యాన్ని పెంపొందిస్తే జాతీయ ఐక్యతను, పరస్పర అవగాహనను పెంపొందింపజేస్తాయి. మారిషస్ జాతీయ నిర్మాణంలో మారిషస్‌లోని తెలుగు సమాజం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది' అని వ్యాఖ్యానించారు ధరమ్ బీర్ గోకుల్ఆర్థిక అభివృద్ధిలో కీలకమార్పు.'మారిషస్ దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో కీలకమార్పు తీసుకురావడంలో తెలుగు సమాజం ఎంతో పాటుపడుతోంది. మారిషస్‌లో తెలుగు భాషను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ భాషగా గుర్తించి విద్యాలయాల్లో బోధిస్తున్నాం. ఏపీ నవంబర్ 1వ తేదీన ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని మారిషస్‌లో సాంస్కృతిక వేడుకగా నిర్వహించుకుంటారు. తెలుగు భాష విద్య సంస్కృతిని కాపాడటంలో మారిషస్ తెలుగు మహాసభ ముఖ్య పాత్ర పోషిస్తోంది. ప్రపంచంలో అత్యంత ఎత్తయిన 108 అడుగుల వేంకటేశ్వర స్వామి విగ్రహంతో ఆలయం మారిషస్‌లో ఉంది. మహత్తరమైన వేంకటేశ్వరస్వామి విగ్రహం ఆధ్యా త్మిక, భౌగోళికంగా ,భిన్న ఖండాల భక్తులను ఏకం చేస్తోంది' అని సూచించారు ధరమ్ బీర్ గోకుల్.

# భోగాపురం విమానాశ్రయంలో ప్రయాణాలపై కేంద్రమంత్రి క్లారిటీ

విజయనగరం, జనవరి4: భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయంలో తొలి విమానం దిగింది. ఆదివారం ఉదయం10:15 గంటలకు తొలి బిజినెస్ ఫ్లైట్ ల్యాండింగ్ అయింది. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో భోగాపురానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు చేరుకున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో 300 విమా నాలు దిగే సదుపాయం కల్పించింది. తొలి దశ నిర్మాణ పనులకు రూ.4,592 కోట్ల వ్యయం అయింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు.సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టికి ప్రతి రూపం భోగాపురం అంతర్జా తీయ విమానాశ్రయమని వ్యాఖ్యాని ంచారు.ఉద్విగ్నభరితమైన క్షణాలను అనుభవించానని తెలిపారు.



అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మీరు చేరుకున్నారనే మాట విమానంలో వినిపించే సరికి ఎంతో పులకించిపోయానని పేర్కొన్నారు. 96 శాతం విమానాశ్రయ పనులు పూర్తి అయ్యాయని తెలియచేయ టానికి ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు రామ్మోహన్ నాయుడువిమానాశ్రయ నిర్మాణం కోసం భూములు అందించిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పనులు పూర్తి ని చెప్పటం కోసమే ఈ రోజు టెస్ట్ ఫ్లైట్ డ్రైవ్ జరిగిందని వెల్లడించారు. జీఎంఆర్, మాన్సాస్ ఏరోస్పేస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ఈ అంతర్జాతీయ విమానాశ్రయంలో గేమ్ ఛేంజర్ కాబోతున్నాయని వివరించారు. ఏరోస్పెస్ ఎడ్యుసిటీతో అంతర్జాతీయ స్థాయిలో బహుళ ప్రయోజనాలు కలుగుతాయని పేర్కొన్నారు. భోగాపురం విమానాశ్రయాన్ని జూన్ నాటికి జాతికి అంకితం చేస్తామని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు.

# రౌడీమూకలపై ఉక్కుపాదం కఠిన చర్యలు చేపట్టిన ఏపీ పోలీసులు


**కృష్ణాజిల్లా, మచిలీపట్నం, జనవరి4:** కృష్ణాజిల్లాలోని మచిలీపట్న ంలో తాగుబోతుల ఆగడాలకు పోలీసులు గట్టి హెచ్చరిక ఇచ్చారు. మద్యం మత్తులో వీరంగం సృష్టించి ప్రజలకు ఇబ్బంది కలిగించిన యువకులపై పోలీసులు కఠినంగా వ్యవహరించారు. నిందితులను నడిరోడ్డుపై నడిపించుకుంటూ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.గణేశ్ భవన్ వద్ద వీరంగంపోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిన్న(శనివారం) రాత్రి మచిలీపట్నంలోని గణేశ్ భవన్ ప్రాంతంలో ముగ్గురు యువకులు మద్యం మత్తులో రెచ్చిపోయారు. పాదచారులపై దాడికి పాల్పడటమే కాకుండా.. సమీపంలోని సిటీ కేబుల్ ఆఫీస్‌పై కూడా దాడి చేశారు. దీంతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.ఈ ఘటనను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు సీరియస్‌గా తీసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆర్‌పేట సీఐ యేసుబాబు రంగంలోకి దిగారు. దాడికి పాల్పడిన ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకుని కఠినంగా చర్యలు రోడ్డుపై నడిపిస్తూ



స్టేషన్‌కు తరలింపునిందితులను సిటీ కేబుల్ ఆఫీస్ నుంచి కోనేరుసెంటర్ మీదుగా పోలీస్ స్టేషన్‌కు రోడ్డుపై నడిపించుకుంటూ పోలీసులు తీసుకెళ్లారు. అంతేకాకుండా, నిందితుల స్వస్థలమైన బలరామునిపేటలో కూడా రోడ్డుపై నడిపించారు. ఈ చర్యతో తాగుబోతులు, రౌడీ మూకలకు పోలీసులు స్పష్టమైన హెచ్చరిక ఇచ్చారు.కేసు నమోదు.. దర్యాప్తు కొనసాగింపఈ సందర్భంగా సీఐ యేసుబాబు మీడియాతో మాట్లాడారు. రౌడీ మూకలు, తాగుబోతులు, గంజాయి బ్యాచ్‌కు ఇది ఒక స్పష్టమైన హెచ్చరిక అని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే తాము ఎలాంటి సడలింపులు ఇవ్వమని వార్నింగ్ ఇచ్చారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సీఐ యేసుబాబు వెల్లడించారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షంచబోమని సీఐ యేసుబాబు స్పష్టం చేశారు.ప్రజల్లో మిశ్రమ స్పందనపోలీసుల చర్యపై ప్రజల్లో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. కొందరు ఇది సరైన హెచ్చరిక అని అభినందిస్తున్నారు. మరికొందరు కఠిన చర్యల వల్లే ఇలాంటి ఘటనలు తగ్గుతాయని అభిప్రాయపడుతున్నారు. మచిలీపట్నంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుదిట్టంగా వ్యవహరిస్తున్నారనే సంకేతంగా ఈ ఘటన నిలిచిందని ప్రజలు చెబుతున్నారు.

# రాయలసీమ లిఫ్ట్ పనుల నిలిపివేతపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు అసత్యం

**విజయవాడ, జనవరి4:** తెలంగాణ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులు నిలిపివేసిందన్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదని ఏపీ మంత్రి సవితపేర్కొ న్నారు. చంద్రబాబును ఓ కారణంగా చూపి తెలంగాణ రాజకీ యాలు నడుపుతూ లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నారని విమర్శ లు చేశారు. జగన్ మోహన్ రెడ్డి హయాంలో ఎలాంటి అనుమ తులు లేకుండా రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును నాటి ప్రభుత్వం చేపట్టిందని ప్రస్తావించారు. ఇవాళ(ఆదివారం) విజయవాడలో సవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనం తరం మీడియాతో మాట్లాడారు మంత్రి సవిత.జగన్ హయాంలో సీమకు రోజుకు మూడు టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా పనులు చేపట్టిందని గుర్తుచేశారు. నాటి సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్‌లో



కోర్టులో తెలంగాణ ప్రభుత్వం కేసులు వేసిందని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్జీటీతో సహా పలు స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసిందని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదులతో విచారించి అనుమతులు లేని కారణంగా పనులు నిలిపివేశారని పేర్కొన్నారు. 2020లోనే ఈ మేరకు ఎన్జీటీ, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందని చెప్పుకొచ్చారు మంత్రి సవిత.ఇది ముమ్మాటికీ జగన్ చేసిన తప్పిదమేనని విమర్శించారు. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాకముందే కేంద్రప్రభుత్వం ఈ ప్రాజెక్టు పనులు నిలిపివేసిందని అన్నారు. జగన్ రెడ్డి తప్పు చేసి ఆ బురద తమపై జల్లుతున్నారని ధ్వజమెత్తారు. ఆయన నీలి మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఏపీ నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో ఏ మాత్రం రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ప్రారంభించిన విధానం, అనుమతులు, పనుల నిలిపివేతపై ఆధారాలతో వాస్తవాలు త్వరలో బయటపెడతామని తేల్చిచెప్పారు. రాయలసీమకు తాగు, సాగునీరు కల్పించిన ఘనత చంద్రబాబుదేనని మంత్రి సవిత పేర్కొన్నారు.

# జగన్ అండ్ కో దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు

**ప్రకాశం, జనవరి4:** వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్థం లేని ఆరోపణలు చేయటం జగన్ అండ్ కో నేతల దిగజారుడు రాజకీయాలకు నిదర్శన మని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలో చేసిన అరాచకాలు అందరూ చూశారని చెప్పుకొచ్చారు.(ఆదివారం) ప్రకాశం జిల్లాలో మంత్రి డీబీవీ స్వామి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు డీబీవీ స్వామి.పోలీసులను అడ్డం పెట్టుకుని ఏపీలో జగన్ అండ్ కో ఏమైనా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పొదిలి ఘటనపై వెంటనే స్పందించామని తెలిపారు. ఆ ఎస్పైను వెంటనే ప్రభుత్వం వీఆర్‌కు పిలిచిందని అన్నారు. టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు వెళ్లి బాధితులను పరామర్శించారని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో మాట్లాడి ఈ ఘటనపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి.జగన్ హయాంలో దళితులపై దాడులు చేశారని ధ్వజమెత్తారు. ఈ ఘటనలు ప్రజలకు ఇంకా గుర్తున్నాయని చెప్పుకొచ్చారు. వెలిగొండకు డబ్బులు ఇవ్వలేదని వైసీపీ నేతలు ఇప్పుడు మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. జగన్ హయాంలో వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాకుండానే ప్రారంభిస్తుంటే చప్పట్లు ఎలా కొట్టారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ విషయంతో గతంలో మీరు మోసం చేశామని అంగీకరిస్తున్నట్లేనా అని నిలదీశారు. తమ ప్రభుత్వంలో ప్రోటోకాల్ ప్రకారమే అన్నీ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.



# జగన్ హయాంలో కోట్ల బిల్లులు కాజేశారు

**నెల్లూరు, జనవరి4:** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిపై మాజీ మంత్రి, తెలుగుదే శం పార్టీ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మాజీ మంత్రి కాకాణి తన గురించి పచ్చి అబద్దాలు మాట్లా డుతున్నారని మండిపడ్డారు. రూ.వంద కోట్లు తినేశారని తన గురించి మాట్లాడ తారా అని ఫైర్ అయ్యారు. ఆయనకు సిగ్గూ, శరం ఉంటే, రాజకీయ లక్షణాలు ఉంటే నిరూపించుకోవాలని ఛాలెంజ్ చేశారు. నెల్లూరు జిల్లా అంతటా రూ.వందల, కోట్ల పనులు జరిగితే, తాను రూ.వంద కోట్లు తిన్నానని అసత్యాలు మాట్లాడుతారా? అని దుయ్యబట్టారు. (ఆదివారం) నెల్లూరు జిల్లాలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.జిల్లాలో ఇరిగేషన్ పనులు జరగకుండానే తాను బిల్లులు వసూల్ చేసుంటే నిరూపించాలని సవాల్ విసిరారు. సిగ్గుతో ఆయన తలదించుకోవాలని విమర్శించారు. వైసీపీ హయాంలో జిల్లాలో ఎలాంటి పనులు చేయకుండానే, రూ.కోట్లు తినేశారని ఆరోపణలు చేశారు. జగన్ హయాంలో చేసిన పనులను కాకాణి నిరూపించాలని బహిరంగంగా తాను సవాల్ విసిరితే తన మీద ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. సిగ్గూ, శరం లేకుండా మాట్లాడుతారా..?, కాకాణి కంటే సిగ్గులేదని... వారి పత్రికకైనా సిగ్గు ఉండాలి కదా..? అని ఎద్దేవా చేశారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.కాకాణి కండీషన్ బెయిల్‌పై ఉన్నావనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.కాకుటూరులో శివాలయం భూములపై కాకాణి తనపై ఆరోపణలు చేస్తే, వాస్తవాలు నిరూపించానని ప్రస్తావించారు. ఆయన మాత్రం ఈ విషయంలో నవ్వుల పాలయ్యారని విమర్శలు చేశారు. ఇరిగేషన్ శాఖలో రూ.150 కోట్లు తినేశావని ఆరోపించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.చివరిలో తాము ఆ బిల్లులు ఆపేశామని గుర్తుచేశారు. పనులు చేయకుండానే ఆ నగదు స్వాహా చేశావని... ఒకే పనికి మూడు, నాలుగు శాఖల నుంచి బిల్లులు ఎందుకు పెట్టారని ప్రశ్నల వర్షం కురిపించారు. ఏపీ సార్వత్రిక ఎన్నికలకు ఒక్క రోజు ముందు... కాకాణి అల్లుడు ఓ కంపెనీకి సీఈఓ అయిపోయారని ఎద్దేవా చేశారు. ఆ కంపెనీ పేరుతో భూములు కొట్టేశారని ఆరోపించారు. కాకాణి తన గురించి అనవసరంగా మాట్లాడుతున్నావని ధ్వజమెత్తారు. బైరటీస్‌తో ఎన్నో కోట్లు అవినీతికి తెరదీశావని మండిపడ్డారు. ఆరితేరిన దొంగల ముఠా వైసీపీలోనే ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సెటైర్లు గుప్పించారు.



# ఇలాంటి ఘటనలపై నిర్లక్ష్యం వహిస్తే ఎవరినీ ఉపేక్షంచేది లేదు

**అనకాపల్లి జిల్లా, జనవరి4:** అచ్యుతాపురం సెజ్‌లో నిన్న జరిగిన అగ్నిప్రమాదం దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. రాంబిల్లి మండలం, అచ్యుతాపురం, ఏపీఎస్‌ఈజడ్‌లో సాయీ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద(శనివారం) భారీ అగ్ని ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ సంఘటన స్థలాన్ని హోంమంత్రి అనిత, యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రమాదం ఎలా జరిగిందో కంపెనీ ప్రతినిధులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈక్రమంలో సాయీ కెమికల్ ఇండస్ట్రీస్ కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు హోంమంత్రి అనిత.కంపెనీలో ఇన్ని ట్యాంకులు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. అనంతరం హోంమంత్రి అనిత మాట్లాడారు. నిన్న దురదృష్టకరమైన సంఘటన జరిగిందని వెల్లడించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు తక్షణమే స్పందించారని తెలిపారు. ఫైర్ సేఫ్టీ అధికారులు ప్రమాద ఘటన స్థలానికి వెంటనే చేరుకొని మంటలు అదుపు చేశారని చెప్పుకొచ్చారు. అధికారులు స్థానిక ఎమ్మెల్యే హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారని అన్నారు. రెండు రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. కంపెనీ ప్రతినిధులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి ఘటనల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎవరినీ ఉపేక్షంచేది లేదని హోంమంత్రి అనిత వార్నింగ్ ఇచ్చారు.



# ఎయిర్ పోర్ట్‌పై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు

**న్యూఢిల్లీ, జనవరి 04:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మరోసారి మండిపడ్డారు. భోగాపురం ఎయిర్‌పోర్టుపై మాట్లాడే అర్హత ఆయనకు లేదని వైఎస్ జగన్‌కు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు ఏదో సహాయ సహకారాలు అందించినట్లు మాట్లాడుతున్నార ంటూ ఆయనపై విజయనగరం ఎంపీ కలిశెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో భోగాపురం ఎయిర్ పోర్ట్‌పై కోర్టు వెళ్తామంటూ మీరు అడ్డుకుంటామన్న సందర్భంగా లేదా అని వైఎస్ జగన్‌ను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు.జగన్‌కి మతిమరుపు ఉండొచ్చు.. కానీ విజయనగరం ప్రజలతోపాటు అధికారులకు జగన్ చేసిన ఈ వ్యాఖ్య లు ఇంకా గుర్తున్నాయని పేర్కొన్నారు. గతంలో సీఎం చంద్రబాబు హయాంలో భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు శంకుస్థాపన జరిగే.. ప్రస్తుతం ప్రారంభమవుతుందన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌పై వైఎస్ జగన్ చేసిన ట్వీట్‌ను ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ప్రస్తావించారు.



# అస్సాం స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా ప్రియాంక గాంధీ

**అస్సాం :** కాంగ్రెస్ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. అస్సామ్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ పార్టీ అగ్రనాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీకి కీలక బాధ్యతలు అప్పగించింది( దీంతో ఆమె.. అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పర్యవేక్షంచే స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షురాలిగా నియమితులయ్యారు. గతంలో ఉత్తర్ ప్రదేశ్ బాధ్యతల నుంచి తప్పుకున్న తర్వాత ప్రియాంకకు లభించిన తొలి సంస్థాగత బాధ్యత ఇదే కావడం విశేషం. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ.వేణుగోపాల్‌ఉత్తర్వులు జారీచేశారు. ప్రియాంక కమిటీలో లోక్‌సభ సభ్యులు ఇమ్రాన్ మసూద్, సప్తగిరి శంకర్, సిరివెల్ల ప్రసాద్‌లు మెంబర్స్‌గా ఉన్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖరారు, ఎన్నికల ముందు జరగాల్సిన అంతర్గత సంప్రదింపులు వంటి వాటిని ఈ కమిటీ నిర్వహించనుంది. అస్సామ్‌తో పాటు 2026లో ఎన్నికలు జరగనున్న మరో మూడు రాష్ట్రాలు, ఓ కేంద్రపాలిత ప్రాంతానికీ ఛైర్మన్లను నియమించింది ఏఐసీసీ. అందులో భాగంగా పశ్చిమ్ బెంగాల్ స్క్రీనింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఆ పార్టీ సీనియర్ నేత బీకే.హరిప్రసాద్‌కు బాధ్యతలు



అప్పగించింది. ఇక.. కేరళ బాధ్యతలను రాజ్యసభ మాజీ సభ్యులు మధుసూదన్ మిస్త్రీకి(బీ తమిళనాడు, పుదుచ్చేరిలకు ఛత్తీస్‌గఢ్ మాజీ ఉప ముఖ్యమంత్రి త్రిభునేశ్వర్ సారన్ సింగ్ దేవ్‌లకుఅప్పగిస్తూ పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. అస్సామ్‌లో గత ఎన్నికల్లో(కాంగ్రెస్‌కు ఆశించిన స్థాయి ఫలితాలు రాలేదు. ఈ నేపథ్యంలో కొత్త ఎత్తుగడలో భాగంగా ఆ రాష్ట్రంలో జయకేతనం ఎగురవేసే దిశగా ప్రియాంక గాంధీకి బాధ్యతలు అప్పగించింది అధిష్ఠానం. ఆ రాష్ట్రంలో మొత్తం 126 స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఈ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయంపై కన్నేసింది బీజేపీ(దీజీూ) నేతృత్వంలోని ఎన్డీయే(చీణూ) కూటమి. అయితే.. ఎన్డీయే కూటమికి పోటీగా కాంగ్రెస్(జశీఅస్త్రతీవం పార్టీ.. ఏఐయూడీఎఫ వంటి ప్రాంతీయ పార్టీలతో కలసి బరిలోకి దిగనుంది. ఈ నేపథ్యంలో ప్రియాంక గాంధీకి స్క్రీనింగ్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# త్రిసూర్ రైల్వే స్టేషన్‌లో భారీ అగ్నిప్రమాదం వందలాది బైకులు దగ్ధం

**కేరళ :** కేరళలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. త్రిసూర్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఆదివారం ఉదయం జరిగిన ఈ ప్రమాదంతో పార్కింగ్ ఏరియాలో ఉన్న వందలాది బైకులు దగ్ధమయ్యాయి. ప్రమాద సమయంలో ఆ పెయిడ్ పార్కింగ్ షెడ్‌లో సుమారు 600కు పైగా మోటార్ సైకిళ్లు ఉన్న ట్టు సమాచారం(ఓ విద్యుత్ తీగ బైక్‌లకు తగలడంతో ప్రమాదం చెలరేగిందని



ప్రాథమికంగా నిర్ధారణ అవుతోంది. తొలుత రెండు మోటార్ సైకిళ్లలో ఈ మంటలు చెలరేగి.. ఆ తర్వాత వేగంగా పార్కింగ్ ప్రాంతమంతా వ్యాపించినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో పార్కింగ్ ప్లేస్‌లో ఉన్న సుమారు 500కి పైగా బైకులు కాలి బూడిదైనట్టు సమాచారం. ఈ ఘటనలో పార్కింగ్ షెడ్ సహా రైల్వే స్టేషన్ రెండో గేటు వద్దనున్న టికెట్ కౌంటర్, ఆగి ఉన్న ఓ తనిఖీ వాహనం దగ్ధమయ్యాయి. అయితే.. అక్కడి వారు వెంటనే అప్రమత్తమై పరుగులు తీయడంతో ఎలాంటి ప్రాణ నష్టమూ వాటి ల్లలేదు.సమాచారం అందుకున్న అగ్నిమాపక బృందాలు.. ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలను అదుపు చేశాయి. ఈ ప్రమాదంపై పోలీసులు, రైల్వే అధికారులు దర్యాప్తు కొనసా గిస్తున్నట్టు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకునే దిశగా విచారణ చేపట్టినట్టు ఆ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కే.రాజన్ వెల్లడించారు. ప్రమాదానికి సంబంధించి.. వెంటనే నివేదిక సమర్పించాలని త్రిసూర్ నగర పోలీస్ కమిషనర్‌ను కోరినట్టు ఆయన చెప్పారు.

# ఎప్పటికీ మాదే అధికారం అనుకోవద్దు బీఎంసీ మేనిఫెస్టో విడుదల చేసిన ఠాక్రే బ్రదర్స్

**ముంబై:** అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, ఎప్పటికీ తామే అధికారంలో ఉంటామని బీజేపీ అనుకుంటే పొరపాటని మహారాష్ట్ర నవనిర్మాణ సేన (వీచీూ) చీఫ్ రాజ్ ఠాక్రే అన్నారు. మహారాష్ట్రను యూపీ, బిహార్‌లా మార్చాలనుకుంటున్నారని విమర్శించారు. మహారాష్ట్ర ఈ దేశానికి దిశానిర్దేశం చేస్తుందని చెప్పారు. పశ్చిమబెంగాల్‌లో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు వెళ్లిన బీజేపీ ఇప్పుడు మహారాష్ట్రలో పోటీ లేకుండా అభ్యర్థులను గెలిపించుకోవడంపై ఏం చెబుతుందని ప్రశ్నించారు. బ్రిహాన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (దీమీూ) ఎన్నికల మేనిఫెస్టోను తన సోదరుడు, శివసేన (ఖదీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి ఆదివారంనాడిక్కడ ఆయన విడుదల చేశారు. బీజేపీ, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకరపై ఈ సందర్భంగా ఠాక్రే సోదరులు విమర్శలు గుప్పించారు.అసెంబ్లీ చైర్మన్‌గా ఉన్న రాహుల్ నార్వేకర్ బహిరంగంగానే అభ్యర్థులను, ఓటర్లను బెదిరించడం దిగ్భ్రాంతికి కలిగించినట్టు ఉద్ధమ్ థాకరే తెలిపారు. స్పీకర్‌పై



వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నేతల సెక్యూరిటీ తీసేయాలని అధికారులకు ఆయన తెలిపారని, ఆయనకు అసెంబ్లీలో అధికారం ఉందే కానీ, బయట లేదని చెప్పారు. అభ్యర్థులను పోటీలేకుండా ఎన్నుకోవడం ద్వారా ఓటర్ల హక్కులను నార్వేకర్ కొల్లగొట్టారని, ఆయనపై కేసు నమోదు చేయాలని అన్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రాంతాల్లో ఉపఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.మోదీతో రాజీలేదు.ప్రధాని నరేంద్ర మోదీపై ఉద్ధవ్ ఠాక్రే విమర్శలు గుప్పించారు. ఃఃఇది ముఠా పాలనే కానీ, ప్రజాస్వామ్యం కాదు. ఓట్ చోరీకి పాల్పడుతుంటే రెడ్‌హ్యాండ్‌గా పట్టుకున్నాం. ఇప్పుడు అభ్యర్థులను తస్కరిస్తున్నారు. మేము మాత్రం మోదీతో రాజీపడే ప్రసక్తే లేదు. రిటర్నింగ్ అధికారుల కాల్ రికార్డులన్నీ మాకు చూపించాలని ఎన్నికల కమిషన్‌ను మేము సవాలు చేస్తున్నాంః అని ఠాక్రే అన్నారు.

# క్వారీలో భారీ పేలుడు ఇద్దరు మృతి

**ఒడిశా :** ఒడిశాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ధెంకనాల్ జిల్లాలోని ఓ క్వారీలో భారీ పేలుడు సంభవించడంతో ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పలువురు కార్మికులు గాయపడి శిథిలాల కింద చిక్కుకున్నారు. వీరిని రక్షంచేందుకు సహాయక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.మోతంగా పీఎస్ పరిధిలోని గోపాల్‌పూర్ గ్రామ సమీపంలో ఓ రాతి క్వారీలో శనివారం రాత్రి కార్మికులు.. డ్రిల్లింగ్, మైనింగ్ పనులు చేస్తున్న సమయంలో భారీ పేలుడు సంభవించింది. దీంతో అక్కడి కొండచరియలు విరిగిపడ్డాయి. ఈ



ఘటనపై సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సహా ఒడిశా డిజాస్టర్ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బృందాలు, డాగ్ స్క్వాడ్ అక్కడకు చేరుకున్నాయి. భారీ శిథిలాల మధ్య చిక్కుకున్న పలువురిని రక్షంచేందుకు సహాయక చర్యలు ముమ్మరం చేశారు అధికారులు. ఆధునిక యంత్రాల సాయంతో వారిని సురక్షతంగా బయటకు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు.. ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్న అధికారులు.. ప్రజలెవరూ అటువైపు రాకుండా పోలీస్ సిబ్బంది గస్తీ కాస్తున్నారు.ఇక.. ధెంకనల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ ఈశ్వర్ పాటిల్ సహా ఎస్పీ అభినవ్ సోంకర్‌లు ఘటనా స్థలంలోనే ఉంటూ సహాయక చర్యలను పర్యవేక్షస్తున్నారు. పేలుడు కారణంగానే కొండచరియలు విరిగిపడ్డాయని స్థానికులు చెబుతున్నా.. అసలు కారణాలను తెలుసుకునే దిశగా దర్యాప్తు చేపట్టినట్టు వారు తెలిపారు.అయితే.. పేలుడు జరిగిన ప్రాంతంలో అక్రమంగా మైనింగ్ నిర్వహించడం చర్చనీయాంశమైంది. వాస్తవానికి ఈ ప్రాంతంలో బ్లాస్టింగ్‌కు అనుమతి లేదని పేర్కొంటూ లీజుదారునికి 2025 సెప్టెంబర్ 8న ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలుస్తోంది. అయినప్పటికీ.. నిబంధనలను ఉల్లంఘించి అక్కడ బ్లాస్టింగ్ కొనసాగించారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం- ప్రజల శ్రేయస్సు, భద్రతకు మా మద్దతు

**రాజస్థాన్** వెనెజువెలాలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారత్ తెలిపింది. అమెరికా దాడులు, తదితర పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. వెనెజువెలా ప్రజల శ్రేయస్సు, భద్రతకు భారత్ తన మద్దతు కొనసాగిస్తుందని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వివరించిందిఃవెనిజువెలాలో ఇటీవల జరిగిన పరిణామాలు తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. పరిస్థితి ఎలా మారుతుందో మేం దగ్గరగా గమనిస్తున్నాం. వెనిజువెలా సంక్షభంలో భాగమైన అన్ని పక్షలు చర్చలు, దౌత్య మార్గాలను ఆశ్రయించాలి. వెనిజువెలా ప్రజల భద్రత, సంక్షమానికి భారత్ మద్దతు ఇస్తోంది. ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనేలా సమస్యలను సంభాషణల ద్వారా, శాంతియుతంగా పరిష్కరి ంచుకోవాలని అన్ని పక్షలను కోరుతున్నాంః అని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. కారకాస్?లోని భారత రాయబార కార్యాలయం ప్రవాస భారతీయులతో సంప్రదింపులు జరుపుతోందని విదేశాంగ శాఖ పేర్కొంది. సాధ్యమైన సహాయాన్ని అందించేందుకు రాయబార కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపింది.అనవసర ప్రయాణాలు వద్దుభారతీయులకు విదేశాంగ శాఖ హెచ్చరిక జారీ చేసింది. వెనెజువెలాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో, శనివారం కీలక సూచనలు జారీ చేసింది. వెనెజువెలాకు అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారించాలని భారతీయ పౌరులను కోరింది. అలాగే ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని సూచించింది.



కారాకాస్‌లోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులో ఉండాలి తెలిపిందిమదురో వెంటనే విడుదల చేయాలి : చైనావెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను వెంటనే విడుదల చేయాలని అమెరికాను చైనా కోరింది. వెనెజువెలా ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రక్రియను ఆపాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని అమెరికాకు బీజింగ్ సూచించింది. అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలు, ప్రాథమిక నిబంధనలను, ఐరాస చార్టర్ సూత్రాల్ని స్పష్టంగా ఉల్లంఘించడమేనని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. లాటిన్ అమెరికా, కరేబియన్ లలో శాంతి, భద్రతలకు ముప్పు కలిగించే అమెరికా ఆధిపత్య ప్రవర్తనను చైనా గట్టిగా వ్యతిరేకిస్తుందని పేర్కొంది. అమెరికా నిర్ణయాన్ని ప్రమాదకర ఉదాహరణగా అభివర్ణించిన ఐరాస సోమవారం భద్రతా మండలి సమావేశం కావాలని కోరింది.మదురోను బంధించిన అమెరికా ఇప్పటికే ఆయనను న్యూయార్క్?ను తరలించింది. న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కేంద్రానికి (డీఈఏ) మదురోను తరలించారు. మదురో చేతులకు సంకెళ్లతో ఉన్న దృశ్యాలను అమెరికా విడుదల చేసింది. అందులో మదురోను ఇద్దరు అదికారులు డీఈఏ తరలిస్తున్నట్లుగా ఉంది. తర్వాత మదురోను న్యూయార్క్?లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (ఎండీసీ)కు తరలించనున్నట్లుగా తెలుస్తోంది.మరోవైపు వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌ను నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీం కోర్టు ప్రకటించింది. ప్రభుత్వ పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, వామపక్ష గెరిల్లా నాయకుడు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన డెల్సీ రోడ్రిగ్స్. ఆమె 1969లో వెనెజువెలా రాజధాని కారకాస్‌లో జన్మించారు. మదురో ప్రభుత్వంలో ఆమె కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షురాలి స్థానంతో పాటు ఆర్థిక, చమురు మంత్రిత్వ శాఖల మంత్రిగా కొనసాగారు. వెనెజువెలాలోని చమురు కోసం ట్రంప్ సుంకాల విధించిన వేళ దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో ఆమె కీలకపాత్ర పోషించారు. మదురోకు విశ్వసనీయురాలిగా పేరు తెచ్చుకున్నారు.

# ఎర్రకోట పేలుళ్లు- ఘోస్ట్ సిమ్ కార్డులు వాడిన వైట్ కాలర్ టెర్రరిస్టులు


**ఎర్రకోట :** నవంబర్ 10 ఎర్రకోట పేలుడు కేసులో కీలక విషయం వెల్లడైంది. వైట్? కాలర్? ఉగ్ర మాడ్యూల్‌లోని ముష్కర డాక్టర్లు ఘోస్ట్ సిమ్‌కార్డులను ఉపయోగించారని దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఘోస్ట్ సిమ్‌కార్డులు, ఎన్‌క్రిప్టెడ్ యాప్‌లతో ఉగ్ర డాక్టర్లు పాకిస్థానీ హ్యాండ్లర్లతో సంప్రదింపులు జరిపినట్లు తేల్చారు. వాట్సాప్, టెలిగ్రామ్, సిగ్నల్ వంటి యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సేవలను ఫోన్లలోని యాక్టివ్, ఫిజికల్ సిమ్



కార్డులకు నిరంతరం లింక్ చేయాలని ఇటీవల టెలి కమ్యూనికేషన్స్ విభాగం ఆదేశించింది. దాని ఆధారంగా దర్యాప్తు చేయగా ఈ విషయం బయటపడ్డట్లు ఎన్?ఐఏ తెలిపింది. ముజమ్మిల్ గనై, అదీల్ రాథర్ వంటి అరెస్టైన ఉగ్ర వైద్యులు సహా ఆత్మాహుతి చేసుకున్న డాక్టర్ ఉమర్‌ఉన్ నబి రెండు నుంచి మూడు ఫోన్లను కలిగి ఉన్నారని వివరించింది. నకిలీ ఆధార్ కార్డులను ఉపయోగించి సిమ్‌లు జారీ చేసిన ఒక రాకెట్టును అరెస్టు చేసినట్లు వెల్లడించింది. ఫోన్‌లో భౌతిక సిమ్ లేకుండా మెసేజింగ్ యాప్‌లను ఉపయె ాగిస్తూ, ఇంటర్నెట్‌లో బాంబు తయారీ వంటివి నేర్చుకున్నారని ఎన్ఐఏ అధికారులు తెలిపారు.

# లక్ష మంది డ్రోన్ సైనికులతో స్పెషల్ ఫోర్స్‌శత్రువుల వెన్నులో వణుకు పుట్టించే భారత్

**రాజస్థాన్ :** భారత సైన్యం తన రూపురేఖలను పూర్తిగా మార్చుకు ంటోంది. భవిష్యత్తులో జరిగే ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు సరికొత్త అస్త్రశస్త్రాలతో సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా సైన్యం చరిత్రలోనే ఎప్పుడూ లేని విధంగా అతిపెద్ద మార్పునకు శ్రీకారం చుట్టింది. ఆధునిక యుద్ధ తంత్ర ంలో భాగంగా ఏకంగా లక్ష మందికి పైగా ఃడ్రోన్ ఆపరేటర్లఃతో ఒక భారీ మానవ సైన్యాన్ని తయారు చేసింది. అంతేకాదు, శత్రువుల స్థావరాలను ధ్వంసం చేసేందుకు ఃభైరవ్ః పేరుతో ఒక కొత్త స్పెషల్ ఫోర్స్‌ను రంగంలోకి దించింది. ఈ కొత్త దళం ఆధునిక సాంకేతికతతో శత్రువులను హడలెత్తించడానికి సిద్ధంగా ఉంది.భైరవ్, ఇది సామాన్య దళం కాదుఈ కొత్త ఃభైరవ్ః దళం ఏర్పాటు వెనుక భారీ వ్యూహం ఉంది. ఇది సాధారణ దళానికి, పారా స్పెషల్ ఫోర్సెస్‌కు మధ్య వారధిలా పనిచేస్తుంది. ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల వినియోగం కీలకంగా మారింది. అందుకే ఈ దళంలోని ప్రతి సైనికుడికి డ్రోన్లను ఆపరేట్ చేయడంలో, వాటిని యుద్ధంలో వాడటంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. వీరు శత్రువుల భూభాగంలోకి చొరబడి, వారి స్థావరాలను డ్రోన్ల సాయంతో కచ్చితత్వంతో దెబ్బకొట్టగలరు. అత్యంత వేగంగా, దూకుడుగా దాడులు చేయడం వీరి ప్రత్యేకత. వ్యూహాత్మక లోతుల వరకు వెళ్లి ఆపరేషన్లు చేయగల సత్తా వీరికి ఉంది.ఇప్పటికే 15 బెటాలియన్లు రెడీఆర్మీ హెడ్ క్వార్టర్స్ ఆదేశాల మేరకు ఈ దళాల ఏర్పాటు వేగంగా జరుగుతోంది. ఇప్పటికే సుమారు 15 భైరవ్



బెటాలియన్లను భారత సైన్యం సిద్ధం చేసింది. వీటిని రెండు సరిహద్దుల్లోని (పాక్, చైనా) వివిధ కీలక ప్రాంతాల్లో మోహరించారు. భవిష్యత్తులో వీటి సంఖ్యను 25కు పెంచాలని సైన్యం లక్ష్యంగా పెట్టుకుంది. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న యుద్ధాలను, హైబ్రిడ్ వార్‌ఫేర్ సవాళ్లను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.ఃసన్స్ ఆఫ్ ది సాయిల్ః, ఎడారి వీరులు ప్రస్తుతం రాజస్థాన్ ఎడారి ప్రాంతంలో ఈ దళం కఠోర శిక్షణ తీసుకుంటోంది. ఇక్కడ ఒక ఆసక్తికరమైన విధానాన్ని అమలు చేశారు. ఃసన్స్ ఆఫ్ ది సాయిల్ః అనే కాన్సెప్ట్‌తో స్థానికులకే పెద్దపీట వేశారు. రాజస్థాన్ ఎడారి ప్రాంతం, అక్కడి వాతావరణం, భాష, భౌగోళిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న స్థానిక యువకులను ఈ బెటాలియన్‌లో ఎక్కువగా చేర్చుకున్నారు. వీరిని ఃడెజర్ట్ ఫాల్కన్స్ః అని కూడా పిలుస్తున్నారు. రాజస్థాన్ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీకగా వీరు నిలుస్తారని అధికారులు చెబుతున్నారు. సదరన్ కమాండ్ పరిధిలోని ఎడారిలో వీరు స్వతంత్రంగా ఆపరేషన్లు చేయగలరు.అఖండ్ ప్రహార్‌లో సత్తా చాటారుగడిచిన ఐదు నెలలుగా వీరు అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించి శిక్షణ పొందుతున్నారు. ఇటీవల జరిగిన ఃఅఖండ్ ప్రహార్ః విన్యాసాల్లో వీరి సామర్థ్యాన్ని పరీక్షంచారు. సదరన్ ఆర్మీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ సమక్షంలో వీరు తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించారు. టెక్నాలజీ, శారీరక దారుఢ్యం, తెలివితేటల కలయికగా ఈ దళం రూపుదిద్దుకుంది. ఈ ఏడాది జనవరి 15న జైపూర్‌లో జరగనున్న ఆర్మీ డే పరేడ్‌లో ఈ భైరవ్ దళం తొలిసారిగా కవాతు చేయనుంది.

# మోదీజీ ట్రంప్ చేసినప్పుడు మీరెందుకు చేయలేరు వెనెజువెలా ఘటనపై ఒవైసీ రియాక్షన్!

**హైదరాబాద్ :** వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించిన ఘటనపై ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. వెనెజువెలాలో సైనిక చర్యలు చేపట్టి అక్కడి అధ్యక్షుడినే బంధించినప్పు డు.. మీరు పాకిస్థాన్‌కు వెళ్లి 26/11 ఉగ్రదాడికి పాల్పడిన మాస్టర్‌మైండ్స్‌ను



పట్టుకురావచ్చు కదా అని ప్రధాని మోదీని ఉద్దేశించి అన్నారు. ట్రంప్ చేసినప్పుడు మీరెందుకు చేయలేరని ప్రశ్నించారు. మోదీజీ.. ముంబై దాడులకు కుట్రలు పన్నిన క్రూరులు.. అది మసూద్ అజర్ అయినా సరే.. లష్కరే తోయిబా ఉగ్రవాదులైనా సరే పాకిస్థాన్ నుంచి తీసుకురావాలని డిమాండ్ చేశారు.అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలను బీజేపీ తీవ్రంగా ఖండించింది. మోదీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక నియంత్రణతో కూడిన విధానాన్ని అనుసరిస్తుందని బీజేపీ ఎంపీ గులాం అలీ ఖటానా తెలిపారు. ప్రధాని మోదీ పాలనలో ఉగ్రవాదులనే లక్ష్యంగా చేసుకుంటాం తప్ప.. దేశాలను కాదని స్పష్టం చేశారు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని.. మనం పొరుగు దేశాలు చిన్నవైనా, పెద్దవైనా వాటితో స్నేహపూర్వకంగానే ఉండటం మన బాధ్యత అని పేర్కొన్నారు. అందుకే ఎలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రభావితం కావడం లేదని చెప్పారు.బిహార్ మంత్రి దిలీప్ జైస్వాల్ కూడా ఒవైసీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఒవైసీ ఎప్పుడూ హెడ్‌లైన్లలో రావాలనే ఉద్దేశంతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటారని మండిపడ్డారు. ఇప్పుడు ఒవైసీ ట్రంప్‌నకు కూడా సలహాలు ఇస్తున్నారని.. ఆయన సలహాలను ట్రంప్ కూడా పరిగణనలోకి తీసుకుంటాడేమో అని సెటైర్లు వేశారు.

నిజాలు నిర్భయంగా చెప్పే
చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక
సోమవారం,
జనవరి 05, 2026



# వెంకటేశ్వరస్వామిని, దర్శించుకొన్న ఏలూరు ఏమ్ ఎల్ ఏ.





**ఏలూరు/తిరుపతి,డిసెంబర్, 04.** తిరుమల నందు ఉత్తర ద్వార దర్శనం ద్వారా శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు నియోజకవర్గ శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి). ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా వెంకట సత్య వరప్రసాద్ (కంప్యూటర్ ప్రసాద్), బెల్లపుకొండ కిషోర్, జెర్రిపోతుల సత్యనారాయణ, పెనుమత్స శ్రీరామరాజు.

# జలతావారధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ఏలూరు జిల్లా ప్రతినిధి4:**
లింగపాలెం మండల ప్రజలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జనతా వారిది కార్యక్రమాన్ని వినియోగించుకుంటారని కోరుకుంటు న్నాం, జనతా వారిది ప్రజలకు ప్రభుత్వానికి సమస్యలను పరిష్కార మార్గం చూపుతుంది ఇది ప్రతి సోమవారం జిల్లాకలెక్టర్ గారి ఆఫీసులో జరిగే పిజిఆర్ఎస్ దృష్టికిసమస్యలను తీసుకెళ్లబడతాయి , ప్రజలు తమ సమస్యలను లింగపాలెం మండల ఆధ్వర్యంలో జరిగే జనతా వారిది ని వినియోగించుకోవలసిందిగా కోరుచున్నాము,, ఇట్లు, లింగపాలెం మండల కమిటీ.

## చింతలపూడి పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అధికారులు చొరవ చూపాలి ఎమ్మెల్యే రోషన్ కుమార్





**ఏలూరు జిల్లా** :చింతలపూడి పట్టణములో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడంలో ఆర్ అండ్ బి, పోలీస్, మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ సూచించారు. పట్టణంలో ఫోర్ లైన్స్ రహదారి ఉన్నప్పటికీ అంబులెన్స్ వెళ్ళటానికి కూడా ఇబ్బందికరంగా రోడ్డుపై వాహనాలు నిలుపుదల చేయడం సరికాదన్నారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణించాల్సిన అంబులెన్స్ ఫైర్ సర్వీస్ , పోలీస్ వాహనాలు వెళ్ళటానికి కూడా అవకాశం లేకుండా ఉంటుందని దాన్ని అధిగమించడానికి పార్కింగ్ స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా దుకాణదారులు డ్రైనేజ్ పై మరియు వారి దుకాణం ముందు ఉన్న ఖాళీ స్థలంలో ద్విచక్ర వాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు చేపట్టాల్సిందిగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ అధికారులకు సూచన చేశారు. ఈ మేరకు పట్టణంలో పలు రోడ్లను కాలినడకన పరిశీలించి ట్రాఫిక్ సమస్య పై తీసుకోవాల్సిన చర్యలపై ఎంఎల్ఏపలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు

## జగ్గయ్యపేట పట్టణంలో పలువురికి నివాళులర్పించిన తన్నీరు నాగేశ్వరరావు





**ఎన్టీఆర్ జిల్లా** బిజగ్గయ్యపేట పట్టణం 30వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యుడు తీగల బాలకృష్ణ అత్తయ్య కొలుసు లింగమ్మ మరియు 1 వార్డు కి చెందిన కంచర్ల పేరయ్య (ఇటుక బట్టీల పేరయ్య) అనారోగ్యంతో మృతి చెందారు, విషయాన్ని తెలుసుకొని ఈరోజు వారి నివాసాలకు వెళ్లి భౌతికగాయాలన్ని సందర్శించి నివాళులర్పించిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు వారితో పాటుగా పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు బండి రంజిత్, నరసింశెట్టి శ్రీనివాసరావు, తదితరులు నివాళులు అర్పించారు.

## పెనుగంచిప్రోలు ట్రాఫిక్ ఇబ్బందులు స్టేషన్ నుండి తిరుపతమ్మ అమ్మవారి టెంపుల్ వరకు ట్రాఫిక్ ఇబ్బందులు దూసుకు వచ్చిన వ్యాపారస్తులు





**ఎన్టీఆర్ జిల్లా** ,పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న పోలీసు స్టేషన్ నుంచి తిరుపతమ్మ దేవస్థానానికి వెళ్లే రోడ్డు మీదకి షాపుల వారు తిరునాళ్ళు సందర్భంగా ముందుకు రావడం,రోడ్డుకి ఆనుకొని బ్రాందీ షాప్ ఉండటంతో వాహనాల రాకపోకల కోసం ట్రాఫిక్ సమస్యలు ఎదురౌతున్నాయి. దీనితో భక్తులు అమ్మవారుని దర్శించుకోవడానికి రావాలంటే చాలా అవస్థలు పడుతున్నారు.వెంటనే అధికారులు స్పందించి భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు రాకుండా చూడాలని భక్తులు కోరుకుంటున్నారు.

# జీవవైవిధ్య పరిరక్షణలో అందాల పక్షులు

## (05 జనవరి "జాతీయ పక్షల దినం" సందర్భంగా)

పర్యావరణానికి ఇంద్రధనుస్సు రంగుల అందాలను అద్దుతూ, ఆకాశ మార్గాన కలియ తిరుగుతూ, జీవ జాతిలో ప్రత్యేకతను సంతరించుకున్న పక్షులు విశ్వ జీవరాసులతో సహజీవనం చేస్తూ, మానవాళి జీవితాలతో అనుబంధాన్ని పెంచుకుంటున్నాయి. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 10,000 రకాల పక్ష జాతులు అడవుల్లో,మానవ ఆవాసాల్లో సంచరిస్తున్నాయి. దురదృష్టకరంగా పక్ష జాతిలో కొన్ని రకాలైన పక్షులు అంతరించే అంచున ఉన్నట్లు, కొన్ని రకాలైన పక్షులు అంతరించిపోయాయనే వార్త మానవాళికి హెచ్చరికగా నిలుస్తున్నది. మిలియన్ల పక్షలను వేటగాళ్ళు, స్మగ్లర్లు, గిరిజన జాతులు తమ స్వలాభం కోసం పట్టుకొని ఆహారం లేదా అవయవాల నిమిత్తం చంపి వేయడం గమనిస్తున్నాం. పక్షల వల్ల జీవ వైవిధ్య పరిరక్షణ, ఫలదీకరణానికి అవసరమైన పుప్పొడి వితరణ, విత్తనాలను విస్తరించడం, పంటలకు హాని చేసే క్రిమి కీటకాలను అదుపు చేయడం, పర్యావరణ సమతుల్యత లాంటి ప్రధానమైన ప్రయోజనాలు ఉన్నాయి.

జాతీయ పక్షల దినం-2026:
పర్యావరణ పరిరక్షణలో పక్షల ప్రాధాన్యాన్ని ప్రచారం చేయడానికి ప్రతి ఏట 05 జనవరి రోజున "జాతీయ పక్షల దినం (నేషనల్ బర్డ్స్ డే)" పాటించడం 2002 నుంచి ఆనవాయితీగా మారింది. పక్షల ఆవాసాల విధ్వంసం, అక్రమ వ్యాపారం కోసం వేట, వాతావరణ ప్రతికూల మార్పులను అవగాహన పరచడానికి ఈ వేదిక ఎంతగానో ప్రయోజకారిగా నిలుస్తున్నది. పక్షల సంరక్షణకు జీవ వైవిధ్యానికి విడదీయరాని సంబంధం ఉన్నది. జాతీయ పక్షల దినం రోజున పక్షల పార్కుల సందర్శన, పక్షలకు ఆహార వేయడం, పక్షల కిలకిలారావాలను వినడం, పక్షల సంరక్షణ ప్రాధాన్యాన్ని వివరించే ఆర్ట్స్ పోటీలు నిర్వహించడం, పక్షలకు సంబంధించిన పుస్తకాలు చదవడం, అరుదైన పక్ష జాతులను గూర్చి తెలుసుకోవడం జరుగుతుంది.


భారత్‌లో పక్షల పరిరక్షణ చర్యలు:
భారతీయ సంస్కృతిలో పలు రకాలైన పక్ష జాతులను ప్రత్యేక స్థానం కల్పించబడింది. భారత జాతీయ పక్షగా అందమైన నెమలికి ప్రత్యేకత కల్పించబడింది. భారత దేశవ్యాప్తంగా పక్షల సంరక్షణ చర్యల్లో భాగంగా 72 పక్షల అభయారణ్యాలు 1,120 రకాల పక్షజాతులకు ఆవాసాలుగా విలువైన పాత్రను పోషిస్తున్నాయి. పక్షల సంరక్షణ రంగంలో తన జీవితాన్ని అర్పించి కృషి చేస్తున్న పక్ష ప్రేమికులు అనేకులు ఉన్నారు. వీరిలో అగ్రగణ్యుడిగా డా సలీం అలీ నిలిచి 'బర్డ్‌మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరు తెచ్చుకున్నారు. భారతీయ సంస్కృతిలో గరుడ, గండబేరుండ, పావురాలు, నెమలి, జటాయువు, హంస, రామచిలుక లాంటి పలు రకాలైన పక్షలు పురాణ ఇతిహాసాల్లో పూజ్యనీయ స్థానాన్ని ఆక్రమించడం హర్షదాయకం.

పక్షలకు సంబంధించిన ఆసక్తికర అంశాలు:
పెంగ్విన్ పక్షలు ఎగురలేనప్పటికీ, అవి నీటిలో అద్భుతంగా ఈదగలవు. గుడ్లగూబలు తమ తలను 270 డిగ్రీలు తిప్పి వెనుక ఉన్న దృశ్యాలను చూడగలవు. పక్ష జాతిలో అత్యంత పెద్దదైన ఉష్ట్రపక్ష ఎగరలేదు, కాని గంటకు 60 మైళ్ల వేగంతో పరుగెత్తగలవు. హమ్మింగ్ బర్డ్ మాత్రమే వెనుక వైపుకు ఎగురగలుగుతూ, సెకనుకు 80 సార్లు రెక్కలు కొట్టగలవు. ఫ్లెమింగో పక్షలు తమ ఆహారం నుంచి పింక్ రంగును పొందగలుగుతాయి.ప్రపంచవ్యాప్తంగా ఉన్న 10,000 పక్ష జాతుల్లో 900 రకాల వరకు అంతరించే ప్రమాదంలో నిలిచాయని, కనీసం నాలుగు రకాల పక్ష జాతులు ఇప్పటికే అంతరించి పోయాయని తెలుస్తున్నది. మానవ సమాజానికి దగ్గరగా నివసిస్తున్న పక్ష జాతులతో పాటు అడవుల్లో నివసించే అరుదైన పక్షలను కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని ప్రతి ఒక్కరు తెలుసుకుందాం, అందమైన పక్షలను అపురూపంగా చూసుకుందాం.

ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఏలూరులో టీటీడీ కళ్యాణ మండపాన్ని పునర్నిర్మించండి..


## టీటీడీ బోర్డుకు జిల్లా టీడీపీ అధ్యక్షులు, ఎమ్మెల్యే బడేటి చంటి వినతి.





**ఏలూరు/తిరుపతి,** .స్వామి కార్యం, స్వకార్యం రెండింటినీ ఒకేసారి నెరవేర్చుకున్న వారే ఉద్దండులుగా పేరుగాంచుతారు. ఇదే తరహాలో తనలోని ప్రజాహితాకాంక్షను మరోసారి ఆవిష్కృత పరిచారు టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. ఏలూరులో టిటిడి కళ్యాణ మండప పునర్నిర్మాణానికి కీలక బాటలు వేసారాయన. దోసిలిలో అవకాశాలు సంవృద్ధిగా ఉన్నప్పుడే కాదు, అవకాశాలకు ఆస్కారం లేని చోట కూడా దృఢ సంకల్పంతో చేసే ప్రయత్నపూర్వక పని విధానం నిబద్ధత కలిగిన వ్యక్తుల్లోనే బహిర్గతమవుతూ ఉంటుంది. అటువంటి కోవకు చెందిన వ్యక్తుల్లో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఒకరు. ఆయన ఎక్కడకి వెళ్లినా ప్రజాహితభిలాష మాత్రం తన ఆలోచల్లోనుండి వీడదు అని మరోసారి నిరూపించుకున్నా రాయన. ముక్కోటి ఏకాదశి సందర్భంగా కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని సందర్శించి ఉత్తర ద్వార దర్శనాన్ని చేసుకున్నారు. అనంతరం నేరుగా మరో ప్రజహితాకాంక్షకు బాటలు వేస్తూ వచ్చారు. ఏలూరులో 1980లో నిర్మించిన టీటీడీ కల్యాణమండపం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ కల్యాణమండప పున నిర్మాణానికి చర్యలు చేపట్టడంతో పాటు నిర్మాణానికి అవసరమైన 10 కోట్ల రూపాయల నిధులను మంజూరు చెయ్యాలని టీటీడీ ఈవో సింఘాల్ ను కలసి సిఫార్సు లేఖను అందచేశారు. టీటీడీ ఛైర్మన్ అందుబాటులో లేకపోవడంతో ఆయన కార్యాలయంలోనూ ఎమ్మెల్యే చంటి లేఖను అందచేశారు. అనంతరం బిఆర్ నాయుడుతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే చంటి, కల్యాణమండపం పునర్నిర్మాణానికి చర్యలు చెప్పట్టాలని కోరారు. అలాగే టిటిడి మెంబర్ జి భాను ప్రకాష్ గారిని కూడా కలవడం జరిగింది ఈ నేపథ్యంలో ఆయనలోని ప్రజానేత మరోసారి ఆవిష్కృతమైన తీరు ఎంతో స్ఫూర్తివంతమనే చెప్పాలి. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు చల్లా వెంకట సత్య వరప్రసాద్, బెల్లపుకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆమోద ఇండస్ట్రీస్ అధినేత కొండలరావు సేవలు స్ఫూర్తిదాయకం తన్నీరు నాగేశ్వరరావు









**ఎన్టీఆర్ జిల్లా జనవరి 4**బిజగ్గయ్యపేట పట్టణంలోని ఆటోనగర్ లో గల ఆమోద స్పిన్నింగ్ మిల్ ఆవరణలో ఆమోద ఇండస్ట్రీస్ అధినేత ఉప్పతళ్ల కొండలరావు ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సరం సందర్భంగా కృతజ్ఞత ఆరాధన కూడిక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఈ కృతజ్ఞత ఆరాధన గొప్ప మహోత్సవ లో పాల్గొనటం ఆనందదాయకం ఉంది అని, నియోజకవర్గంలో మరిన్ని సేవలు చేయాలని, ఆ ప్రభు ఆశీస్సులు కొండలరావు పై ప్రజల పై మరింత ఉండాలని ఆయన అన్నారు. అనంతరం:-ప్రత్యేక ఆకర్షణ క్రిస్మస్ కంటాట ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన క్రీస్తు జనన ప్రదర్శన కనీవినీ ఎరుగని రీతిలో భారీ సెట్టింగ్ లతో 50 మంది వినూత్న కళాకారులచే నిర్వహించిన ప్రదక్షణను ప్రదర్శను దైవజనులు ప్రజలు నాయకులు కల్లారా వీక్షంచారు.
ఈ కార్యక్రమంలో సినీ ప్రముఖురాలు జయసుధ , రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, దైవజనులు, ప్రముఖులు హాజరయ్యారు

# నియోజకవర్గంలో పెరుగుతున్న హత్యా నేరాలు...

**కోడి పంథ్యాల వల్ల నేరాలు మరింత పెరిగేనా....**
**సంక్రాంతి కోడి పంద్యాల కత్తులతో పక్షల హింస నివారణ జరిగేనా ....**
**జూదాలు గేమింగ్ నివారణ చట్టాలు పటిష్టంగా అమలు చర్యలు జరిగేనా ..అబశ్రీశ్రీ.**
**బరులకిచ్చిన స్థలాల యజమానుల పై చర్యలు ఎక్కడా ....**
**నివారణ కోసం కనబడని రెవెన్యూ,పశు శాఖ లు తూతూమంత్రంగా పిట్టి కేసులు నమోదు**



**ఎన్టీఆర్ జిల్లా :**
జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రాంతంలో ప్రతి యేటా సంక్రాంతి సందర్భంగా గతంలో లేని ఆనవాయితీ కోడి పంద్యాల కోసం బరులు ఏర్పాటు చేసి ఆడే ఆనవాయితీగా మారుతుంది. జగ్గయ్యపేట పట్టణం,మండలంలో షేర్ మహమ్మద్ పేట,చిల్లకల్లు,తిరుమలగిరి,అనుమంచిపల్లి,బూదవాడ,గండ్రాయి, బలుసుపాడు,వత్సవాయి మండలంలో వత్సవాయి,లింగాల, సింగవరం,పోలంపల్లి,భీమవరం,కంభంపాడు,పెనుగంచిప్రోలు మండలంలో పెనుగంచిప్రోలు,నవాబు పేట పలు గ్రామాలలో బరులు ఏర్పాటు చేసి కోడి పంద్యాలను కొందరు వ్యక్తులు ఆడించడం జరుగుతుంది.కోడి పందాలు ఆటలలో బరులలో కోడిలకు పదునైన కత్తులు కట్టి పక్షల హింస నేర ప్రవృత్తి గా పంథ్యాలను ఆడటం జరుగుతుంది.కోడి పంద్యాలు ఆటలలో చట్ట వ్యతిరేక పేకాట,గుండాటా,లోనా బైటా,కాయిరాజా కాయి లాంటి ప్రభుత్వం అనుమతులు లేని జూదాలు సైతం ఆటలను ప్రతి యేటా ప్రజలు చూస్తుండ గానే బహిరంగంగా ఆడటం జరుగుతుంది.ఈ విషయంలో పోలీసు శాఖ మాత్రం కొన్ని సందర్భాలలో ప్రజలకి అవగాహన కార్యక్రమం చేయడం జరుగుతుందే తప్ప నివారణ మాత్రం కనబడటం లేదు.కానీ సంక్రాంతి పండుగ సందర్భంగా చట్ట వ్యతిరేక ఆటలు సందర్భంగా పోలీసు శాఖలోని సిబ్బంది పండుగ సెలవుల నిమిత్తం తగ్గటంతో కోడి పంద్యాలు,బరులలో ఆడే చట్ట వ్యతిరేక ఆటలు పెరగడంతో పాల్గొన్న ప్రజలు బెట్టింగ్ లను పెట్టడం జరుగుతుంది.కోడి పంద్యాలలో కోడి కాళ్ళకు కత్తులు కట్టడంతో హింస ప్రేరిపించడం,బెట్టింగులు పెట్టడంతో ఆర్థిక నష్టం,చట్ట వ్యతిరేక పేకాట,గుండాటా,లోనా బైటా,కాయిరాజా కాయి లాంటి ప్రభుత్వ అనుమతులు లేని జూదం ఆటలను పలు సంఘ విధ్వంసకర చర్యలకు కొందరు వ్యక్తులు పాల్పడుతున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.ఇప్పటికే బూదవాడ గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన తరా స్థాయి వివాదాలు, జగ్గయ్యపేట,షేర్ మహమ్మద్ పేట,చిల్లకల్లు శివారు ప్రాంతాలలో గుర్తు తెలియని హత్యలు జరిగిన విషయం తెలిసిన విషయమే.గతంలో లింగాల లో కోడి పంద్యాల ఆటలో జరిగిన అల్లర్ల తో లా అండ్ ఆర్డర్ కి ప్రాబ్లం తలెత్తిన పరిస్థితులు నెలకొన్నాయి.ఇప్పటికే జగ్గయ్యపేట నియోజకవర్గంలో హత్యలు పెరుగుతున్నాయని,కోడి పంద్యాల నిర్వహణ జరిగితే గ్రామాలలో గొడవలు కాస్త ముదిరి లా అండ్ ఆర్డర్ తలెత్తే పరిస్థితులు నెలకొన్నే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు.దీని పై ప్రత్యేక శ్రద్ధతో జిల్లా ఉన్నతాధికారులు బరులకి స్థలాలను ఇచ్చిన వారి చర్యలు తీసుకొని,వారి ప్రభుత్వ పథకాలను రద్దు చేయాలని,బరులు ఏర్పాటు చేసి కేసులలో నేరస్తులుగా ఉన్న వ్యక్తులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేయాలని,పలు మార్లు ఇట్టువంటి కోడి పంద్యాల ఆటలలో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులు ఈ సంవత్సరం ఆడిస్తే వారి పై పీడి యాక్ట్ పెట్టాలని,ఇటువంటి ఆటల నివారణ కోసం ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్-1974 మరియు జంతుహింస నివారణ చట్టం-1960 క్రింద,ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ (సెక్షన్ 10) మరియు జంతుహింస నివారణ చట్టం (సెక్షన్ 34) క్రింద,పందేలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి 144 సెక్షన్ విధించి, నిఘా పెంచి నియోజకవర్గంలో ఎటువంటి సంఘటనలకు తావులేకుండా సంక్రాంతి జరుపుకునేలా చూడాలని పలువురు పక్ష ప్రేమికులు ప్రభుత్వాని కోరుకుంటున్నారు.

# రామసముద్రంలో పండుగలా హిందూ సమ్మేళన ఐక్యవేదిక కార్యక్రమం






**రామసముద్రం,జనవరి 4,** రామసముద్రం మండల కేంద్రంలో ఆదివారం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హిందూ కార్యనిర్వాకుల, హిందూ బంధువుల ఆధ్వర్యంలో పండుగలా హిందూ సమ్మేళన ఐక్యవేదిక సభను నిర్వహించారు.మండల కేంద్రంలోని దిగుపేట నుండి డప్పు వాయిద్యాల నడుమ, కాషాయ జెండాలతో జైశ్రీరామ్,జై చత్రపతి శివాజీ అంటూ నినాదాలు చేస్తూ భారీగా ర్యాలీ చేపట్టి సభా ప్రాంగణంకు చేరుకున్నారు. రామసముద్రం మొత్తం కాషాయ జెండాలతో రెపరెపలాడుతూ ఆధ్యాత్మిక భావనతో నిండిపోయింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా శ్రీ మాతంగానందగిరి స్వామీజీ పాల్గొన్నారు. హిందూ బంధువులకు స్వామీజీ పలు ప్రవచనాలను,హిందూ సమాజాన్ని చైతన్యం చేసి, సమైక్యపరిచి, భారతదేశాన్ని విశ్వ గురువుగా నిర్మించాలని తెలియజేశారు. చిన్నారుల నృత్య ప్రదర్శన, శివాజీ వేషధారణ ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫోటోగ్రాఫర్స్,వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హిందూ బంధువులకు శీతల పానీయాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు, హిందూ బంధువులు వేలాది సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం





**యాడికి జనవరి 4** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఇంచార్జి చిన్న సుబ్బారావు మాదిగ సలహాలతో జిల్లా అధ్యక్షలు హరిగోపాల్ మాదిగ సూచనలతో ఆదివారం యాడికి మండల కేంద్రంలో పద్మశ్రీ మందకృష్ణ స్థాపించిన మహాజన సోషలిస్టు పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఎమ్మార్పీఎస్ నూతన తరము సీనియర్ నాయకులు కలిపి జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షలు పాతకుట్ల బాలు మాదిగ మండల కన్వీనర్ గుర్రప్ప మాదిగ గౌరవ అధ్యక్షలు శ్రీనివాసులు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహులు మాదిగ సూర్యుడు మాదిగ శ్రీరాములు మాదిగ రామంజి మాదిగ కుళ్లాయప్ప మాదిగ పుల్లయ్య మాదిగ మురళి మాదిగ తదితరులు పాల్గొన్నారు

# నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్ర జెండా ఊపి ప్రారంభించిన




**ఆదోని డివిజన్** మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షలు వాల్మీకి బి లక్ష్మన్న. శృంగేరి నుంచి మంత్రాలయం వరకు జల జాగృతి - జన జాగృతి నిర్మల తుంగభద్ర అభియాన్ పాదయాత్ర మంత్రాలయం వరకు వచ్చింది. మంత్రాలయం లో హెచ్ఆర్బి కళ్యాణమంటపం దగ్గర మంత్రాలయం జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షలు వాల్మీకి బి లక్ష్మన్న, జనసేన పార్టీరాష్ట్రప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ బృందానికి నాయకత్వం వహించిన బసవరాజు పాటిల్ మీరాపూర్, మహిమ పాటిల్, లలిత రాణి, రంగదేవర రాయలు ఉన్నారు. కలుషితమవుతున్న సందర్భంగా ఆ యొక్క నీటిని పవిత్రతను రాబోయే తరాలకు అందించాలని ఉద్దేశంతో ఈ పాదయాత్ర పెట్టడం జరిగింది. రాష్ట్రీయ స్వాభిమాన ఆందోళన అధ్యక్షలు బసవరాజు పాటిల్ మీరాపూర్ నాయకత్వన పాదయాత్ర నడిచింది. ఈ పాదయాత్రలో రాజమాత లలితా రాణి, రంగా దేవరాయలు, ఆనందం మల్లిగా వాడ, పవన్ కుమార్, సంతోష్ కేలోజీ, పి ఆంజనేయులు, కుమారస్వామి, ఎమ్మినూరు బిజెపి కోఆర్డినేటర్ తొగట నరసింహులు, మరియు ప్రజలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డీఎస్సీ 2026 ఫిబ్రవరిలో నోటిఫికేషన్

**2500 ఉద్యోగాల భర్తీకి కసరత్తు**
**సిలబస్ కి ఇంగ్లీష్, కంప్యూటర్ సబ్జెక్టు**
**వివాదాస్పద జీవో 117 రద్దు చేసిన సర్కారు పరీక్ష విధానంలోనూ పలు మార్పులు**
**జనవరి 19న టెట్ ఫలితాల విడుదల**

**శెట్టూరు మండలం జనవరి 4:**రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఫిబ్రవరి మొదటి వారంలో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు పాఠశాల విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేస్తోంది. ఈ దఫా సుమారు 2500 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. పాఠశాల విద్యాశాఖ జరిపిన తాజా సమీక్షలో మొత్తం ఖాళీలు 2500 వరకు ఉన్నట్టు తేల్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యత తగ్గకుండా ఉండాలంటే ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. విద్యారంగంలో సంస్కరణల్లో భాగంగా తొమ్మిది కొత్త విధానాలను అమలులోకి తీసుకొచ్చింది. ఈ కొత్త విధానం ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 9200 ప్రాథమిక పాఠశాలలను మోడల్ ప్రైమరీ తెచ్చింది ఇటీవల చేపట్టిన ఉపాధ్యాయ బదిలీల ప్రక్రియ ముగిసిన తర్వాత క్షేత్రస్థాయిలో వాస్తవ ఖాళీలపై స్పష్టత వచ్చింది. బదిలీల అనంతరం సుమారు 1146 మంది ఉపాధ్యాయులు అదనంగా అవసరం ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం ఈ స్థానాల్లో తాత్కాలి కంగా అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లను నియమించారు. అయినా శాస్వత ప్రాతిపదికన డీఎస్సీ ద్వారా వీరిని భర్తీ చేయాలని మరో నోటిఫికేషన్ వేయనున్నారు.డీఎస్సీ పరీక్ష విధానంలో మార్పులు ఈసారి డీఎస్సీ రాసే అభ్యర్థులకు ఒక కొత్త సవాలు ఎదురుకానుంది. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ విద్యను ప్రోత్సహించే ఉద్దేశంతో ఉపాధ్యాయు లకు ఆంగ్లభాషా ప్రావీణ్యం, కంప్యూటర్ అవగాహనపై ఒక ప్రత్యేక పేపర్ను ప్రవేశ పెట్టాలని విద్యాశాఖ ప్రతిపాదించింది.ఇప్పటి వరకు కేవలం సబ్జెక్ట్ నైపుణ్యాలకే పరి మితమైన డీఎస్సీ, ఇకపై ఏపీపీఎస్సీ తరహాలో అభ్యర్థుల బహుముఖ నైపుణ్యాలను పరీక్షంచనుంది.ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు ఆంగ్ల భాషలపై పట్టు సాధించేలా చేయాలంటే బోధించే ఉపాధ్యాయులకు ఆ నైపుణ్యం ఉండాలనేది ప్రభుత్వ ఆలోచన, అందుకే ఈ కొత్త పేపర్ ను డీఎస్సీలో అంతర్భాగం చేయనున్నారు. ఇది అభ్యర్థుల ఎంపికలో కీలక పాత్ర పోషించనుంది. టెట్ ఫలితాలపై ఉత్కంఠ గత నెలలో నిర్వహించిన టెట్ లితాలను జనవరి 19న విడుదల చేయనున్నారు. ఇప్పటికే ప్రాథమిక కీ విడుదల చేశారు. దీనిపై అభ్యంతరాలను కూడా పరిశీలిస్తున్నారు. అనంతరం ఫైనల్ కీ విడుదల చేస్తారు. తర్వాత ఫలితాలను రిలీజ్ చేస్తారు. డీఎస్సీకి టెట్ అర్హత ప్రాధాన్యత కలిగినది కావడంతో ఈ ఫలితాల కోసం లక్షల మంది ఎదురు చూస్తున్నారు.

# దుర్గంలో ఘనంగా సిపిఐ శత వార్షికోత్సవ వేడుకలు.....

**సిపిఐ శత వార్షికోత్సవ ర్యాలీ ప్రదర్శనలో జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, స్థానిక ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు....**








**రాయదుర్గం, జనవరి 04:**పట్టణంలో సిపిఐ పార్టీ శత వార్షికోత్సవ వేడుకలను ఆదివారం సిపిఐ తాలూకా కార్యదర్శి ఎం. నాగార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ శత వార్షి కోత్సవ వేడుక లకు సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, స్థానిక ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శత వార్షికోత్సవాల సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ నుండి ర్యాలీ ప్రదర్మన నిర్వహించడం నిర్వహించారు. భారతదేశ శ్రమజీవుల సమరశంఖం భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) వందేళ్ళ ప్రస్థానం శతవసంతాల వేడుకలను జయప్రదం చేయాలనీ కమ్యూనిస్టులు ప్రజా ఉద్యమాల్లో మరింతగా ముందుకు వెళ్లాలని ఆకర్షించారు. ఈ సందర్భంగా రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ కమ్యూనిస్టుల అగ్ర నాయకులు తమ ఆస్తిని సైతం పేద ప్రజలకు పంచి గొప్ప సంఘసంస్కర్తలు తాను మొట్టమొదటిసారిగా ఎంపిగా గెలుపొందినప్పుడు సిపిఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ తనను పిలిచి మొట్టమొదటిసారిగా ఢిల్లీలో భోజనం పెట్టారని గుర్తు చేసుకున్నారు. కమ్యూనిస్టులు ఎప్పుడు కూడా వారి సమస్యల కంటే ప్రజా సమస్యలు తన దృష్టికి తీసుకురావడంలో ఎప్పుడూ ముందుంటారని. కీర్తించారు నేను ఇప్పుడు కూడా కమ్యూనిస్టులతో కలవడానికి మాట్లాడటానికి ఉత్సాహంగా ఉంటానని వారు చెప్పే సమస్యలను తీర్చడానికి తన కృషి చేస్తానని రాయదుర్గం పట్టణంలో శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ అనంతరం రాయదుర్గం సిపిఐ కార్యాలయం కి విచ్చేసిన సందర్భంగా తెలియజేశారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి నారాయణ స్వామి గారు మాట్లాడుతూ 1925, డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్లోని కాన్పూర్లో ఆవిర్భవించినట్లుగా ప్రకటించిన భారత కమ్యూనిస్టు పార్టీకి 2025, డిసెంబర్ 26కు వందేళ్ళు నిండుతున్నాయి. రష్యాలో లెనిన్ నాయకత్వంలో 1917లో జరిగిన అక్టోబర్ మహావిప్లవ ప్రభావంతో ప్రపంచవ్యాపితంగా కమ్యూనిస్టు సిద్ధాంతంపై చర్చలు ప్రారంభమయ్యాయి. వివిధ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు రూపుదిద్దుకున్నాయి. విద్యా, ఉపాధుల కోసం భారత్ నుండి వివిధ దేశాలకు వెళ్ళిన అనేకమంది యువకులు నాడు కమ్యూనిస్టు ఉద్యమంపట్ల ఆకర్షితులై కమ్యూనిస్టు గ్రూపులను ఏర్పాటు చేశారు. మన దేశంలోనూ బ్రిటీష్ వలస పాలకుల నిర్బంధాల నడుమ అప్పటికే ఉన్న వివిధ విప్లకారుల గ్రూపులు స్వాతంత్ర్యం కోసం వివిధ రూపాలలో పోరాడుతున్నారు. వారిని సైతం రష్యన్ విప్లవం ఆకర్షించింది. అలానే అప్పుడప్పుడే పురుడు పోసుకుంటున్న కార్మికవర్గం బొంబాయి, కలకత్తా, మద్రాస్, కాన్పూర్ వంటి ప్రాంతాలలో సంఘటితం కావటంతోపాటు కార్మికవర్గ రాజ్యం పట్ల ఆకర్షితులై కమ్యూనిస్టు గ్రూపులను ఏర్పాటుచేశారు. ఆ గ్రూపులన్నీ కలిసి 1925, డిసెంబర్ 25, 26 తేదీలలో కాన్పూర్లో సమావేశమై భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) పేరుతో దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావాన్ని ప్రకటించాయి. ఈ దేశంలో దోపిడీ, పీడనలు లేని సోషలిస్టు సమాజ లక్ష్యంగా పార్టీ కార్యక్రమాన్ని ప్రకటించారు. వందేళ్ళుగా భారత శ్రామిక ప్రజల ఆశాదీపంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సి.పి.ఐ.) వెలుగొందుతోంది. ఈ దేశ ప్రజలను అణచివేసి, సంపదలను తమ దేశానికి తరలించుకుపోతున్న బ్రిటీష్ పాలకులు కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటును సహించలేకపోయారు. పసిగుడ్డుగా ఉన్న కమ్యూనిస్టు పార్టీని నిర్మూలించాలని కాన్పూర్, మీరట్, పెషావర్ వంటి కుట్రకేసులు బనాయించి రాజద్రోహ నేరం క్రింద ప్రముఖ నేతలందరినీ జైళ్ళలో కుక్కారు. సంవత్సరాల తరబడి నిర్బంధించారు. నాయకులు జైళ్ళలో ఉన్నా, కమ్యూనిస్టు భావజాలం దేశమంతటా విస్తరించింది. ముఖ్యంగా కార్మికులు, రైతులు, యువకులు, కమ్యూనిస్టు ఉద్యమంవైపు ఆకర్షితులై రహస్యంగానే పార్టీ నిర్మాణాన్ని, ప్రజా ఉద్యమాలను వేరు వేరు పేర్లతో కొనసాగించారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గొప్ప విప్లవకారులను రూపొందించిన గదర్ పార్టీ 1913లో అమెరికాలో ప్రారంభమయ్యింది. ఆయుధాలను సేకరించి బ్రిటీష్ పాలకులపై తిరుగుబాటుకు ప్రయత్నించిన అనేకమంది విప్లవకారులను బ్రిటీష్ పాలకులు కుట్రకేసులు పెట్టి ఉరితీశారు. మరికొంతమందిని జైళ్ళలో సంవత్సరాలపాటు నిర్బంధించారు. అటువంటి వారు విడుదలై తరువాత కాలంలో భారత కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీల పాత్ర వహించారు. అట్టివారిలో తెలుగువారైన దర్శి చెంచయ్యగారు కూడా ఉన్నారు. అలానే హిందుస్థాన్ సోషలిస్టు రిపబ్లికన్ ఆర్మీని ఏర్పాటుచేసిన చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్ల సహచరులు వారి మరణానంతరం అనేకమంది భారత కమ్యూనిస్టు పార్టీలోనే చేరారు. వారిలో కామ్రేడ్ అజయ్ ఘోష్ భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పనిచేశారు. శివవర్మ, సోహన్ సింగ్ జోష్, విజయ్కుమార్ సిన్హా, జి, అధికారి వంటి సుప్రసిద్ధ విప్లవకారులు, కల్పనాదత్తు, అరుణా అసఫ్ అలీ వంటి సుప్రసిద్ధ విప్లవకారిణులు కమ్యూనిస్టు ఉద్యమంలో గొప్ప పాత్రను నిర్వర్తించారు.బ్రిటీష్ తెల్లదొరల పాలనలోనే ఃమమ్మలను మేమే పరిపాలించుకుంటాంః అంటూ అభినివేశ ప్రతిపత్తిని కల్పించాలన్న నాటి కాంగ్రెస్ నాయకుల దిగజారుడు విధానాలను తూర్పారబడుతూ కమ్యూనిస్టు నాయకులు కాంగ్రెస్లో కొనసాగుతూ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పట్టుబట్టి ఆమోదింపచేశారు. ఫలితంగా దేశ స్వాతంత్ర్య పోరాటం కొత్త పుంతలు త్రొక్కింది.కేవలం బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగానే కాకుండా దేశవ్యాపితంగా అప్పుడప్పుడే నెలకొంటున్న పరిశ్రమలు, ఓడరేవులు, రైల్వేలు, తంతితపాలా, ప్రభుత్వ ఉద్యోగులు వంటి సమస్త శ్రామిక సమూహాలను సమీకరించి కార్మిక, ఉద్యోగ సంఘాలను నిర్మించింది ఈ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీనే. ఃదున్నేవానికే ఃభూమిః నినాదంతో భూస్వామ్య విధానాన్ని రద్దు చేయాలని రైతుల పక్షన నిలిచింది. రైతులకు భూమిపై హక్కులను సాధించిపెట్టింది కమ్యూనిస్టు పార్టీనే. ఈ దేశంలో స్వాతంత్ర్య పోరాట కాలంలోనే అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎ.ఐ.ఎస్.ఎఫ్.), అఖిల భారత రైతు సంఘం (ఎ.ఐ.కె.ఎస్.), ప్రజానాట్యమండలి (ఐ.ఎఫ్.టి.ఎ.) వంటి సంఘాలను నిర్మించి ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని, స్వాతంత్ర్య కాంక్షను రగిలించింది. సంస్థానాధీశులు, జమిందారులు, రాచరిక విధానాలకు వ్యతిరేకంగా మహోజ్వల పోరాటాలను కమ్యూనిస్టు పార్టీ నిర్వహించింది. ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, బెంగాల్ తెభాగా ఉద్యమం, కేరళలో పున్నప్రవాయలార్ ఉద్యమాలలో వేలాది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారు. వలస పాలకులచేత ఉరితీయబడ్డారు. ఒక్క తెలంగాణ గడ్డపైనే 4000 మందికి పైగా కమ్యూనిస్టు కార్యకర్తలు రక్తతర్పణ చేసి నైజాం నవాబు పానలను, దొరల గడీలను కూల్చిన చరిత్ర కమ్యూనిస్టులదే. దేశ స్వాతంత్రోద్యమంలో అత్యధిక సంఖ్యాక కార్యకర్తలు జైళ్ళకు వెళ్ళింది కాంగ్రెస్ కార్యకర్తలైతే వారి తరువాత స్థానం కమ్యూనిస్టులదే. ప్రాణాలను బలిదానం ఇచ్చింది కమ్యూనిస్టులు మాత్రమే. అంతటి ఘనచరిత్ర భారతగడ్డపై మరే పార్టీకి లేదని సగర్వంగా చెప్పగలిగింది కమ్యూనిస్టు పార్టీనే. స్వాతంత్ర్య పోరాటంలో దశాబ్దంపైగా జైళ్ళలో తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొన్న కమ్యూనిస్టు విప్లవకారులు వందల సంఖ్యలో ఉన్నారు. గత 100 సంవత్సరాల నుంచి అనేక అగ్ర నాయకులు తమ ఆస్తులు సైతం పేద ప్రజలకు పంచి అశువులు భాషి వీర మరణం పొందారు. ఇలాంటి తరుణంలో శత జయంతి వార్షికోత్సవాలు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో నిర్వహించడానికి సంతోషిస్తున్నాము. ఈ ఉత్సవాలకు పేద బడుగు బలహీన కార్మిక నాయకులు యువజన విద్యార్థి నాయకులు మహిళల నాయకులు మేధావులు ప్రజలు హాజరై జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి సంజీవప్ప. NFIW మహిళా సమైక్య అనంతపురం జిల్లా కార్యదర్శి పద్మావతి సిపిఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి నాగార్జున ఉరవకొండ తాలూక సహాయక కార్యదర్శి సుల్తాన్ సహాయక కార్యదర్శి గౌస్ పీర ఏఐవైఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు కోట్రేష్. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు రైతు సంఘం జిల్లా ఉపా అధ్యక్షలు శర్మస్ రైతు సంఘ తాలూక కార్యదర్శి తిపేస్వామి సిపిఐ AISF AIYF మహిళా సమాఖ్య నాయకులు బషీర్ ఉమేష్ కుమార్ నాగయ్యా తేజ దినకర్ వెంకీ తిమ్మప్ప పద్మ లాలీతిమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలకు శాశ్వత నిధి.బిఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలవ





**రాయదుర్గం, జనవరి 04:** ఆపద సమయంలో పార్టీకి అండగా నిలిచి వీరోచితంగా పోరాడిన పలువురు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఘనంగా సన్మానించారు. రాయదుర్గం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కాలవ మాట్లాడుతూ...వైకాపా పాలనలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులపై ఎన్ని దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, అక్రమ కేసులు పెట్టినా వేటికి బెదరక విరోచితంగా పోరాడారని కొనియాడారు. పార్టీ కోసం పని చేయాలన్న కసి, తపన, తెగువ వల్లే గత ఎన్నికల్లో కూటమి పార్టీలు అఖండ మెజారిటీ సాధించగలిగాయన్నారు.ముఖ్యంగా రాయదుర్గం నియోజకవర్గం లో సైనికులా పోరాడి విజయానికి కృషి చేశారని అభినందించారు. పార్టీ కోసం ఎప్పటి నుంచో క్రియాశీలకగా పనిచేస్తున్న వారి రుణం తీర్చుకోలేనిదన్నారు. అధికారంలోకి రావడానికి పనిచేసిన వారందరినీ తప్పక పార్టీ ఆదుకుంటుందని హామీ ఇచ్చారు ఇబ్బందులు పడుతున్న అనేకమంది కార్యకర్తలకు వ్యక్తిగతంగా కొంతవరకు సాయం చేస్తూ. అయితే ఇది చాలదని, చేయాల్సింది చాలా ఉందన్నారు. పార్టీకి పనిచేసే ఇబ్బందులు పడుతున్న కార్యకర్తను ఆదుకోదానికి శాశ్విత ప్రతిపాదికన కార్యకర్తల సంక్షమ నిధిని ఏర్పాటు చేయాలని ఉందన్నారు. ఆ దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. పార్టీకి సేవ చేసిన వారిని ఏనాడు పార్టీ, తాను మర్చిపోమని హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలను ప్రజల్లోకి విరివిగా తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా 96508 గృహాలు ఉండగా 93115 ఇండ్లకు నేరుగా పార్టీ కార్యకర్తలు వెళ్లి సుపరిపాలన గురించి తెలియజేయడం ఎంతో ఆనందాన్నిస్తోం దన్నారు. ప్రభుత్వ పాలన గురించి మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ కోసం పనిచేసిన 109 మంది ఉత్తమ కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆయా కార్యకర్తల కుటుంబ గౌరవాన్ని ప్రశంసా పత్రాలు పెంచుతాయన్నారు. ఇంటికి వచ్చిన బంధు, మిత్రులందరికీ ఎంతో గర్వంగా తన కష్టాన్ని పార్టీ గుర్తించి సత్కరించిందని చెప్పుకోవచ్చన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున మనం మరింత బాధ్యతగా ప్రజల కోసం పని చేయాలన్నారు. అహంకారానికి తావు లేకుండా మరింత అనకువతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు పోటీ చేసిన ఇన్ని స్థానాల్లో ఘనవిజయం సాధించేలా కలసి పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, మండల కన్వీనర్లు కాదలూరు మోహన్ రెడ్డి, కురుబ హనుమంతు, వన్నా రెడ్డి, క్లస్టరుల ఉప్పర ఆనంద రాజు,పోరాళ్ల పురుషోత్తం, ఇనాయత్, సిద్ధప్ప, లాలేప్ప ,సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్య సేవా సమితి నూతన కార్యవర్గం ఎన్నిక......



**రాయదుర్గం,జనవరి 04:**నియోజకవర్గం సూర్య సేవా సమితి నూతన కార్యవర్గమును తాయి శేఖర్ తోటలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పసుపులేటి వెంకటేశులు, ఉపాధ్యక్షుడిగా ఉబేదుల్లా, సెక్రటరీ బి సా శ్రీనివాసులు, జాయింట్ సెక్రెట రీ, సత్యనారాయణ, ట్రెజరర్ గా బిఎన్ నరసింహ, గౌరవాధ్యక్షులుగా తాయి రాజశేఖర్ ,మేకల శ్రీనివాసులు ఎన్నికయ్యారు. అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ సూర్య సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం రిపబ్లిక్ డే నాడు ఆగస్టు 15 నాడు మరియు ప్రతి సంవత్సరము మజ్జిగ పంపిణీ కార్యక్రమము విజయవంతముగా జరుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో, జ.మల్లికార్జున, డాక్టర్ షబ్బీర్ పామిడి తిప్పే స్వామి, రాయల్ కాలేజ్ ప్రిన్సిపాల్ మురళి, గోల్డ్ ఇస్మాయిల్, పాల శ్రీనివాసులు చిదానంద, అనిల్, మల్ల రెడ్డి ,ని సార్ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 4 నెలలైనా భారత్‌కు అందని ఆసియా కప్



సెప్టెంబర్ 28, 2025న జరిగిన ఏషియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి ఘనవిజయం సాధించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీమ్ ఇండియా ఈ టోర్నమెంట్‌లో పాకిస్థాన్‌ను వరుసగా మూడుసార్లు ఓడించి చిత్తు చేసింది. అయితే, ఈ విజయం సాధించి మూడు నెలలు గడిచినా టీమ్ ఇండియాకు మాత్రం విన్నింగ్ ట్రోఫీ అందలేదు. సాధారణంగా టోర్నమెంట్ గెలిచిన వెంటనే విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. కానీ మొహ్సిన్ నఖ్వీ ఇప్పటివరకు ఆ ట్రోఫీని భారత్‌కు ఇవ్వలేదు.భారత్‌కు ట్రోఫీ ఇవ్వని మొహ్సిన్ నఖ్వీ..ఆసియా కప్ చరిత్రలో ఏ జట్టు గెలిచినా ఆ రోజే అధికారికంగా ట్రోఫీని అందజేయడం ఆనవాయితీ. కానీ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు, ఏసీసీ (ూజజ) అధ్యక్షుడు, పాకిస్థాన్ హోం మంత్రిగా ఉన్న మొహ్సిన్ నఖ్వీ హయాంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ చరిత్రలో ఇదొక చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. ఆసియాలోనే అత్యంత బలమైన జట్టుగా భారత్ గెలిచినప్పటికీ, నఖ్వీ ట్రోఫీని అందజేయకపోవడం చర్చనీయాంశంగా మారింది.గంభీర్ సర్జికల్ స్ట్రైక్ తో ముగ్గురు స్టార్ ప్లేయర్లు ఔట్..?ఆసియా కప్ ట్రోఫీ ఎక్కడ ఉంది?ఈ వివాదం అంతా భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తీసున్న ఒక నిర్ణయంతో మొదలైంది. పాకిస్థాన్ హోం మంత్రి, పీసీబీ అధ్యక్షుడైన మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని తీసుకోవడానికి సూర్య నిరాకరించారు. దీంతో ఆగ్రహించిన నఖ్వీ ట్రోఫీని తీసుకుని మైదానం నుంచి వెళ్ళిపోయాడు.ఇటీవల ఒక ఇంటర్వ్యూలో నఖ్వీని ఈ ట్రోఫీ గురించి అడగ్గా, "ట్రోఫీ ఎక్కడ ఉన్నా సురక్షతంగా ఉంది" అని బదులిచ్చాడు. దీనిని బట్టి భారత్‌కు ఇంకా ట్రోఫీ అందలేదని స్పష్టమవుతోంది. తాజా నివేదికల ప్రకారం, ఈ ట్రోఫీని దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీ కాంప్లెక్స్‌లో ఉన్న ఏసీసీ కార్యాలయంలో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉంచారు. కేవలం అనుమతి ఉన్న అధికారులు మాత్రమే అక్కడికి వెళ్లగలరు. ఈ వివాదం ముగిసే వరకు దానిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.భారత్‌కు ట్రోఫీ ఎప్పుడు అందుతుంది?బీసీసీఐ, ఏసీసీ అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ మధ్య ఈ వివాదం ఇంకా సద్దుమణగలేదు. నఖ్వీ స్వయంగా తన చేతులతోనే భారత్‌కు ట్రోఫీ ఇవ్వాలని పట్టుబడుతుండగా, అతని చేతుల మీదుగా తీసుకోవడానికి టీమ్ ఇండియా సిద్ధంగా లేదు. ఐసీసీ కూడా ఈ వివాదాన్ని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ ఫలితం కనిపించడం లేదు. మరి భారత్‌కు దక్కాల్సిన తన హక్కు (ట్రోఫీ) ఎప్పుడు అందుతుందో వేచి చూడాలి.

# భారత వన్డే జట్టులోకి సిరాజ్ పునరాగమనం




న్యూఢిల్లీ: సీనియర్ పేసర్ మహమ్మద్ సిరాజ్.. భారత వన్డే జట్టులోకి పునరాగమనం చేశాడు. స్వదేశం వేదికగా న్యూజిలాండ్‌తో జరుగబోయే మూడు వన్డేల సిరీస్ కోసం బీసీసీఐ సెలెక్షన్ కమిటీ శనివారం జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన ఈ జట్టులో హైదరాబాదీ సిరాజ్ చోటు దక్కించుకున్నాడు. గత కొంత కాలంగా టెస్టు బౌలర్‌గా కొనసాగుతున్న సిరాజ్‌ను సెలెక్టర్లు వన్డేలకు ఎంపిక చేశారు. ఇటీవల దక్షణాఫ్రికాతో సిరీస్‌కు సిరాజ్‌ను పక్కకు పెట్టిన సెలెక్టర్లు టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని బుమ్రాకు బదులుగా జట్టులోకి తీసుకున్నారు.దీంతో బుమ్రా గైర్హాజరీలో పేస్ దళానికి హైదరాబాద్ స్పీడ్‌స్టర్ నాయకత్వం వహించనున్నాడు. సిరాజ్ రీఎంట్రీకి తోడు సెలెక్టర్లు గాయం నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న శ్రేయాస్ అయ్యర్‌ను ఎంపిక చేశారు. అయితే విజయ్ హజారే టోర్నీలో ఫామ్ నిరూపించుకోవడంతో పాటు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సీవోఈ) నుంచి ఫిట్‌నెస్ క్లియరెన్స్ అనుసరించి అయ్యర్ ఆడటం ఆధారపడి ఉంటుందని బోర్డు స్పష్టం చేసింది. గాయంతో సఫారీల సిరీస్‌కు దూరమైన రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తిరిగి జట్టులోకి రాగా, విజయ్ హజారేలో రాణిస్తున్న వికెట్‌కీపర్ రిషబ్ పంత్ చోటు నిలబెట్టుకున్నాడు. గిల్ గైర్హాజరీలో సఫారీలతో సిరీస్‌లో కెప్టెన్‌గా వ్యవహరించిన కేఎల్ రాహుల్ కివీస్‌తో సిరీస్‌లో కీపర్‌గా కొనసాగనున్నాడు. మరోవైపు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాకు నిరాశే ఎదురైంది. స్వదేశం వేదికగా త్వరలో జరుగనున్న టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకుని హార్దిక్‌ను సెలెక్టర్లు పక్కన పెట్టారు. దీనికి తోడు మ్యాచ్‌లో పది ఓవర్లు వేసేందుకు బీసీసీఐ సీవోఈ నుంచి హార్దిక్‌కు అనుమతి లభించలేదు. పొట్టి ప్రపంచకప్ టోర్నీకి ముందు రిస్క్ తీసుకోవద్దనుకుంటున్న మేనేజ్‌మెంట్ అందుకు అనుగుణంగా పాండ్యాను పరిగణనలోకి తీసుకోలేదు.గైక్వాడ్‌కు నిరాశ:సఫారీలతో వన్డే సిరీస్‌లో సెంచరీతో రాణించిన యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్‌కు సెలెక్టర్ల నుంచి నిరాశే ఎదురైంది. రాయ్‌పూర్‌లో జరిగిన రెండో వన్డేలో కోహ్లీ జతగా వన్డేల్లో రుతురాజ్ తొలి సెంచరీతో ఆకట్టుకున్నాడు. మరోవైపు గిల్, అయ్యర్ రాకతో తిలక్‌వర్మ, ధ్రువ్ జురెల్ తమ స్థానాలను కోల్పోవాల్సి వచ్చింది. తొలి ప్రాధాన్య కీపర్‌గా రాహుల్‌ను తీసుకున్న సెలెక్టర్లు దేశవాళీలో నిలకడగా ఆడుతున్న రిషబ్ పంత్‌కు రెండో కీపర్‌గా అవకాశమిచ్చారు.బుమ్రా లేని వేళ పేస్ బాధ్య తలను సిరాజ్, హర్షిత్ రానా, అర్ష్‌దీప్‌సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ పంచ ుకోనున్నారు. పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌కుమార్‌రెడ్డి కొనసాగనుండగా, స్పిన్ ఆల్‌రౌం డర్లుగా రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ వ్యవహ రించనున్నారు. స్పెషలిస్టు స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ జట్టుకు ఎంపికయ్యాడు. ఇదిలా ఉంటే ఒకే ఫార్మాట్ ఆడుతున్న రొకో ద్వయం రోహిత్, కోహ్లీని చూసేందుకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు వచ్చే అవ కాశముంది.జట్టు వివరాలు: గిల్(కెప్టెన్), రోహిత్, విరాట్ కోహ్లీ, రాహుల్, శ్రేయాస్ అయ్యర్, సుందర్, జడేజా, సిరాజ్, రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్‌పంత్, నితీశ్‌కుమార్, అర్ష్‌దీప్‌సింగ్, జైస్వాల్.

# అగ్గిరాజేసిన ఆ వివాదం కట్‌చేస్తే ఐపీఎల్ 2026పై నిషేధం




ప్రపంచంలోనే అత్యంత ఆదరణ పొందిన టీ20 లీగ్ 'ఇండియన్ ప్రీమియర్ లీగ్ణ కి బంగ్లాదేశ్‌లో కూడా భారీగా అభిమానులు ఉన్నారు. అయితే, 2026 ఐపీఎల్ సీజన్ ప్రసారాలు బంగ్లాదేశ్‌లో నిలిచిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. ఇరు దేశాల మధ్య నెలకొన్న రాజకీయ, దౌత్యపరమైన విభేదాలు క్రికెట్ మైదానానికి పాకడమే దీనికి ప్రధాన కారణం. ముఖ్యంగా ఐపీఎల్ నుంచి బంగ్లాదేశ్ స్టార్ బౌలర్ ముస్తాఫిజుర్ రెహమాన్ విడుదల కావడం ఈ వివాదాన్ని మరింత రాజేసింది.వివాదానికి దారితీసిన పరిస్థితులు..1. ముస్తాఫిజుర్ రెహమాన్ విడుదల.బీసీసీఐ ఆదేశాల మేరకు కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తన స్క్వాడ్ నుంచి విడుదల చేసింది. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇది బంగ్లాదేశ్ క్రికెట్ అభిమానుల్లో, ఆ దేశ క్రికెట్ బోర్డులో తీవ్ర అసంతృప్తిని కలిగించింది.గంభీర్ సర్జికల్ స్ట్రైక్ తో ముగ్గురు స్టార్ ప్లేయర్లు ఔట్..?2. ప్రసార హక్కులపై నీలినీడలు..బంగ్లాదేశ్‌లో ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేసే ఛానెల్‌లపై నిషేధం విధించే ఆలోచనలో అక్కడి ప్రభుత్వం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. భారతీయ ఉత్పత్తులు, క్రీడలను బహిష్కరించాలనే డిమాండ్ అక్కడ పెరుగుతోంది. ఒకవేళ ప్రభుత్వం అధికారికంగా నిషేధం విధిస్తే, లక్షలాది మంది బంగ్లాదేశ్ క్రికెట్ ప్రేమికులు ఐపీఎల్ 2026 సీజన్‌ను వీక్షంచే అవకాశాన్ని కోల్పోతారు3. భద్రతా పరమైన ఆందోళనలు..భారత్‌లో జరగబోయే టీ20 ప్రపంచకప్ వేదికలను కూడా మార్చాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (దీజదీ) ఇప్పటికే ఐసీసీని కోరింది. భారత్‌లో తమ ఆటగాళ్లకు భద్రత లేదని వారు వాదిస్తున్నారు. ఈ వరుస పరిణామాలు ఐపీఎల్ ప్రసారాలపై ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయి.4. పాకిస్థాన్ బాటలో బంగ్లాదేశ్..?

# ఏడాదిలో రూ. 10 నుంచి రూ.101లకు



స్టాక్ మార్కెట్‌లో అప్పుడప్పుడు కొన్ని షేర్లు అంచనాలకు అందనంత వేగంగా దూసుకుపోతుంటాయి. ఎలీటకాన్ ఇంటర్నేషనల్ షేరు సరిగ్గా అదే చేస్తోంది. ఈ ఏడాది ప్రారంభం నుంచి ఈ షేరు జెట్ స్పీడ్‌తో పరిగెడుతోంది. జనవరి 1, 2025న కేవలం రూ. 10.37 వద్ద ఉన్న ఈ షేరు ధర, ప్రస్తుతం రూ. 101 కి చేరుకుంది. దీని వేగాన్ని చూసి ఇన్వెస్టర్లు ఆశ్చర్యపోతున్నారు. ఈ మల్టీబ్యాగర్ జోరు చూస్తుంటే ఇది ఇప్పుడప్పుడే ఆగేలా కనిపించడం లేదు.ఎలీటకాన్ ఇంటర్నేషనల్ ప్రధానంగా సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులను తయారు చేస్తుంది. అయితే ఇప్పుడు ఇది ఎఫ్ఎమ్‌సిజి ( రంగంలోకి కూడా విస్తరిస్తోంది. గత నెలలోనే ఈ కంపెనీ రెండు వ్యవసాయ ఆధారిత (ూస్త్రతీశీ-ఝంవ‌స) కంపెనీలలో మెజారిటీ వాటాను దక్కించుకుంది. తన వ్యాపారాన్ని విస్తరించుకోవడం, ఆదాయ మార్గాలను పెంచుకోవడమే ఈ కొనుగోలు ప్రధాన ఉద్దేశ్యం.ఏడాదిలో 1536 శాతం రిటర్న్స్.ఎలీటకాన్ ఇంటర్నే షనల్ షేరు ధర గత ఆరు నెలల్లో 175 శాతం పెరిగింది. 2025లో ఇప్పటివరకు ఈ షేరు 878 శాతం లాభాలను ఇచ్చింది. అదేవిధంగా గడిచిన ఏడాది కాలంలో ఏకంగా 1536 శాతం రిటర్న్స్‌ను తన ఇన్వెస్టర్లకు అందించింది. ఉదాహరణకు, ఎవరైనా ఇన్వెస్టర్ ఏడాది క్రితం ఈ షేరులో రూ. 1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, నేడు దాని విలువ దాదాపు రూ. 16,29,032 అయ్యేది.ప్రస్థావించదగ్గ నెగటివ్ పాయింట్: కంపెనీ ప్రైస్ టు బుక్ రేషియో 132.3 గా ఉంది. ఇది చాలా ఎక్కువ, కాబట్టి ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలి.సంస్థాగత పెట్టుబడులు: పెద్ద ఇన్వెస్టర్లు ఈ కంపెనీలో 38.2% వాటాను కలిగి ఉండటం కంపెనీ భవిష్యత్తుపై నమ్మకాన్ని కలిగిస్తోంది.

# ట్రంప్ నిర్ణయంతో మరో దెబ్బ.. పెరగనున్న పెట్రోల్, డీజిల్ ధరలు



వెనిజులా సంక్షభం ప్రపంచవ్యాప్తంగా ఆర్థికం విషయాలపై ప్రభావితం చూపనుంది. ప్రధానంగా గోల్డ్, వెండి, క్రూడ్ ఆయిల్ ధరలపై ఎఫెక్ట్ పడనుంది. వీటి ధరలు పెరిగే అవకాశముంది. వెనిజులా సంక్షభంతో ఏయే రేట్లు పెరగనున్నాయో దానిపై విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.అంతర్జాతీయంగా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో బంగారం, వెండి రేట్లు పెరగడం సాధారణమే. ట్రంప్ టారిఫ్ రేట్లు పెంచడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య వార్‌తో గోల్డ్ రేట్లు గత ఏడాదిలో భారీగా పెరిగాయి. అయితే 2026 ప్రారంభంలోనే మరోసారి పెద్ద ముప్పు వచ్చి పడింది. అమెరికా-వెనిజులా మధ్య ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి.అంతర్జాతీయంగా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో బంగారం, వెండి రేట్లు పెరగడం సాధారణమే. ట్రంప్ టారిఫ్ రేట్లు పెంచడం, రష్యా-ఉక్రెయిన్ మధ్య వార్‌తో గోల్డ్ రేట్లు గత ఏడాదిలో భారీగా పెరిగాయి. అయితే 2026 ప్రారంభంలోనే మరోసారి పెద్ద ముప్పు వచ్చి పడింది. అమెరికా-వెనిజులా మధ్య ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి.వెనిజులాపై అమెరికా సైనిక దాడులకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో కథనాలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ దాడులు ఎంతవరకు దారితీస్తాయనే చర్చ ప్రపంచవ్యాప్తంగా నడుస్తోంది. ఈ దాడులను ట్రంప్ కూడా సోషల్ మీడియా వేదికగా ధృవీకరించారు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు ఆయన భార్యను కూడా బంధించినట్లు తెలుస్తోంది. వెనిజులాపై అమెరికా సైనిక దాడులకు సిద్ధమైనట్లు జాతీయ మీడియాలో కథనాలు వినిపిస్తున్నాయి. దీంతో ఈ దాడులు ఎంతవరకు దారితీస్తాయనే చర్చ ప్రపంచవ్యాప్తంగా నడుస్తోంది. ఈ దాడులను ట్రంప్ కూడా సోషల్ మీడియా వేదికగా ధృవీకరించారు. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోతో పాటు ఆయన భార్యను కూడా బంధించినట్లు తెలుస్తోంది.ఆయన అరెస్ట్‌తో వెనిజుల భవిష్యత్ ఏంటి..? ప్రపంచ పరిణామాలు ఎలా మారనున్నాయనే చర్చ జరుగుతోంది.ఈ పరిణామాలతో సోమవారం బంగారం, వెండి రేట్లు భారీగా పెరగవచ్చని తెలుస్తోంది. అలాగే వెనిజులా ముడి చమురును ఎక్కువగా ఉత్పత్తి చేస్తోంది. దీని వల్ల ముడి చమురు ధరలు కూడా పెరిగే ఛాన్స్ ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఆయన అరెస్ట్‌తో వెనిజుల భవిష్యత్ ఏంటి..? ప్రపంచ పరిణామాలు ఎలా మారనున్నాయనే చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలతో సోమవారం బంగారం, వెండి రేట్లు భారీగా పెరగవచ్చని తెలుస్తోంది. అలాగే వెనిజులా ముడి చమురును ఎక్కువగా ఉత్పత్తి చేస్తోంది. దీని వల్ల ముడి చమురు ధరలు కూడా పెరిగే ఛాన్స్ ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.వెండి ధరలు రూ.2.50 లక్షల వరకు చేరుకోవచ్చని, గోల్డ్ ధర రూ.1.40 లక్షలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక క్రూడ్ ఆయిల్ ధర 65 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. సంక్షభం వల్ల చమురు ఎగుమతులు నిలిచిపోయే ప్రమాదముంది. దీని వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా అనే చర్చ మొదలైంది. వెండి ధరలు రూ.2.50 లక్షల వరకు చేరుకోవచ్చని, గోల్డ్ ధర రూ.1.40 లక్షలకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఇక క్రూడ్ ఆయిల్ ధర 65 డాలర్లకు చేరుకునే అవకాశం ఉందంటున్నారు విశ్లేషకులు. సంక్షభం వల్ల చమురు ఎగుమతులు నిలిచిపోయే ప్రమాదముంది. దీని వల్ల పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయా అనే చర్చ మొదలైంది.అయితే వెనిజులా రోజుకు 10 లక్షల బ్యారల్స్ చమురు మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. రోజూ 5 లక్షల బ్యారల్స్ మాత్రమే ఎగుమతి చేస్తోంది. ప్రపంచంలో ఉత్పత్తి చేసే చమురుతో పోలిస్తే ఇది ఒక శాతమే. దీని వల్ల పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభావం చూపకపోవచ్చని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు. అయితే సంక్షభం ఎక్కువ రోజులు కొనసాగితే మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.అయితే వెనిజులా రోజుకు 10 లక్షల బ్యారల్స్ చమురు మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. రోజూ 5 లక్షల బ్యారల్స్ మాత్రమే ఎగుమతి చేస్తోంది. ప్రపంచంలో ఉత్పత్తి చేసే చమురుతో పోలిస్తే ఇది ఒక శాతమే. దీని వల్ల పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభావం చూపకపోవచ్చని కొంతమంది విశ్లేషకులు అంటున్నారు. అయితే సంక్షభం ఎక్కువ రోజులు కొనసాగితే మాత్రం పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగే అవకాశముందని అభిప్రాయపడుతున్నారు.

# బంగారం ధరలపై మరో బిగ్ బాంబ్



బంగారం, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇటీవల గోల్డ్ రేట్లు లక్షన్నరకు చేరుకుని సరికొత్త రికార్డ్ సృష్టించాయి. ఈ ఏడాది మరింతగా బంగారం రేట్లు పెరుగుతాయనే అంచనాలు వెలువడుతున్నాయి. 2026 చివరి నాటికి గోల్డ్ రేట్లు కొత్త రికార్డ్ దిశగా వెళ్లే అవకాశాలున్నాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. రానున్న రోజుల్లో బంగారం రేట్లు ఇంకెంత పెరుగాయనే చర్చ సర్వత్రా నడుస్తోంది. ఇక బంగారంతో పాటు వెండి ధర కూడా ఇటీవల ఆల్ టైం రికార్డ్ నమోదు చేసింది. 2026లో గోల్డ్, వెండి రేట్ల అంచనాలు ఒకసారి చూద్దాం.బంగారం రూ.2 లక్షలు

గత ఏడాది బంగారం ధరలు సరికొత్త చరిత్ర సృష్టించాయి. చరిత్రలో ఎప్పుడూ లేనంతంగా రికార్డ్ నమోదు చేశాయి. దీంతో ఇక ఏడాది గోల్డ్ రేట్లు ఎలా ఉంటాయనేది హాట్‌టాపిక్‌గా మారింది. 2026లో గోల్డ్ రేట్లు మరింతగా పెరిగే ఛాన్స్ ఉందని, తులం బంగారం రూ.2 లక్షలకు చేరుకోనుందని మార్కెట్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక వెండి ధరలు ప్రస్తుతం కేజీ రూ.2.50 లక్షల వద్ద కొనసాగుతుండగా.. 2026 చివరి నాటికి రూ.3 లక్షలు దాటవొచ్చని అంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీని గమనిస్తే ధరలు పెరగడం తప్ప తగ్గే అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడు తున్నారు.అంచనాలు ఇవే.2026 చివరి నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.1.7 లక్షలకు చేరుకునే అవకాశముందట. ఇక కేజీ వెండి రూ.2.6 లక్షల వరకు చేరుకునే ఛాన్స్ ఉందంటున్నారు. అంతర్జాతీయ పరిణామాలు, యూఎస్ ఫెడ్ వడ్డీ రేట్లు, డాలర్ బలహీనపడటం, బంగారంపై పెరుగుతున్న పెట్టుబడులే ధరలు పెరగడానికి కారణమవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇక వెండి ఉత్పత్తి తక్కువగా ఉండగా.. డిమాండ్ ఎక్కువగా ఉంది. ఎలక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెల్స్ తయారీ లాంటి అనేక వాటిల్లో వెండి ఉపయోగిస్తున్నారు. దీంతో వీటి ధరలు కూడా తారాస్థాయికి చేరుకోనున్నాయనేది విశ్లేషకుల అభిప్రాయం. ఇటువంటి పరిస్థితుల్ల్ బంగారంపై పెట్టుబడి పెట్టేవారికి అధిక లాభాలు చూడనున్నారు. అతిగా అంచనాలు వేసుకోకుండా మార్కెట్‌ను అంచనా వేసి బంగారంలో పెట్టుబడులు పెట్టాలని2026 చివరి నాటికి రూ.3 లక్షలు దాటవొచ్చని అంటున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీని గమనిస్తే ధరలు పెరగడం తప్ప తగ్గే అవకాశం లేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అంచనాలు ఇవే.2026 చివరి నాటికి 10 గ్రాముల బంగారం ధర రూ.1.7 లక్షలకు చేరుకునే అవకాశముందట. ఇక కేజీ వెండి రూ.2.6 లక్షల వరకు చేరుకునే ఛాన్స్ ఉందంటున్నారు. అంతర్జాతీయ పరిణామాలు, చూస్తున్నారు. కాగా ఆదివారం 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ ధర రూ.1,35,820గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.1,24,500 వద్ద కొనసాగుతోంది. ఇక కేజీ వెండి రూ.2.57 లక్షల వద్ద కొనసాగుతంది

# ప్రభాస్ జోకర్ లుక్ అందుకే





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తోన్న లేటేస్ట్ మూవీ ది రాజాసాబ్. డైరెక్టర్ మారుతీ తెరకెక్కిస్తున్న ఈ హారర్ కామెడీ డ్రామాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధీ కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. భారీ గ్రాఫిక్స్, భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన సాంగ్స్, టీజర్, ట్రైలర్ మరింత హైప్ క్రియేట్ చేశాయి. చాలా కాలం తర్వాత డార్లింగ్ మరోసారి తనదైన కామెడీతో ఆకట్టుకోనున్నాడు. దీంతో ఈ మూవీని చూసేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 9న రిలీజ్ చేయనున్నారు. దీంతో కొన్ని రోజులుగా ఈ మూవీ ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు.రాజా సాబ్ ప్రమోషన్స్ ఎంతో వేగంగా జరుగుతున్నాయి. చిత్రయూనిట్ వరుసగా ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. ఇందులో భాగంగానే డైరెక్టర్ మారుతీ సైతం ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ క్రమంలోనే రాజా సాబ్ 2 గురించి ఆసక్తికర విషయాన్ని లీక్ చేశారు. తన తెలియకుండానే రాజాసాబ్ గురించి ఇంట్రెస్టింగ్ అప్డేట్ పంచుకున్నారు. రాజా సాబ్ సినిమాలో ప్రభాస్ జోకర్ లుక్ గురించి ప్రశ్నించగా.. ఒక ఐకానిక్ పాత్రను మళ్లీ చేయడానికి స్టార్స్ ముందుకు రారు. అందుకు ప్రభాస్ ను ఎలా ఒప్పించారు అని అడిగారు.ఇందుకు డైరెక్టర్ మారుతీ మాట్లాడుతూ.. "ప్రభాస్ జోకర్ లుక్ లో కనిపించడానికి పెద్ద కథే ఉంది. అది రాజాసాబ్ పార్ట్ 2లో ఉంటుంది. ఆ లుక్ కు సంబంధించిన ప్రాధాన్యతను ప్రభాస్ కు చెప్పాను.. ఆయన ఒప్పుకున్నాడు" అని అన్నారు. దీంతో మాట్లాడుతూనే రాజా సాబ్ పార్ట్ 2 ఉంటుందని చెప్పేశాడు. ప్రస్తుతం డైరెక్టర్ మారుతీ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ప్రభాస్ ఇప్పుడు చేతినిండా సినిమాలతో బిజీగా ఉన్నాడు.





## చీరలో హెబ్బాపటేల్ చూడనీకి రెండు కళ్లు చాలవు!

అందాల ముద్దు గుమ్మ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే అభిమానుల మనసు దోచుకుని, టాలీవుడ్ ప్రేక్షకుల ఫేవరెట్ అయిపోయింది.ఈ బ్యూటీ కూమారి 21 ఎఫ్ సినిమాతో తెలుగు అభిమానుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో ఈ అమ్మడు తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తన నటన, గ్లామర్‌తో అందరినీ తన వైపుకు తిప్పుకుంది.అందాల ముద్దుగుమ్మ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే అభిమానుల మనసు దోచుకుని, టాలీవుడ్ ప్రేక్షకుల ఫేవరెట్ అయిపోయింది.ఈ బ్యూటీ కూమారి 21 ఎఫ్ సినిమాతో తెలుగు అభిమానుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో ఈ అమ్మడు తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తన నటన, గ్లామర్‌తో అందరినీ తన వైపుకు తిప్పుకుంది.అందాల ముద్దుగుమ్మ హెబ్బా పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు తన అందం, అభినయంతో ఎంతో మందిని ఆకట్టుకుంది. మొదటి సినిమాతోనే అభిమానుల మనసు దోచుకుని, టాలీవుడ్ ప్రేక్షకుల ఫేవరెట్ అయిపోయింది.ఈ బ్యూటీ కూమారి 21 ఎఫ్ సినిమాతో తెలుగు అభిమానుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో ఈ అమ్మడు తన గ్లామర్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది. తన నటన, గ్లామర్‌తో అందరినీ తన వైపుకు తిప్పుకుంది.తర్వాత తెలుగులో సినిమా అవకాశాలు తగ్గిపోవడంతో, ఈ బ్యూటీ కోలీవుడ్, బాలీవుడ్ చక్కేసి అక్కడ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయింది. దీంతో తెలుగులో ఈ బ్యూటీకి అవకాశాలు రావడం లేదు, ఇక తెలుగు సినిమాల్లో నటించడం కష్టమే అనుకున్నారు ఈ ముద్దుగుమ్మ అభిమానులు.తర్వాత తెలుగులో సినిమా అవకాశాలు తగ్గిపోవడంతో, ఈ బ్యూటీ కోలీవుడ్, బాలీవుడ్ చక్కేసి అక్కడ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయింది. దీంతో తెలుగులో ఈ బ్యూటీకి అవకాశాలు రావడం లేదు, ఇక తెలుగు సినిమాల్లో నటించడం కష్టమే అనుకున్నారు ఈ ముద్దుగుమ్మ అభిమానులు.కానీ రీసెంట్‌గా ఈషా హర్రర్ మూవీతో థియేటర్లో సందడి చేసింది. ఈ మూవీలో ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.ఇదే కాకుండా తెలుగులో పలు సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.కానీ రీసెంట్‌గా ఈషా హర్రర్ మూవీతో థియేటర్లో సందడి చేసింది. ఈ మూవీలో ఈ బ్యూటీ తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.ఇదే కాకుండా తెలుగులో పలు సినిమాలు చేస్తున్నట్లు సమాచారం.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీరకట్టులో సింపుల్ లుక్‌లో కనిపించి, తన అందచందాలతో అందరి మనసు దోచేసుకుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్‌పై ఓ లుక్ వేయండి.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ తాజాగా చీరకట్టులో సింపుల్ లుక్‌లో కనిపించి, తన అందచందాలతో అందరి మనసు దోచేసుకుంది. మరి మీరు కూడా ఈ ఫొటోస్‌పై ఓ లుక్ వేయండి.

# అందుకే భర్తతో విడిపోయా సంచలన విషయాలు తెలిపిన ఆమని



ఒకానొక సమయంలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగి ఇప్పుడు క్యారెక్టరర్టిస్ట్ లుగా రాణిస్తున్నారు కొందరు హీరోయిన్స్. ఆ జాబితాలో సీనియర్ నటి ఆమని ఒకరు. అప్పట్లో ఆమనీకి విపరీతమైన క్రేజ్ ఉంటుంది. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ లో ఆమానికి అభిమానులు ఎక్కువ. స్టార్ హీరోల సినిమాల్లో నటించి మెప్పించారు. ఫ్యామిలీ ఎంటటైనర్ మూవీస్ లో ఆమని ఆకట్టుకున్నారు. ఇక ఇప్పుడు ఈ సీనియర్ హీరోయిన్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేస్తున్నారు. అమ్మ, వదిన పాత్రల్లో నటిస్తూ అలరిస్తున్నారు ఆమని. ఓ వైపు సినిమాలతో పాటు సీరియల్స్ లోనూ నటిస్తున్నారు ఆమని.కాగా గతంలో ఆమని ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.ఓ ఇంటర్వ్యూలో తన వైవాహిక జీవితం, కెరీర్, పిల్లల పెంపకంపై అనేక వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడారు. పెళ్లి గురించి అడిగినప్పుడు, తమది లవ్ మ్యారేజ్ కాదని, అరేంజ్డ్ మ్యారేజ్ కూడా కాదని, కేవలం ఒక కనెక్ట్ అవ్వడం వల్ల జరిగిన బంధం అని తెలిపారు. ఆ సమయంలో ఆయన మంచితనం చూసి వివాహం జరిగిందని పేర్కొన్నారు. అయితే తన మాజీ భర్త ఆర్థిక ఇబ్బందుల కారణంగా తాను మళ్లీ సినిమాల్లోకి వచ్చి అప్పులు తీర్చారని మీడియాలో వచ్చిన వార్తలపై ఆమని స్పందించారు. ఆ వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆమని అన్నారు. తన మాజీ భర్త సినిమా ప్రొడ్యూసర్‌గా ఉన్నప్పుడు తలెత్తిన కొన్ని సమస్యలు తనే పరిష్కరించుకున్నారని, అప్పులన్నింటినీ రియల్ ఎస్టేట్ ద్వారా తీర్చేశారని ఆమె తెలిపారు.తనకు సినిమా అంటే ఉన్న ప్యాషన్ వల్లే మళ్లీ సినిమాల్లోకి వచ్చానని, బ్రేక్ తీసుకున్నది తానే అని స్పష్టం చేశారు. అప్పుడు తన భర్తకు కూడా తాను సినిమాల్లో ఉండటం ఇష్టం లేదని తెలిపారు. విడిపోవడం గురించి అడిగినప్పుడు, తమ బంధం ఎటువంటి పెద్ద సమస్యలు లేకుండా ఫ్రెండ్లీగా ముగిసిందని ఆమని పేర్కొన్నారు. తన మాజీ భర్త మంచి వ్యక్తి అని, తాను సినిమాల్లో బిజీగా ఉండగా, ఆయన తన వృత్తిపరమైన వ్యాపారంలో బిజీగా ఉన్నారని తెలిపారు. తాము ఇప్పటికీ మాట్లాడుకుంటున్నప్పటికీ, వేరుగా ఉంటున్నామని స్పష్టం చేశారు. అదేవిధంగా సింగిల్ పేరెంట్‌గా పిల్లల పెంపకంపై ఆమని తన అభిప్రాయాలను పంచుకున్నారు. తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని..వారు తనకు ప్రపంచమే అని చెప్పారు. తన మొదటి ప్రపంచం సినిమా అయితే, రెండవ ప్రపంచం తన పిల్లలని వివరించారు. అదేవిధంగా హీరోయిన్‌గా స్థిరపడటానికి ఒక సంవత్సరం, ఒకటిన్నర సంవత్సరం కష్టపడ్డానని, పిల్లలు కూడా ఆలస్యంగానే వచ్చారని తెలిపారు.

# విజయ్ దళపతి చివరి సినిమా జన నాయగన్ ట్రైలర్ వచ్చేసింది





కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ దళపతి సినిమాలకు ఉండే క్రేజ్ గురించి చెప్పక్కర్లేదు. దశాబ్దాలుగా ఎన్నో సూపర్ హిట్ చిత్రాలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నాడు. ఇన్నాళ్లు హీరోగా మెప్పించిన విజయ్.. ఇప్పుడు రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. సొంతంగా పార్టీ స్థాపించి ఎన్నికలలో పోటీ చేసేందుకు రెడీ అయ్యారు. కొన్ని రోజులుగా అటు సినిమాలు చేస్తూనే.. మరోవైపు రాజకీయ ప్రచారాల్లో పాల్గొంటున్నాడు. అలాగే పూర్తిగా రాజకీయ నాయకుడిగా మారేందుకు సినిమాలకు సైతం రిటైర్మెంట్ ప్రకటింటారు. ఇప్పుడు ఆయన నటిస్తోన్న చివరి సినిమా జన నాయగన్. దీంతో ఈ ప్రాజెక్ట్ పై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. సంక్రాంతి పండగ సందర్భంగా ఈ సినిమాను జనవరి 9న రిలీజ్ చేయనున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే కొద్ది రోజులుగా ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రయూనిట్.తాజాగా శనివారం సాయంత్రం ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఇప్పుడు విడుదలైన ట్రైలర్ ఆకట్టుకుంటుంది. తెలుగులో ఈ సినిమాను జన నాయకుడు పేరుతో రిలీజ్ చేయనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై వెంకట్ కె. నారాయణ నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ జోడిగా పూజా హెగ్డే నటిస్తుంది. అలాగే మమితా బైజు, బాబీ డియోల్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పోస్టర్స్, సాంగ్స్, టీజర్ ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ట్రైలర్ సైతం మూవీపై మరింత బజ్ క్రియేట్ చేసింది.యాక్షన్ తోపాటు బలమైన భావోద్వేగాలు నిండిన మాస్ ఎంటర్టైనర్ గా ఈ సినిమాను రూపొందించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. విజయ్ దళపతికి తమిళంతోపాటు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. డబ్ చేయగా మంచి విజయాన్ని అందుకున్నాయి. ఇటీవల వారసుడు సినిమాతో నేరుగు తెలుగు ప్రేక్షకులను అలరించాడు. ఇప్పుడు జన నాయకుడు మూవీతో మరోసారి టాలీవుడ్ అడియన్స్ ముందుకు వస్తున్నారు.


## చూరకత్తి చూపులు కవ్వించే నవ్వులు



సోషల్ మీడియా ప్రపంచం ఎంతో మందికి లైఫ్ ఇచ్చిందని చెప్పడంలో సందేహం లేదు. ఒకప్పుడు సినిమా అవకాశాల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగేవాళ్లు. కానీ ఇప్పుడు నెట్టింట వరుస రీల్స్, పోస్టులు చేస్తే చాలు సినిమా ఛాన్సులు వరిస్తున్నాయి. నెట్టింట టాలెంట్ నిరూపించుకుని సినిమాల్లో చాన్సులు కొట్టేసిన తాలా చాలా మంది ఉన్నారు. అందులో ఇమాన్వీ ఒకరు.ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ సంపాదించుకుని ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. కొందుర సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టులుగా సెటిల్ కాగా.. మరికొందరు హీరోయిన్లుగా ఛాన్సులు అందుకుంటున్నారు. అలాంటి వారిలో ఇమాన్వీ ఒకరు. ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా పాపులారిటీ సంపాదించుకుని ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన తారలు చాలా మంది ఉన్నారు. కొందుర సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టులుగా సెటిల్ కాగా.. మరికొందరు హీరోయిన్లుగా ఛాన్సులు అందుకుంటున్నారు. అలాంటి వారిలో ఇమాన్వీ ఒకరు.సోషల్ మీడియాలో డ్యాన్స్ వీడియోస్ షేర్ చేస్తూ తెగ పాపులర్ అయ్యింది. అదే క్రేజ్ తో ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తోన్న ఫౌజీ మూవీలో ఛాన్స్ కొట్టేసింది. ఈ అవకాశం లభించడంతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఈ ముద్దుగుమ్మ.
సోషల్ మీడియాలో డ్యాన్స్ వీడియోస్ షేర్ చేస్తూ తెగ పాపులర్ అయ్యింది. అదే క్రేజ్ తో ఏకంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తోన్న ఫౌజీ మూవీలో ఛాన్స్ కొట్టేసింది. ఈ అవకాశం లభించడంతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది ఈ ముద్దుగుమ్మ.ఇమాన్వి ఎస్మాయిల్.. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఫౌజీ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను 1940ల నేపథ్యంలో యుద్ధం, న్యాయం ఆధారంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. ఇమాన్వి ఎస్మాయిల్.. డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఫౌజీ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ మూవీ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాను 1940ల నేపథ్యంలో యుద్ధం, న్యాయం ఆధారంగా తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. ఎరుపు రంగు చీరలో సింపుల్ మేకప్, సహజ లుక్స్ తో కట్టిపడేస్తుంది. చూరకత్తుల్లాంటి చూపులు.. కవ్వించే నవ్వులతో ప్రభాస్ అభిమానులను కట్టిపడేస్తుంది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం ఈ బ్యూటీ ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి. తండ్రి ప్రోత్సాహంతో యూట్యూబ్ ఛానల్ స్టార్ట్ చేసి.. ఫుల్ టైం డ్యాన్సర్ గా మారిపోయింది. ఈవెంట్స్, రీల్స్ చేసి పాపులర్ అయ్యింది. ఆమెకు ఇన్ స్టాలో 7 లక్షల ఫాలోవర్స్ ఉన్నారు. ఢిల్లీలో పుట్టిపెరిగిన ఇమాన్వీకి డ్యాన్స్ ప్రాక్టీస్ చేసింది. తండ్రి ప్రోత్సాహంతో యూట్యూబ్ ఛానల్ స్టార్ట్ చేసి.. ఫుల్ టైం డ్యాన్సర్ గా మారిపోయింది. ఈవెంట్స్, రీల్స్ చేసి పాపులర్ అయ్యింది. ఆమెకు ఇన్ స్టాలో 7 లక్షల ఫాలోవర్స్ ఉన్నారు.

# లోక సినిమాకు ఫస్ట్ ఛాయిస్ మీరేనా





ఇటీవల మలయాళీ ఇండస్ట్రీని షేక్ చేసిన సినిమా లోక చాప్టర్ 1. ఇందులో కళ్యాణి ప్రియదర్శన్ కథానాయికగా నటించింది. చాలా కాలంగా హీరోయిన్ గా వరుస సినిమాలు చేస్తున్న కళ్యాణి కెరీర్ మలుపు తిప్పింది ఈసినిమా. దీంతో సౌత్ ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. విభిన్న కాన్సెప్ట్తో లేడీ ఓరియెంటెడ్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. ఈ చిత్రానికి మలయాళీ డైరెక్టర్ డామినిక్ అరుణ్ దర్శకత్వం వహించారు. మలయాళంతోపాటు ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేశారు. లోక చాప్టర్ 1 పేరుతో తెలుగులోకి వచ్చిన ఈ సినిమాకు దుల్కర్ సల్మాన్ నిర్మాతగా వ్యవహరించారు.గతేడాది ఆగస్టులో విడుదలైన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అలాగే అటు ఓటీటీలోనూ ఈ చిత్రానికి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో కళ్యాణి కంటే ముందు పార్వతి తిరువోతును కథానాయికగా అనుకున్నారట. ఇదే విషయంపై ఆమెను చిత్రయూనిట్ సంప్రదించిందని.. కానీ కొన్ని కారణాలతో ఆమె ఈ చిత్రాన్ని మిస్సైందంటూ సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. అయితే తాజాగా ఈ రూమర్స్ పై స్పందించింది పార్వతి.మలయాళం, తమిళం భాషలలో విభిన్న కంటెంట్ చిత్రాలతో వరుసగా సక్సెస్ అందుకుంటుంది పార్వతి తిరువోతు. ఇప్పుడు ఆమెన ప్రధాన పాత్రలో నటించిన లేటేస్ట్ మూవీ ప్రతమదృష్ట్యా కుట్టకర్. ఈ మూవీ టైటిల్ లాంచ్ వేడుకకు పార్వతి సైతం హాజరైంది. ఈ సందర్భంగా ఆమెకు లోక సినిమా ఆఫర్ వచ్చిందా ? అని అడగ్గా.. ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఇలాంటి ప్రశ్నలు అడగడం అనవసరం అని.. ఇలాంటి రూమర్స్ ఇంకా చాలా వింటుంటారని.. మీకు నచ్చింది మీరు వినుకోండి అంటూ చెప్పుకొచ్చింది. దీంతో ఇప్పుడు ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి.